# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఫిబ్రవరి 18, 2003

11వ శా. స. X స. వాల్యూం -- నంబరు -- 1

శక సంవత్సరము - 1924, మాఘం - 29

**MONDAY, THE 18th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- I No. - 1**

29 - MAGH , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదవ సమావేశము )**

**మంగళవారము, ఫిబ్రవరి 18, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. స్పెషల్ మెన్షన్
7. ప్రకటనలు

1. ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి
2. గవర్నరు గారి ప్రసంగపు ప్రతిని సభా సమక్షంలో ఉంచుట గురించి

8. సంతాప ప్రతిపాదనలు

కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల

9. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి
2. విద్యుత్ సెస్ వసూలులై ఎ.పి. ట్రాన్స్‌కో అధికారులు రైతులను వేదించుట గురించి

11. గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదన

12. ప్రకటన

గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదనకు సవరణలను ప్రతిపాదించుట గురించి

---------

## సభా కార్యక్రమము

(ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నిలబడి ' మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ని ప్రకటించండి ' 'ముఖ్యమంత్రి గారు మా దత్తత జిల్లా మహబూబ్‌నగర్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించండి ' ' కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వెంటనే చేపట్టాలి ', ' రైతుల నుండి నిర్బంధ వసూళ్లను నిలిపివేయాలి ' , ' కోయిల సాగర్ ఎత్తిపోతల పథకానికి పనులు కల్పించాలి ', ' మహబూబ్‌నగర్ , 13 నియోజక వర్గాలకు నీరు ఇవ్వాలి. ' ' రాష్ట్రంలో పెండింగు ప్రాజెక్ట్‌ల నిర్మాణం వెంటనే చేపట్టాలి ' 'కృష్ణారావు ఎమ్ ఎల్‌ఏ పై బనాయించిన కేసులు బేషరతుగా ఉపసంహరించుకోవాలి.' 'కరవు ప్రాంతాలలో పనికి ఆహార పథకం పనులు వెంటనే చేపట్టాలి. ' 'కరవు ప్రాంతాలలో గంజి కేంద్రాలను ఏర్పాటు చేయాలి ' అని వ్రాయబడిన ప్లేకార్డులను ప్రదర్శించారు)

( సర్వశ్రీ ఎన్.ఇంద్రకరణ్ రెడ్డి, ఎ.విఠల్ రెడ్డి, డా. ఎమ్. తిప్పే స్వామి, జె.రత్నాకర్ రావు, ఎన్. వరదరాజులు రెడ్డి, బి.నారాయణ రెడ్డి, టి.జీవన్ రెడ్డి, పి. కిష్టారెడ్డి, డా జి.చిన్నా రెడ్డి మరియు శ్రీమతి కె.సునీతా లక్ష్మా రెడ్డి స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు. )

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల) ః– మేడమ్ స్పీకర్, ఇది వాయిదా తీర్మానం, అత్యవసరంగా దీనిని పరిష్కరించాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః– మేడమ్, హాస్పటల్స్ క్లోజ్, హాస్టల్స్ క్లోజ్, హోటల్స్ క్లోజ్ ఉన్నాయండీ .

శ్రీ కె.హరిబాబు (విశాఖపట్నం)ః– మేడమ్, విశాఖపట్నానికి కూడా నీరు కావాలి. హైదరాబాదులోలా మాకూ రెండు రోజులకు ఒకసారి నీరు వస్తున్నాయి. మురికి వాడలలో ప్రజలు కష్టపడుతున్నారు. రెండు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారు. మంచి నీటి రుచి చూపిస్తున్నారు.

ఉ.8.40

(అంతరాయం)

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి పట్టడం లేదు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, కోపరేటీవ్ వాళ్లు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు.

(అంతరాయం)

డా.జి.చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి చర్చించాలి. ముఖ్యమంత్రిగారు సభకు రావాలి.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్(ఆసిఫ్‌నగర్):మేడమ్, అసెంబ్లీలో కూడా నీళ్లు లేవు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇంకొక ఫామ్‌లో రండి. నేను ఎలౌచేస్తాను.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, 15 నిముషాల టైము అయిపోయింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: సీనియర్ సభ్యులు, మీరు ఇట్లా మాట్లాడితే ఎట్లా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం): అధ్యక్షా, ఈ ఇష్యూ పరిష్కారం చేయండి

(అంతరాయం)

ఉ.8.50

(అంతరాయం)

శ్రీ కె. వెంకటరెడ్డి(నల్గొండ): ప్రజలు పాదయాత్రలు చేస్తున్నారు, 12000 మంది నడుచుకుంటూ వస్తున్నారు.

శ్రీ ఎన్. దివాకరరావు(లక్సెట్‌పల్లి): ముఖ్యమంత్రిగారి దత్తత జిల్లానుండి 12,000 మంది పాదయాత్రతో వస్తున్నారు. దానిపై డిస్కషన్ పెట్టండి.

(అంతరాయం)

శ్రీ కె. వెంకటరెడ్డి: మా లీడర్ మాట్లాడతారు మేడమ్.

మేడమ్ స్పీకర్: నేను ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ చదవనేలేదు. Come in another form. I will allow you to discuss.

శ్రీ నోముల నరసింహయ్య: మాటల్లో ఒకటి మాట్లాడుతున్నారు, చేతల్లో మరొకటి చేస్తున్నారు. సుబ్బారాయుడిగారి ప్రకటన .................

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: నేను ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ చదవనేలేదు, చదవవద్దా? Please resume your seats. First of all, let me read. I have received three notices of Adjournment Motion.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding pending irrigation projects in Mahabubnagar District.

2. Adjournment Motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding severe drinking water problem in Hyderabad, Visakhapatnam, Kurnool and other towns and banning private tankers supply and

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding forcible collection of electricity charges and bank loans from farmers who are facing power cuts under drought conditions in the State have been disallowed.

శ్రీ నోముల నరసింహయ్య: అన్యాయం మేడమ్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ................

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫామ్‌లో రండి, అవకాశం వస్తుంది. 304లో రండి, మీకు కావలసి వచ్చినప్పుడు I will allow you to discuss.

డా. జి. చిన్నారెడ్డి: వేలాదిమంది మహిళలు పాదయాత్రతో వస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): మేడమ్, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, మీరు సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా మాట్లాడండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు. మహబూబ్‌నగర్ జిల్లాలో.............

మేడమ్ స్పీకర్: సబ్జక్ట్‌లోకి వెళ్లకండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: సబ్జక్ట్‌లోకి వెళ్లటంలేదు, ఫ్యాక్ట్స్‌ను మీదృష్టికి తీసుకువస్తున్నాను. మహబూబ్‌నగర్‌జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్‌లను పూర్తిచేయాలని కోరుతూ 13 అసెంబ్లీ నియోజకవర్గాలనుండి సుమారు 220 కిలోమీటర్ల దూరాన్ని పది రోజులపాటు పాదయాత్ర చేసుకుంటూ ఇక్కడకు వచ్చారు. మొత్తం 12,000 మందిలో 2,000 మంది మహిళలు కూడా ఉన్నారు. ఆ 12,000 మంది గవర్నర్‌ను కలవటానికి ఇక్కడకు వచ్చారు. గవర్నర్‌ను కలిసిన తరువాత ముఖ్యమంత్రిగారిని, మిమ్మల్ని కూడా కలుస్తారు. ఇస్యూ ఇంత సీరియస్‌గా ఉన్నది. ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న జిల్లా అది. దత్తత తీసుకున్నారో లేక ముఖ్యమంత్రిగారే ఆ జిల్లాకు దత్తత పోయారో అనే విషయం జోలికి నేను పోవటంలేదు. ఆ జిల్లాలో నెలకొన్న తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల దృష్ట్యా సుమారు 14 లక్షలమంది పొట్ట చేతపట్టుకుని వలసపోతున్నారు, ఆకలి చావులు జరుగుతున్నాయి. కనుక let the Chief Minister come and make a statement. ఆ జిల్లాకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇవ్వాలి. టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని పెండింగ్ ప్రాజెక్ట్‌లన్నీ పూర్తిచేయాలి. పాదయాత్రలు చేస్తున్న కృష్ణారావుగారిని అరెస్ట్‌చేశారు, వారిని వెంటనే విడుదలచేయాలి.

మేడమ్ స్పీకర్: మినిష్టర్ ఫర్ రెవెన్యూ.

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్, ముఖ్యమంత్రిగారు రావాలి. ఇది చాలా సీరియస్ ఇస్యూ.

మేడమ్ స్పీకర్: మీరు కూర్చోండి. ఇప్పటికే 25 నిమిషాలు అయిపోయాయి. It is not correct. It is not proper. What is this?

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, ఎక్కడ ఏ సమస్య వచ్చినా ఇక్కడ లేవనెత్తే హక్కు గౌరవసభ్యులకు ఉన్నది. Civilized debates demand certain procedures అధ్యక్షా, మనం క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. రూల్.38 తమరికి, గౌరవసభ్యులందరికీ కూడా తెలుసు. అది నేను వేరేగా చదవాల్సిన అవసరం లేదు. In Parliamentary Practices there is one thing called anticipation discussion. Madam Speaker, this is not proper.

(INTERRUPTIONS)

What is this? It is not correct. I would like to draw your attention to Page 909 of Kaul and Shakdher.

A Member seeking to raise a discussion on any matter on which notice has already been given by another Member or Minister is not permitted to do so on the ground of anticipation. However, in

determining whether the notice is out of order on the ground of anticipation, the probability of the matter being brought before the House within a reasonable time is taken into consideration by the Speaker before deciding the admissibility of the discussion. This is the first day of the Budget Session. Notice pertaining to Governor's address has been given. Still if the Leader of the Opposition decides to be unparliamentary and wastes our time. నేనేమి చేయాలి? All I can do is , I can request the Leader of the Opposition to behave like a Parliamentarian.

SRI P. GOVARDHANA REDDY(Munugode): Unnecessarily he is provoking.

MADAM SPEAKER: Come in another form, I will allow you to discuss.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: హైదరాబాద్ సిటీలో ట్యాంకర్స్ బ్యాన్ చేయటంవల్ల ఎవరూ నీరు ఇవ్వటంలేదు. ఎవరైనా నీరు ఇవ్వటానికి ముందుకు వచ్చినా వారివద్ద నీరు తీసుకోవటానికి వీలులేదంటున్నారు. హాస్టల్స్, హాస్పిటల్స్, స్కూల్స్ క్లోజ్ అవుతున్నాయి.

మేడమ్ స్పీకర్: మీరు రేపటి 304కు ఇవ్వండి, You will get an opportunity. మెంబర్స్ అందరూ కోఆపరేట్ చేసి ఈరోజు ఉన్న 304లు కంప్లీట్ చేస్తే రేపు మీకు అవకాశం వస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అలాగే మేడమ్.

శ్రీ నోముల నరసింహయ్య: తమరి ద్వారా నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇక్కడ ఇచ్చిన హామీలు అమలుకావటంలేదు. అధ్యక్షా, ..............

మేడమ్ స్పీకర్: దయచేసి వినండి. దీనిని మీరు ఒక అలవాటుగా చేసుకోవటం మంచిది కాదు. ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ముందు స్పీకర్ చదవాలి తరువాత వేరే ఎజెండాలోకి వెళ్లాలి. సభ్యులందరూ సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడుతుంటే మనం ఎన్ని గంటలు కూర్చోవాలి. డిమాండ్స్ ఉన్నాయి, డిమాండ్స్‌పైన డిస్కస్ చేయవచ్చు, బడ్జెట్‌పైన డిస్కస్ చేయవచ్చు, లేదంటే గవర్నర్స్ అడ్రస్‌పైనైనా మాట్లాడవచ్చు. అదికూడా కాకపోతే మీరు ఇంకొక ఫామ్‌లో రండి, 304 ఇవ్వండి, I will allow you to discuss.

శ్రీ నోముల నరసింహయ్య: ప్రభుత్వం ఈరకంగా ఇబ్బందులకు గురిచేయటం సివిలైజ్డ్ మేనర్ కాదు.

SRI K.R.SURESH REDDY(Balkonda): I am on a Point of Order.

MADAM SPEAKER: Yes. What is your Point of Order and under which Rule?

SRI K.R.SURESH REDDY: My objection is to the remarks made by the Hon'ble Minister for Revenue. It is very unfortunate that the Hon'ble Minister for Revenue apart from twisting figures on the first day, is also twisting the facts. The Leader of the Opposition was very categorical and very clear.

(INTERRUPTIONS)

I would like to know as to what is Unparliamentary? The Hon'ble Minister for Revenue has been talking about anticipation. Where is the anticipation? The Leader of the Opposition has been trying to bring to your kind notice as to what has been happening in Mahabubnagar District over a period of time. There has been pent up emotions for the last ten days. Women and farmers are coming out in Pada Yatra. What is Unparliamentary in this?

ఉ.9.00

మేడమ్ స్పీకర్ః నో..... ఐ విల్ నాట్ అలౌ... ఐ విల్ గో టు క్వశ్చన్ అవర్.... క్వశ్చన్ నెం .6820....

(అంతరాయం)

డా. జి.చిన్నా రెడ్డిః మేడమ్ స్పీకర్....మా మహబూబ్ నగర్ జిల్లా పూర్తిగా కరువుతో అల్లాడుతున్నది. కాబట్టి మీరు అలౌ చేయాలి మేడమ్...

డా. పి.శంకర్ రావుః మేడమ్ స్పీకర్, అలౌ చేయండి.... మా జిల్లాలో వున్న తీవ్రమైన కరువు పరిస్థితులను చూసైనా అలౌ చేయండి మేడమ్...

మేడమ్ స్పీకర్ః ఈ రోజు మొదటి రోజునే క్వశ్చన్ అవర్ లేకుండా చేస్తారా?

డా.జి.చిన్నా రెడ్డిః క్వశ్చన్ అవర్ వద్దని మేమనడం లేదు మేడమ్. మా జిల్లాలోని తీవ్రమైన పరిస్థితుల గురించి ప్రభుత్వానికి చెప్పడానికి మేము ప్రయత్నిస్తున్నాము.

మేడమ్ స్పీకర్ః దానిపై 304 ఇవ్వండి. అప్పుడు ఐ విల్ అలౌ టు డిస్కస్.... నౌ క్వశ్చన్ నెం .6820... మినిస్టర్ ఫార్ రెవిన్యూ....

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నకిలీ స్పెషల్ ఎడ్హెసివ్ స్టాంపుల చలామణి

ప్రశ్న నెం .1(6820)

**Sri K.Viswanatham(Ungutur), Sri K.Haribabu and Sri N.Indrasena Reddy** - Will the Minister for Revenue be pleased to state:

a) whether the issue of fake Special Adhesive Stamps being in circulation in the State has come to the notice of the Government; and

b) if so, the action taken by the Government in this regard?

**MINISTER FOR REVENUE, (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) Yes Madam.

Sporadic incidents of seizure of fake Special Adhesive Stamps and other stamps have been reported.

b) To prevent circulation of fake Special Adhesive Stamps in the State, the following steps are taken:

1) Hon'ble Chief Minister of Andhra Pradesh addressed a D.O. letter to the Hon'ble Minister for Finance, Government of India requesting for

ordering enhancement of security features in the stamps at the printing stage itself.

2) Sale of higher value denomination i.e., Rs.500/- and above of Special Adhesive Stamps has been stopped.

3) Sale of Special Adhesive Stamps of Rs.100/- and below is made against payment through D.D./Challan only.

4) As an alternative to the Special Adhesive Stamps, franking facility is provided at important Registrar Offices.

శ్రీ కె. విశ్వనాథమ్ః అధ్యక్షా, మంత్రి గారు సమాధానమిస్తూ ఈ ఫేక్ అడ్‌హెసివ్ స్పెషల్ స్టాంప్స్ అమ్మకాలు అక్కడక్కడ జరుగుతున్నవని చెప్పారు. కాని స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పలేదు.ఈ ఫేక్ అడ్‌హెసివ్ స్పెషల్ స్టాంప్స్ అమ్మకాలు ఎంతకాలం నుండి జరుగుతున్నాయి? ఇప్పటి వరకుఎంత విలువ గల స్టాంపుల అమ్మకం జరిగింది? విషయాలన్నీ చెప్పాలనిస్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, ఇప్పటివరకు ఐదు కేసులు రిపోర్టయ్యాయి. It has been taken on record as various crimes out of which investigation pertaining to three cases is over. One case is under investigation and in one case CID has informed that they had completed the investigation. Action is being taken in all the cases that are reported. The problem is at national level. It is very difficult to say how much value or time since it happened.ఇది దొంగతనం కేసు కాబట్టి ఎప్పుడు ప్రారంభమయ్యిందో చెప్పలేము. కాని మా దృష్టికి వచ్చిన వెంటనే నేను ఇంతకుముందే చెప్పినట్లు యాక్షన్ తీసుకోవడం జరిగింది We are doing everything possible to reduce this menace and we hope if the Government of India implements the Security features, this problem can be eliminated and all the States will be benefitted.

శ్రీ కె. విశ్వనాథమ్ః అధ్యక్షా, ఎవరైతే నిందితులు పట్టుబడ్డారో వారి ఆస్తులను సీజ్ చేశారా? వారి మీద ఎటువంటి యాక్షన్ తీసుకున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, చట్టరీత్యా మనం ఏమి చేయగలమో అదంతా చేస్తున్నాము.It is a criminal case. It is a forgery case. There are no two opinions about it. It has to be treated and it will be treated as any other criminal case.

శ్రీ కె.హరిబాబుః అధ్యక్షా, కాదేదీ కవితకు అనర్హం అన్నది ఒక నానుడి. ఆ విధంగానే కాదేదీ నకిలీకి అనర్హం అనే పద్ధతిలో ఈనాడు నకిలీ నోట్లు, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ మందులు ఇలా ఎన్నో నకిలీలు వచ్చాయి.ఈ నకిలీ అనేది ఈనాడు ఈ తోకబిళ్లలకు కూడా వర్తించింది.ఈ నకిలీ స్టాంపులు అనేవి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వారు అమ్మే వాటిలో మీరు గమనించారా? లేక ప్రయివేటు వ్యక్తులు తయారు చేసి అమ్మడం గమనించారా? ఈనాడు బ్యాంకులు, ప్రయివేట్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్ ఫండ్ కంపెనీలు తమ అగ్రిమెంట్లను తెల్ల కాగితాల మీద వ్రాసుకొని లేదా టైపు చేసుకుని వాటి మీద ఈ తోక బిళ్లలను అతికించుకునే వెసులుబాటు వుంది. ఈ నకిలీ స్టాంపుల ఉదంతం బయటపడిన తరువాత ఐదు వందల రుపాయలు అంతకు పైబడిన విలువ గల స్టాంపుల అమ్మకాలను నిషేధించడం జరిగిందని మంత్రి వర్యులు చెబుతున్నారు. వాటిని నిషేధించడం వల్ల అనేకల సమస్యలు వస్తున్నాయి. ఎందుకంటే ఈనాడు ప్రభుత్వానికి ఈ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల డిపార్ట్‌మెంటు నుండి ఎక్కువ

ఆదాయం వస్తున్నది. ముఖ్యమంత్రి గారు కాని, ఆర్థిక మంత్రి గారు కాని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలను చెప్పమని మమ్మల్ని సలహాలు అడుగుతుంటారు. మరి ఈ విధంగా ఆదాయం వచ్చే అవకాశమున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ వారు ఐదు వందలు అంతకు పైబడిన స్టాంపులను నిషేధించడం వల్ల ప్రభుత్వానికివచ్చే ఆదాయం తగ్గిపోతున్నది. అంతకు తక్కువ విలువ గలస్టాంపులకు బదులుగా డీడీలు, చలాన్లనుఅనుమతిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన ఉత్తర్వులు అందరు సబ్ రిజిస్ట్రార్లకు అందనందువల్ల వారు ఈ చలాన్లు, డీడీలను సబ్ ట్రెజరీలలో అంగీకరించడం లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.10

ఇటువంటి సమస్యలను పరిష్కరించడానికి గత సమావేశాలలో మనం చట్టాన్ని మార్చాం . ఫ్రాంకింగ్ మిషన్స్‌ను అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో పెట్టాలనుకున్నాం . ఇటువంటి సమస్యలు తలెత్తినపుడు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా ఆదాయాన్ని పెంచడం కోసం ఎక్కడెక్కడ ఫ్రాంకింగ్ మిషన్స్‌ను పెట్టారు? అసలు వాటిని ఎక్కడ పెట్టాలనుకుంటున్నారు? అల్టిమేట్‌గా అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఫ్రాంకింగ్ మిషన్లను పెట్టడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): నమస్కారమమ్మా . ఈ నకిలీ స్టాంపుల విక్రయం, దొంగతనం ఎప్పుడు ప్రారంభమైందో చెప్పాలని అడిగితే ఆవిధంగా చెప్పలేమని మంత్రిగారు అన్నారు. ముందుగా ఈ నకిలీ స్టాంపుల కుంభకోణాన్ని కర్ణాటకలో పట్టుకున్నారు. అప్పటి నుంచే మనం ఈ విషయాన్ని స్టడీ చేసివుంటే ఈ రోజు ఈ పరిస్థితి రాదు. రిజిస్ట్రేషన్స్‌కు తగ్గట్టుగా స్టాంపుల అమ్మకం అవుతోందా? లేదా? దీనికి సంబంధించి ప్రభుత్వం దగ్గర సమాచారం వుందా? ఈ స్టాంపులు లూజ్‌గా ఏ ఒక్కరికీ ఇవ్వరు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్, హౌసింగ్ బోర్డు వాళ్లు కూడా స్టాంపులను తీసుకోవడానికి నేరుగా పోవడం లేదు. కేవలం బ్రోకర్స్ మీదే ఆధారపడుతున్నారు. నెల్లూరులో ఎల్ఐసి లో దాదాపు కొన్ని లక్షల రూపాయల విలువ చేసే ఫేక్ స్టాంపులు వాడుకోవడం జరిగింది. ఎంక్వైరీ ప్రారంభిస్తే ఇవన్నీ దొరుకుతాయి. ఈ ఎంక్వైరీ కన్స్యూమర్స్ పాయింట్ ఆఫ్ వ్యూలో జరగాలి. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? వంద రూపాయల స్టాంపు వరకు ఇప్పుడు చేస్తామంటున్నారు, ఈ వంద రూపాయల స్టాంపును కొనాలంటే మరో వంద రూపాయలు ఖర్చు అవుతోంది. కాబట్టి దీన్ని రద్దు చేసి ఐదు వందల రూపాయల విషయంలో ఏవిధంగానైతే చేస్తున్నారో ఆవిధంగా చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

SRI D.NAGENDER: Madam the Chief Minister is kind enough to write a letter to the Hon'ble Minister for Finance. ఎక్కడైతే ఈ నకిలీ స్టాంపులను అమ్ముతున్నారో దాన్ని నిరోధించడానికి ఇనీషియల్ స్టేజీలోనే సెక్యూరిటీ మెజర్స్ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పిన తర్వాత ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఏమి రిప్లై ఇచ్చారో చెప్పాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కర్ణాటకలో కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే ఫేక్ స్టాంప్స్‌ను పట్టుకున్నారని చెప్పారు. ఈమధ్య కాలంలో గౌరవ హోం మినిష్టర్‌గారు స్వయంగా రూ. 50 కోట్ల విలువ చేసే నకిలీ స్టాంప్స్‌ను పట్టుకున్నారు. ఈ విషయం మీద హౌస్ కమిటి వేయండి, వాస్తవాలన్నీ బయటకు వస్తాయి.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: అధ్యక్షా, ఈ ఫేక్ స్టాంప్ సమస్య దేశ వ్యాప్తంగా వుంది. కర్ణాటక ఒక్క రాష్ట్రంలోనే కాదు, మహారాష్ట్రలో కూడా ఈవిధంగా జరుగుతోంది. చాలా రాష్ట్రాలలో కూడా ఈ సమస్య వుంది, మన దగ్గర కూడా ఈ సమస్య వుంది. వీటిని కంట్రోలు చేయడానికి సెక్యూరిటీ ఫీచర్స్ పెట్టాలని మనం కేంద్రాన్ని కోరాము. సెక్యూరిటీ ఫీచర్స్‌ను పెంచితే

ఈ ఫేక్ స్టాంపులను చేయడానికి అవకాశం వుండదు గనుక ఆవిధంగా చేయాలని కేంద్రాన్ని రిక్వెస్ట్ చేశాము. కొన్ని సమస్యలైతే వున్నాయి. ఇప్పటికే పదిహేను చోట్ల రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఫ్రాంకింగ్ మిషన్లు నడుస్తున్నాయి. That way we are trying to save our revenue. Financial institutions, banks and big organisations, we are permitting them to use franking machines for internal use. But this problem is there and it requires a solution. Tightening up is definitely there and these fake stamps were sold through private people and not in Government offices. In fact, we have been asking people to buy stamps directly from the Sub Registrar Office itself. If they do that, we can avoid the sale of fake stamps. If the sale of fake stamp is detected, we can trace the transaction. Since the detection of the sale of fake stamp is becoming a problem, we are at it and we are trying to safeguard the revenues of the State.

## పంచాయితీరాజ్ సంస్థల ఆడిటింగ్ పని

ప్రశ్న నెం . 2(6569)

డా . ఎం . వి. మైసూరారెడ్డి(కమలాపురం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః–

అ) పంచాయతీరాజ్ సంస్థల ఆడిట్ పనిని ప్రైవేటు ఆడిటర్లకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అందుకు గల కారణాలేమిటి?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి(శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి)ః**

అ మరియు ఆ) 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టానికి ఇటీవల చేసిన ఒక సవరణలో 266(3) విభాగం క్రింద ఒక నిబంధనను చేర్చడమైంది. ఆ నిబంధన, ప్రతి స్థానిక సంస్థ రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ వద్ద గల చార్టర్డ్ అకౌంటెంట్ల జాబితా నుంచి చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించుకోవాలని, అకౌంట్లను సత్వరంగా ఖరారు చేసేందుకోసం (1)వ ఉపవిభాగం క్రింద నిర్వహించిన అకౌంట్లను ఆడిట్ చేయించుకోవాలని ఉద్దేశిస్తున్నది. అయినప్పటికీ, రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ తన వద్ద లభ్యంగా వున్న ఆడిటర్లతో పంచాయతీరాజ్ సంస్థలోని ఆడిట్ పనిని నిర్వహింపజేస్తారు. రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ సకాలంలో ఆడిటును పూర్తి చేయలేకపోయినట్లయితే అర్హులైన చార్టర్డ్ అకౌంటెంట్ల జాబితా నుండి ఆయన చార్టర్డ్ అకౌంటెంట్ల సర్వీసుల నుపయోగించుకోవచ్చు. అదే ప్రైవేటు చార్టర్డ్ అకౌంటెంట్లచే ఆడిట్ పనిని నిర్వహించవచ్చును.

రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ వద్ద గల జాబితాలోని చార్టర్డ్ఎ అకౌంటెంట్లను 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 266(3) విభాగం క్రింద నిర్వహించాల్సిన బాధ్యతల దృష్ట్యా ఆవశ్యకతనుబట్టి వారి సర్వీసులను వినియోగించుకోవడం జరుగుతుంది.

డా. ఎం .వి. మైసూరారెడ్డిః స్పీకర్ మేడమ్, ఈ లోకల్ ఫండ్ ఆడిటర్స్ పంచాయతీరాజ్ సంస్థలో అక్రమాలు జరగకుండా చూడవలసిన అవసరం వుంది. 73, 74 వ రాజ్యాంగ సవరణల తర్వాత ఈ స్థానిక సంస్థలకు నిధులు కూడా ఎక్కువగా రావడం జరుగుతోంది. ఈ లోకల్ ఫండ్ ఆడిటర్స్ ఆర్థిక శాఖ క్రింద పని చేస్తూ స్థానిక సంస్థల జమాఖర్చులు ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలు, రూల్స్‌కు లోబడి వున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి ఆడిట్ నివేదికలను ప్రభుత్వానికి నివేదించే అవకాశం వుంది. ప్రభుత్వ నియంత్రణ వుంటుంది కాబట్టి వారు కొంత క్రమశిక్షణతో పని చేస్తారు. అటువంటపుడు

ప్రైవేటు ఆడిటర్స్‌తో ఆడిట్ చేయించుకోవచ్చని బిల్లు తీసుకరావడమే సమంజసం కాదు. దీని వల్ల చాలా అనర్థాలు జరుగుతాయి. కాబట్టి ప్రైవేటు ఆడిటర్స్ సర్వీసులను వినియోగించుకోవ డానికి ఉద్దేశించిన 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సబ్‌సెక్షన్-3ను ఇప్పటికైనా ఉపసంహరించుకుంటారా? ఆడిట్‌లో లోపాలు జరిగితే స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటులోని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆడిటర్స్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంది. అదే ప్రైవేటు ఆడిటర్స్ విషయంలో అటువంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. నియంత్రణ లేని కారణంగా ప్రైవేటు ఆడిటర్స్ స్థానిక సంస్థల అధికారులతో కుమ్మక్కు అయ్యే అవకాశం వుంది. కాబట్టి నిధులు దుర్వినియోగం కాకుండా ఏమి చర్యలు తీసుకున్నారు? ఆడిట్ నివేదికలు సమర్పించడం, ఆడిట్ ఆబ్జక్షన్స్‌కు ఎక్స్‌ప్లనేటరీ నోట్స్ తెప్పించడం తదితరవన్నీ కూడా ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి. దీనికి సంబంధించి ప్రైవేటు ఆడిటర్స్ విషయంలో ఎలా చేస్తారు? ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? పంచాయతీరాజ్ సంస్థలలో 2000 సంవత్సరం వరకు ఆడిట్ పూర్తి చేశారా? పూర్తి చేస్తే ప్రైవేటు ఆడిటర్స్ అవసరం ఎందుకు వచ్చింది? గ తంలో అయితే ఆడిట్ చేయించకపోతే సంబంధిత ప్రజాప్రతినిధులు డిస్‌క్వాలిఫై అయ్యే అవకాశం లేదు. ఇప్పుడు డిస్‌క్వాలిఫై అయ్యే అవకాశం వుంది కాబట్టి స్థానిక సంస్థలలో ప్రతి సంవత్సరం ఆడిట్ చేయిస్తున్నారు. అటువంటపుడు ప్రైవేటు ఆడిటర్స్‌కు సంబంధించి మీరు చెప్పిన నిబంధనను సవరించవచ్చు గదా!

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్న గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్‌లకు, అదే విధంగా జిల్లాపరిషత్‌లకు, స్థానిక సంస్థలన్నింటిలో కూడా ఆడిట్ చేయవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈనాడు స్థానిక సంస్థలకు చాలా నిధులు వస్తున్నాయి. అవి దుర్వినియోగం కాకుండా చూడావలసిన బాధ్యత ప్రభుత్వానికి , అదే విధంగా మనందరికీ వుంది.

ఉ.9.20

దాదాపు 21,759 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 30 వేల ఆడిట్ పేరాలు పెండింగులో ఉన్నాయి. ఒకవేళ గ్రామ పంచాయతీలలో ఆడిట్ జరగనట్లయితే గ్రామ పంచాయతీలలో అనేక అవకతవకలు జరుగుతాయి, గతంలో ఎంతో మంది సర్పంచ్‌లు పదవులను కోల్పోవడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ ఆడిటర్స్‌కు ఇస్తే తరువాత ఎల్.ఎఫ్. వారు కూడా పరిశీలిస్తారు, వారు పరిశీలించిన తరువాతే ఫైనలైజ్ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఎందుకంటే మన దగ్గర వున్న స్టాఫ్‌తో పూర్తి చేయలేము కాబట్టి వారు ఆడిట్ చేసిన తరువాత ఎల్.ఎఫ్. వారు కూడా ఫైనలైజ్ చేస్తారు . కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ వారితో అయితే సక్రమంగా చేయించగలుగుతారనే ఉద్దేశంతో ఈవిధంగా చేయడం జరిగింది, పైగా ఆడిట్ చేయవలసింది చాలా ఉందనే ఉద్దేశంతో ఈ ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఇప్పటికి దాదాపు 95 పర్సెంట్ ఎల్.ఎఫ్. వారితో కూడా పూర్తి చేయించడం జరిగింది. 2001-2002 వ సంవత్సరంలో ఆడిట్ చేయవలసినవి 21,859 వుంటే 21,183 చేసారు, బ్యాలెన్స్ 676 మాత్రం ఉన్నాయి. వారు ఇనిస్పెక్షన్ చేస్తున్నారు కాని రిపోర్ట్స్ రావడంలో చాలా డిలే జరుగుతున్నది. ఫైనాన్స్‌వారేమో రిస్ట్రిక్షన్స్ పెట్టారు. 506, 507 జిఓ ప్రకారం మూడవ క్వార్టర్ లోపల వారు రిపోర్ట్స్ ఇవ్వకపోతే, ఆడిట్ ఆబ్జక్షన్స్‌కు రిప్లయి ఇవ్వకపోతే వారికి ఫండ్స్ రిలీజ్ చేయడం కుదరదు అంటున్నారు. ప్రైవేటు వారు ఆడిట్ చేసిన తరువాత మళ్లీ ఎల్.ఎఫ్. వారితో ఆడిట్ చేయించిన తరువాతే దానిమీద చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

డా. ఎం వి మైసూరారెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు వాస్తవ విరుద్ధమైన విషయం చెపుతున్నారు. ఎందుకంటే స్థానిక సంస్థలలో ఆడిట్ ఆబ్జక్షన్స్ ఏవైతే వున్నాయో అవి ఈ టర్మ్‌కు సంబంధించినవి కావు, గతానికి సంబంధించినవి, అంటే ఈ ఎమెండ్‌మెంట్ తీసుకురావడానికి ముందు వున్నవి. పంచాయతీలలో ఆడిట్ చేయించకపోతే డిస్‌క్వాలిఫై అవుతారని ఎమెండ్‌మెంట్ తెచ్చాం . ఈ ఎమెండ్‌మెంట్ తెచ్చిన తరువాత ప్రతి సంవత్సరం ఖచ్చితంగా ఆడిట్ చేయించుకొంటున్నారు. ఆడిట్ అభ్యంతరాలు ఎక్కువగా కూడా లేవు. 2002 వ సంవత్సరం వరకు ఖచ్చితంగా ఆడిట్ అయిపోయింది. కాని ఇప్పుడు

వారు చెపుతున్నవి 2000 సంవత్సరం వరకు వున్నవి, అంటే పంచాయతీరాజ్ ఎమెండ్మెంట్ ఆక్ట్ రాక మునుపువి. ఎందుకంటే గతంలో వారు రికార్డ్స్ ప్రొడ్యూస్ చేసేవారు కాదు, వారు రికార్డ్స్ ప్రొడ్యూస్ చేయకపోతే లోకల్ ఫండ్ ఆడిటర్స్ ఏమీ చేయలేకపోయేవారు. మీరు చెప్పేది కొట్టంలో ఎలుక పడింది కాబట్టి కొట్టానికే అగ్గి పెట్టినట్టుగా వుంది . ప్రైవేటు ఆడిటర్స్, చార్టర్డ్ ఎకౌంటెంట్ వస్తే వారు కుమ్మక్కు అయ్యే అవకాశం ఉంది, నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. లోకల్ ఫండ్ ఆడిటర్స్ చేస్తున్నారు, వారితో చేయించండి. ఈ సభకు ఎస్సూర్యెన్స్ ఇవ్వండి. పెండింగ్ లేకుండా చేస్తే వారితో చేయించండి, పెండింగు వున్నాయి అంటే మాత్రం ఆ విషయం సభకు చెప్పండి....

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు అడిగిన దానికి స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను. లోకల్ ఫండ్ వారికి మీరు సేలరీస్ ఇస్తున్నారు, అయితే ప్రైవేట్ వారితోఆడిట్ చేయించడంవల్ల మీరు లోకల్ ఫండ్ వారికి సేలరీస్ రూపేణా ఎంత డబ్బు చెల్లిస్తున్నారో అంతకన్నా రెట్టింపు ఖర్చు అవుతున్నది అనేది మాకు ఉన్న సమాచారం . నేను అనేది మీరు లోకల్ ఫండ్ వారితో ఆడిట్ చేయిస్తే వారికి జవాబుదారీతనం వుంటుంది, కాని ప్రైవేటు వారైతే జవాబుదారీతనం వుండదు. దీనివల్ల రెండు, మూడు టర్మ్స్‌లో రికవరీస్ కూడా లేవు. బిల్లు పాస్ చేసేటప్పుడే మేము స్పెసిఫిక్‌గా చెప్పాము, లోకల్ ఫండ్ వారు ఉత్తగా వున్నారు, వారితో చేయించమని చెప్పాము. కాని ఇప్పటిదాకా చేయించలేదు. ఇది ఎట్లా వుందంటే బావి లోతుగా వుంది, నీరు అందుతలేదు కాబట్టి బావినే పూడ్చివేసినట్టుగా ఉంది. ఆరోజు చెప్పాం, ఈరోజు కూడా చెపుతున్నాం, ఇలా చేయడంవల్ల జవాబుదారీతనం లేకుండా పోతున్నది. ఈ విషయాలన్నీ స్పెసిఫిగా చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు గత సంవత్సరం కంటే అంతకు ముందు వున్న ఆడిట్ ఆబ్జక్షన్స్ చాలా వున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని నిధులు నిలుపుదల చేసారు. దానిని సడలించేందుకు కూడా ఈనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది. జన్యైన్ రీజన్స్ వుంటే ఖచ్చితంగా నిధులు నిలుపుదల చేసినదానిని సడలించి వీళ్లకు డబ్బులు రిలీజ్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. 21 వేల గ్రామ పంచాయతీలలో వాస్తవానికి ఆడిట్ రిపోర్ట్స్ సరిగా రావడంలేదు. అక్కడ ఏవైతే ఆబ్జక్షన్స్ ఉన్నాయో వాటిని మనం పరిశీలించవలసిన అవసరం ఉంది. ఇక ప్రైవేట్ ఏజెన్సీలవారు ఆడిట్ చేసినప్పటికీ వివరాలను గ్రామ సభలో వినిపించిన తరువాతే ప్రజల సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది కాబట్టి అవకతవకలు జరిగేందుకు అవకాశం వుండదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.3(5903 Y) is postponed at the request of the Member.

## నల్గొండ జిల్లాలో యురేనియం నిక్షేపాలు

ప్రశ్న నెం . 4 (6137)

సర్వశ్రీ కె. హరిబాబు, కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నల్గొండ జిల్లాలో భారీగా యురేనియం నిల్వలను కనుగొనిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ) యురేనియం ముడి సామాగ్రిని శుద్ధి చేయడానికి ఏవేని ఏర్పాట్లను చేయడమవుతున్నదా?

**గనులు, భూగర్భ శాఖా మంత్రి (శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి ) ః**

అ) అవునండీ

ఆ) నల్గొండ జిలా, పి.ఏ. పల్లి మండలంలోని పెద్దగట్టు ప్రాంతంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన అటామిక్ మినరల్స్ డివిజన్ యురేనియం నిక్షేపాలను అన్వేషించడం జరిగింది. దీని నిల్వలు 11.026 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా వేయడమయింది.

ఇ) కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నల్గొండ జిల్లాలోని తన లాంబాపూర్-పెద్దగట్టు యురేనియం ప్రాజెక్టుకు గనుల త్రవ్వకం కౌలును మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసింది. అది ప్రాసెస్‌లో ఉంది. ముడి ఖనిజాన్ని శుద్ధి చేయడానికి హైడ్రో మెటలర్జికల్ ప్లాంట్‌ను నెలకొల్పాలని వారు ఉద్దేశిస్తున్నారు.

శ్రీ కె. హరిబాబు ః అధ్యక్షా, చాలా సంతోషకరమైన విషయం, నల్లగొండ జిల్లా పి.ఏ. పల్లి మండలంలో అత్యంత విలువైన యూరేనియం ఖనిజ నిక్షేపాలు ఉన్నాయన్నారు. ఆ ప్రాంతంలోనే హైడ్రో మెటలర్జికల్ ప్లాంట్‌ను కూడా నెలకొల్పాలనే ప్రతిపాదన వుందన్నారు, చాలా సంతోషకరమైన విషయం . యూరేనియం అనేది అత్యంత విలువైన ఖనిజం, రేడియో యాక్టివ్ మెటల్. ఇది అటానమిక్ పవర్ ప్లాంట్‌లోగాని లేక న్యూక్లియర్‌లోగాని బాగా ఉపయోగపడే ఖనిజం, అలాంటి యూరేనియంను మన రాష్ట్రంలో కనుగొనడం చాలా సంతోషకరమైన విషయం . ఇక విశాఖ సముద్ర తీరంలోని ఇసుకలో కూడా యూరేనియం ఖనిజం ఉందని సర్వే జరుగుతున్నది......

మేడమ్ స్పీకర్ ః నల్గొండ గురించి అడగండి. ఈ ప్రశ్న నల్గొండకు సంబంధించింది.....

డా. కె. హరిబాబు ః నల్గొండలో ఉంది, చాలా సంతోషం . అయితే విశాఖపట్టణంలో సముద్ర తీరంలోని ఇసుకలో కూడా యూరేనియంను కనుగొనే ప్రయత్నం జరుగుతున్నది. అక్కడ కూడా ఆ ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్టు నల్గొండ జిల్లాలోనే కాకుండా సముద్ర తీర ప్రాంతాలలో కూడా యూరేనియంను కనుగొనడానికి ప్రాస్పెక్టివ్ లైసెన్స్ ఇవ్వడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను...

మేడమ్ స్పీకర్ ః నెక్ట్స్ క్వశ్చన్, Now onwards single supplementaries.....

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం . 5 (5904-ఎఫ్)

సర్వశ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి), ఎన్. స్వామిదాస్(తిరువూరు), వై. ఎల్లారెడ్డి(మక్తల్), ఎం . చంద్రశేఖర్(జడ్చర్ల) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కల్వకుర్తి వద్ద ఎత్తిపోతల సాగునీటి పథకంకు సంబంధించి ఇటీవల ఏదేని సర్వేను నిర్వహించడం జరిగిందా?

ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ) పనులను ఎప్పుడు చేపట్టడం జరుగుతుంది?

**భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖా మంత్రి (శ్రీ కడియం శ్రీహరి) ః**

అ) అవునండీ

ఆ) సమగ్ర దర్యాప్తును చేపట్ట డం జరిగింది. రూ. ప1766.00 కోట్ల అంచనా వ్యయం గల ప్రాజెక్టు నివేదిక పరిశీలనలో వుంది.

ఇ) పథకానికి అవసరమైన మంజూరులను పొందిన తర్వాత, పనిని ప్రారంభించడమవుతుంది.

శ్రీ జి. జయపాల్ యాదవ్ ః అధ్యక్షా, ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి 1985 వ సంవత్సరంనుంచి ఇప్పటివరకు కూడా సర్వేలు కొనసాగుతున్నాయి. అయితే పాత సర్వేలు కాకుండా లేటెస్ట్ టెక్నాలజీతో కొత్తగా సర్వేలను నిర్వహిస్తామని గత సమావేశంలో సంబంధిత మంత్రివర్యులు కడియం శ్రీహరిగారు చెప్పడం జరిగింది. ఈ పథకం నాలుగు నియోజకవర్గాలలోని 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు అందించేది, సుమారు 600 గ్రామాలకు త్రాగు నీరు అందించే పథకం ఇది. దీనివల్ల జిల్లానుంచి వలసలను అరికట్టే అవకాశం ఉంది. అందువల్ల ఈ పథకానికి సర్వే నిర్వహించడానికి ఎలాంటి చర్యలు తీసుకోబడ్డాయని తమ ద్వారా అడుగుతున్నాను. అయితే సర్వే నిర్వహిస్తే మొట్టమొదట ఫేజ్–1 క్రింద 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు వస్తుందని ప్రచారం జరుగుతున్నది.

ఉ.9.30

2 లక్షల 50 వేల ఎకరాలకు సంబంధించింది . ఆ డిజైను మార్చకుండా ఇవాళ సర్వే నిర్వహించడం జరిగిందాయని అడుగుతున్నాను . సర్వే నిర్వహించి గతంలో బడ్జెట్‌లో ఇచ్చిన నిధులను ఖర్చు చేయలేదు . ఈ సరత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా 2003 లో కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌ను స్టేటు ప్లానులో, బడ్జెట్‌లో డబ్బులు ఇచ్చి దీనిని ప్రారంభిస్తారా? ఎప్పుడు ప్రారంభిస్తారు? పనులు ఎప్పుడు స్టార్టు చేస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించి, వారు కలగన్నది , మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు తప్పకుండా ఈ అవకాశం కల్పించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీ హరి ః– కొత్తగా 25 టిఎంసిల నీటి వాడకంతో 2 లక్షల 50 వేల ఎకరాల భూమిని వ్యవసాయానికి ఉపయోగించే విధంగా ప్రణాళికను రూపొందించడం జరిగింది . దీని ప్రస్తుత ఎస్టిమేట్ ప్రకారం రు . 15 కోట్ల 56 లక్షలు వుంది . మహిబూబ్ నగర్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో, 15 మండలాలలో సాగునీరు అందించే అవకాశం వుంది . ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది . టెండర్సును పిలువడం, ఖరారు చేయడం జరిగింది . ఒకటి రెండు మాసాలలో

టెండర్సును పూర్తి చేయడం జరుగుతుంది . కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ స్కీము ఏప్రిల్ , మే మాసములో పనులు ప్రారంభిస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

## ఇంటర్‌మీడియేట్ బోర్డుచే స్టేషనరీ కొనుగోలులో అవకతవకలు

ప్రశ్న నెం .6( 5903 – పి . )

సర్వశ్రీ వై .ఎస్ .రాజశేఖరరెడ్డి, పి . శంకరరావు(షాద్‌నగర్), డి . శ్రీధర్‌బాబు(మంథెని), కె వెంకట రెడ్డి , ఎ న్ . రఘువీరారెడ్డి (మడకసిర)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచస్తారాః

అ) ఇంటర్‌మీడియేట్ బోర్డు ఎట్టి టెండర్లను పిలువకుండా కోట్లా రూపాయల విలువైన స్టేషనరీ కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా ?

ఆ) ఈ విషయంలో నిఘా, అమలు శా ప్రభుత్వానికి నివేదికను పంపిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ః– ( శ్రీ ఎన్.ఎం డి . ఫరూఖ్)ః–**

అ) లేదండి.

ఆ) అవునండి .

ఇ) ఈ విషయం పంపిశీలనలో వుంది .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి ః– ఇంటర్‌మీడియట్ బోర్డులో తెల్లకాగితాల వాడకం, వెహికిల్స్ వాడడంలో ఎటువంటి నిబంధనలు లేకుండా – టెండర్సు లేకుండా దాదాపు కోటి రూపాయలు పైగా చెల్లింపులు జరిగాయి . మంత్రిగారు మొదటి ప్రశ్న– టెండర్లు పిలువకుండానే ఈ చెల్లింపులు చేశారా అంటె, లేదు అన్నారు . ఒపెన్ టెండర్లు పిలిచారాయని స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను . రెండవది – విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటు వారు ఏదైనా రిపోర్టు ఇచ్చారా అంటె – అవునండి అన్నారు . ఏమీ అవకతవకలు లేనప్పుడు ఈ విజిలెన్సు కమిటి రిపోర్టు అవసరం ఎందుకు వచ్చింది . రిపోర్టు ఇస్తే వాస్తవాలు సభకు తెలియచేస్తారా? దయచేసి టేబుల్ మీద పెడతారా? అప్పటి మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పారు . కమిటికి రెఫర్ చేయకుండా, నిబంధనలు సరిగా చూడకుండా చెల్లింపులు చేయవద్దనే విషయం స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పారు . చెప్పిన తరువాత కడా పేమెంట్సు చేశారి . ఇది తప్పు కాదా? ప్రైమా ఫేసి కేసు క్లియర్‌గా వుంది . మంత్రిగారి ఆదేశాలను అధికారులు క్యారీ అవుట్ చేయకపోతే, అది తప్పు కాదా? ఎందుకు జరిగింది? మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను . 2000 మార్చి ఇంటర్‌మీడియేట్ ఎగ్జామ్స్ జరిగినప్పుడు స్టేషనరి కొనుగోలు రు . 54 లక్షల 93 వేలు వుంది . అ ది 2001లో అవే పరీక్షలు జరిగితే – మార్చిలో , 81 లక్షల 96

వేలు చెల్లింపు చేశారు . టెండర్సు లేకుండా చేశారు . దాదాపు 20 లక్షల రూపాయలు ఎక్కువగా చెల్లించారు . విజిలెన్సు కమిటి రిపోర్టులో టెండర్సు పిలువకుండా చేశారని , క్లియర్‌గా చెప్పడం జరిగింది . దీనిలో రామలింగేశ్వర పేపర్ మిల్లు, తూర్పుగోదావరికి అడ్డగోలుగా చెల్లింపు చేశారని వుంది . దీని టోటల్ వాల్యూ ఎంత? రెండవది – ఒపెన్ టెండర్లు పిలిచారా? మూడవది – రిపోర్టును ఇక్కడ పెడతారా? నాలుగవది – క్వాలిటి కూడా బాగా లేదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజి వారు చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది . పేపర్ క్వాలిటి బాగా లేదని చెప్పింది అది కూడా వాస్తవమా?

శ్రీ ఎన్ .ఎండి . ఫరూఖ్ ః– మేడమ్ స్పీకరు, గత అసెంబ్లి సమావేశంలో శ్రీ దివాకరరెడ్డిగారు అడిగినప్పుడు అప్పటి సంబంధిత మంత్రివర్యులు క్లియర్‌గా చెప్పారు . వారు చెప్పినట్లుగా – మంత్రిగారు ఇంటర్‌మీడియెట్ బోర్డులో అధ్యక్షులుగా వున్నారు . మంత్రిగారి అనుమతితో టెండర్లు కాల్‌ఫర్ చేశారు . తరువాత, 1999 – 2000లో సప్లిమెంటరి ఎగ్జామ్స్ వుంటాయి . ఆ రోజు వున్న వివిధ ధరలు అనగా సేల్సు టాక్సుడ్యూటీ రేట్లు పెరిగిన తరువాత సంబంధిత మంత్రివర్యులు దానిని బోర్డులో పెట్టి, ఆమోదం పొందిన తరువాతే ఎక్సెస్ పేమెంటు చేయడం జరిగింది . గత సమావేశంలో ఈ విషయం గౌరవ మంత్రివర్యులు చెప్పారు . విజిలెన్సు రిపోర్టు ఇచ్చిన మాట వాస్తవమే . వారు దాదాపుగా 35 లక్షలు ఎక్సెస్ పేమెంటు చేశారు . అది బోర్డు వారి ఆమోదంతో చేయడం జరిగింది కాని ఎక్కడ కూడా ఎక్సెస్ పేమెంటు చేయలేదు . వీని దృష్టిలో పెట్టుకుని – సేల్సు టాక్సు, ఎక్సైజు డ్యూటీ పెరగడం, ఎగ్జామ్స్ వుండడం, టైమ్ లేకపోవడం వల్ల బోర్డు మీటింగు లో నిర్ణయం తీసుకుని , రామలింగేశ్వర పేపర్ మిల్లువారికి పేమెంటు ఇచ్చారు . క్వాలిటి కూడా వుందని నిర్ధారించడం జరిగింది .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి ః– మంత్రిగారు అంత ఆతెంటికేటివ్‌గా చెప్పిన తరువాత మంత్రిగారు ఆ ఆతెంటిసిటిని ప్రూవ్ చేసుకోవలసిన అవసరం వుంది . క్వాలిటికి సంబంధించి ఇండియన్ కెమికల్ ఇన్‌స్టిట్యూట్ వారు బాగా లేదన్నారు . ఖీజ్బి జీట్టజ్బి జీఃజౌటర్ఘ్భుజ్హౌ్చత్రిజీజ్బ్హాఃఖ్జ్హా ఠీజ్టీజి ఊ....... వారు ఏమి సర్టిఫికెట్ ఇచ్చారు? క్వాలిటి బాగా వుందన్నారా లేదా? వాస్తవం అయితే టేబుల్ మీద వుంచండి? రెండవది – ఇది అంతా మంత్రిగారు అంగీకరించారు అన్నారు . విజిలెన్సు రిపోర్టులో ఎటువంటి ప్రాబ్లమ్ లేద న్నారు ్గౌఇజ్ఞ్హుట్ఘ్భజూజూ ఝ్భ ..... విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారి రిపోర్టును పెట్టండి.

శ్రీ ఎన్ .ఎండి . ఫరూఖ్ః– మేడమ్ స్పీకరు – తార్నాకలో వున్న ఐఐసిటి వారు క్వాలిటి బాగా వుందని చెప్పారు . దానిని సభా సముక్షంలో పెడతాను . ఎగ్జామ్స్ తొందరలో వున్నాయని, బోర్డు వారి ఆమోదం పొందారు . గత సమావేశంలో కుడా చెప్పారు . ఎక్సెస్‌పేమెంటు బోర్డు వారి ఆమోదంతో చేశారు .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి ః– టేబుల్ మీద పెట్టండి?

SRI N.Md. FAROOQ :Yes, No problem ........

ఉ. 9.40

## కేబుల్ ఛార్జీలను చెలించుటనుండి ప్రజలకు ఉపశమనం

ప్రశ్న నెం.7 (6205)

శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర), డా. కె. లక్ష్మణ్, శ్రీ జి. రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లి), డా. కె. హరిబాబు - గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) కేబుల్ ఆపరేటర్లు కేబుల్ ఛార్జీల పేరుతో టి.వి. ప్రేక్షకులపై పెనుభారాన్ని మోపుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) కేబుల్ టి.వి ఆపరేటర్లపై వివిధ ప్రభుత్వ శాఖలు విధిస్తున్న సర్వీసు పన్ను, వాణిజ్య పన్ను, వినోదపు పన్నులను వినియోగదారులే భరిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ పన్నుల నుండి ప్రజలకు ఉపశమనం కల్పించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన వున్నదా?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)ః**

అ) కేబుల్ టి.వి. ఆపరేటర్లు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రేటును ఛార్జ్ చేస్తున్నారు.
ఆ) లేదండీ. మునిసిపల్ కార్పొరేషన్లు, ఇతర మునిసిపాలిటీలలో ఒక్కొక్క కనెక్షన్‌కు నెలకు రు. 5 నుండి 9 వరకూ వినోదపు పన్నును మాత్రమే విధించడం జరుగుతున్నది. అది పెద్ద, చిన్న గ్రామ పంచాయతీలలో కెనక్షన్ సంఖ్యతో నిమిత్తం లేకుండా నెలకు రు. 200 మరియు రు. 100 లుగా ఉన్నది..
ఇ) లేదండీ

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః అన్ని ప్రాంతాలలో ఈ నాడు టి.విలలో చాలా ఎక్కువ స్థాయిలో ఛానల్స్ వస్తున్న విషయం మనందరికీ తెలిసిందే. కేబుల్ ఆపరేటర్లు విధించే ఛార్జీలు సామాన్య, మధ్య తరగతి వారి మీద చాలా భారంగా ఉంటున్నాయి. ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు రు. 50 నుంచీ రు. 200 వరకూ వివిధ స్థాయిలలో వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం పన్నులు విధించడం లేదని అన్నారు. సంతోషం. కేబుల్ ఆపరేటర్లు అధికంగా వసూలు చేస్తున్నదానిని నియంత్రించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది? సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కేబుల్ ఛార్జీలను తగ్గించే ప్రతిపాదనలు ఉన్నాయా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ వినోదపు పన్ను మాత్రం లెవీ చేస్తున్నాము. అది కూడా మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలలో రు. 5 మాత్రం కనెక్షన్‌కు వసూలు చేస్తున్నారు. సెలెక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలలో రు. 4, గ్రేడ్-1, గ్రేడ్-11లలో రు. 3, మిగతా మునిసిపాలిటీలలో రు. 2, మేజర్ గ్రామ పంచాయతీలలో కనెక్షన్స్‌తో సంబంధం లేకుండా రు. 200 మాత్రమే ఉంటుంది. మైనర్ గ్రామ పంచాయతీలలో రు. 100 మాత్రమే ఉంది. అధికంగా ఏమీ లేదు. ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గింది. రు. 65 లక్షలు మాత్రమే వచ్చింది. 1999-2000లో రు. 1 కోటి, 47 లక్షలు రాగా 2000-01లో రు. 96 లక్షలు వచ్చింది. ఈ సంవత్సరం రు. 65 లక్షలు మాత్రమే కలెక్షన్ వచ్చింది. ట్యాక్స్ మూలంగా భారం లేదు. కేబుల్ ఆపరేటర్లు వారి ఇష్టానుసారంగా ప్రాంతాన్ని బట్టి పెంచుతున్నారు. దానికి సెంట్రల్ యాక్ట్ ఉంది. దానిని రెగ్యులేట్ చేసే అవసరం ఉంది. ఆ విధంగా రెగ్యులేట్ చేస్తాము.

## సామాజిక అటవీ యాజమాన్య పథకం

ప్రశ్న నెం.8 (5906)

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు), శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), శ్రీ నోముల నర్సింహయ్య – గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలోని అడవుల అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు నిధులనమ ఇస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) సామాజిక అటవీ నిర్వహణ (సి.ఎఫ్.ఎం) పథకాలను ప్రపంచ బ్యాంక్ నిధులతో ప్రారంభించిన విషయం వాస్తవమేనా?
ఇ) అట్టి పథకాన్ని అమలు పరచడానికి వీలుగా అడవులలో నివసిస్తున్న గిరిజనులు, ఆదివాసీలను ఖాళీ చేయించడానికి చర్యలను తీసుకున్న విషయం వాస్తవమేనా?
ఈ) గిరిజనులు అడవుల అభివృద్ధిని ఏ విధంగా నిరోధిస్తున్నారు?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి ( శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు):**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) లేదండీ
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ గుమ్మడి నర్సయ్య : మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నలలో మొదటి దానికి, రెండవ దానికి అవునండీ అనీ మూడవ ప్రశ్నకు లేదని, నాలుగవ దానికి ఉత్పన్నం కాదని చెప్పారు. మన రాష్ట్రంలో గిరిజన గ్రామాలు 6,687 ఉన్నాయి. అందులో 5,969 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్నాయి. వారిలో రైతులు, కూలీలు ఉన్నారు. ఎప్పటి నుంచో అక్కడ జీవిస్తున్న వారిని, ప్రపంచ బ్యాంకు అటవీ అభివృద్ధి నిధుల పేరుతో వారిని గెంటివేయడానికి కేంద్ర ప్రభుత్వం 16.7.2002న జి.వొ పంపితే, దాని మీద రాష్ట్రప్రభుత్వ అభిప్రాయం ఏమిటి? వైఖరి ఏమిటి? ఇప్పటికే కలెక్టర్లకు, పి.వొలకకు రిప్రజంటేషన్స్ ఇచ్చాము. గిరిజ నులను వెళ్లగొడుతున్నారా అంటే లేదు అని సమాధానం చెప్పారు. ఎప్పటి నుంచో ఉన్నవారిని దురాక్రమణదారులు అనే పదం వాడారు.గిరిజనులు దురాక్రమణ దారులు అనే పదాన్ని విరమించుకోవాలి. అందరికీ రక్షణ కల్పిస్తారా?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు: ప్రపంచ బ్యాంకు కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజిమెంట్ కోసం మన రాష్ట్రానికి రు. 653 కోట్లు రుణం మంజూరు చేసింది. 14 జిల్లాలలో దీనిని అమలు చేస్తున్నాము. దీని ద్వారా 3.17 లక్షల హెక్టార్స్‌లో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యడానికి 8.10.02న ప్రపంచ బ్యాంకుతో అగ్రిమెంట్ కుదిరింది. దానిని అమలు చెయ్యడానికి కాలపరిమితి 5 సంవత్సరాలు. గౌరవ సభ్యులు అడిగినదె – అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న గిరిజనుల భూములను ప్రభుత్వం ఖాళీ చేస్తుందా అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు వారి వారి రాష్ట్రాలలో అన్యాక్రాంతంగా ఉన్న భూముల వివరాలు అడిగారు. దానికి 4 మాసాల టైం అడిగాము. చీఫ్ సెక్రెటరీ ఆధ్వర్యంలో కమిటీ వేయడమయింది. త్వరలో దాని నివేదిక రాగానే భారత ప్రభుత్వానికి వివరాలు ఇస్తాము. దాని తరువాత చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

( ఇంటరప్షన్స్ )

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్, నాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: గం. 9.30 నుండి సింగిల్ సప్లిమెంటరీనే ఎలవ్ చేస్తాను. కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రొ టెస్ట్ చెప్పనివ్వండి. మంత్రిగారు చెప్పిన సమాధానం ఒక్క మాటతో ఉంది. పాశ్చాత్య నాగరికతను తెచ్చి, అడవులలో పెట్టి నాశనం చేస్తున్నది. వాస్తవాలు చెప్పడానికి మీ సమక్షంలో టైం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః నో, ఏం మాట్లాడుతున్నారు?

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారి అసంపూర్తి సమాధానానికి నిరసనగా సి.పి.ఐ. (ఎం) తరఫున మా పార్టీ వాకౌట్ చేస్తుంది.

(సి.పి.ఐ (ఎం) సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ గుమ్మడి నర్సయ్యః మంత్రిగారి సమాధానం పట్ల మా నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సి.పి.ఐ. (ఎం ఎల్) పార్టీకి చెందిన శ్రీ గుమ్మడి నర్సయ్య వాకౌట్ చేశారు.)

## ఆర్టీసీ బస్సులను శుభ్రపరచుట

ప్రశ్న నెం. 9 ( 6229)

ఎస్. శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

అ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులు అపరిశుభ్రంగా ఉండడం గురించి ప్రయాణీకులు అనేక ఫిర్యాదులు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) బస్సులను శుభ్రపరిచేందుకు అన్ని డిపోలలో తగినంత సిబ్బంది వున్నారా?
ఇ) అన్ని క్యాటగిరీల బస్సులను శుభ్రంగా వుంచేందుకు భవిష్యత్తులో ప్రయాణీకులకు నాణ్యాతా సర్వీసులను సమకూర్చేందుకు తీసుకునే చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ ఎం. దామోదర రెడ్డి)ః**

అ) అప్పుడప్పుడు ఫిర్యాదులు అందుతున్నాయి.

ఆ) అవునండీ

ఇ) అవునండీ. బస్సులను లైనులోకి పంపించే ముందు బస్సులను కడిగి, శుభ్రపరచి తన షిఫ్ట్‌లో జాగ్రత్త వహించాలని సూపర్‌వైజర్లకు ఆదేశాలను జారీ చెయ్యడమయింది. వాహనాలను కడగకుండా లైనులోకి పంపినట్లయితే కాంట్రాక్టరుకు జరిమానా విధించడం జరుగుతున్నది. దీనికి అదనంగా, అన్ని కేటగిరీల బస్సులను శుభ్రంగా ఉంచేట్లు చూడడానికి, ప్రయాణీకులకు నాణ్యతా సర్వీసులను అందించేట్లు చూసేందుకు గాను డిపో మేనేజర్లు, రీజనల్ మేనేజర్లు కార్పొరేట్ కార్యాలయం నుండి వచ్చే సూపర్‌వైజర్ల బృందం నియతికారికంగా తనిఖీలను నిర్వహిస్తున్నది.

శ్రీ జె. రత్నాకర రావు(బుగ్గారం)ః మా బుగ్గారం నియోజక వర్గానికి సంబంధించి, బస్సులలో పోలేకపోతున్నాము. ఏ ఒక్క బస్సు కూడా నీట్‌గా ఉండదు. ఇసుకతో, చెత్తతో అపరిశుభ్రంగా ఉంటాయి. మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. దామోదర రెడ్డిః తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

ఉ.9.50

## సమ్మర్ హిల్ రిసార్టులను అభివృద్ధి పరచుట

ప్రశ్న నెంబరు 10 (6449)

సర్వశ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి), కె. హరిబాబు – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి సమ్మర్ హిల్ రిసార్టులను అభివృద్ధి పరిచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) ప్రభుత్వం ఏదైనా సర్వే చేసి హిల్ రిసార్టుల కోసం అనువైన ప్రదేశాలను గుర్తించిందా?

ఇ) అయితే వాటి వివరాలు ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్)**

**అ)** అవునండీ

**ఆ)** అవునండీ.

**ఇ)** ఈ క్రింది ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ సౌకర్యాలను కలిగి ఉంది.

1. <u>అరకులోయ:</u>

ఎ.పి.టి.డి.సి 60 మందికి సరిపడే రెస్టారెంటుతో పాటు 18 గదులున్న మయూరి గెస్టు హౌస్‌ను నిర్వహిస్తున్నది.
యాత్రినివాస్‌లో 50 మందికి సరిపడే రెస్టారెంటుతో పాటు 15 గదులున్నాయి.
కమర్షియల్ పది షాపింగ్ కాంప్లెక్స్‌లు, 10 దుకాణాలు, 10 గదుల సౌకర్యంతో ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ విలేజి.
40 గదుల రిసార్ట్, రెస్టారెంటు, స్విమ్మింగ్‌పూల్, ఫిట్‌నెస్ సెంటర్, కాన్ఫరెన్సు హాలు నిర్మా ణం పని జరుగుతున్నది.
దీనిని 2003 మార్చి చివరి నాటికి ప్రారంభించడం జరుగుతుంది.

2. <u>హార్స్లీ హిల్స్:</u>

ఎ.పి.టి.డి.సి హార్స్‌లీ హిల్స్‌లో 36 గదులు, 60 మందికి సరిపడే రెస్టారెంట్, ఒక కాన్ఫరెన్సు హాల్‌ను నిర్వహిస్తున్నది.
పిల్లల ఆట స్థలం నిర్మాణంలో ఉంది.
స్విమ్మింగ్‌పూల్, ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరుగుతున్నది. వీటిని మార్చిలో కంప్లీట్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. హరిబాబు:- అధ్యక్షా, చాలా సంతోషం. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి పర్యాటకులు ఎప్పుడైనా వేసివిలో వేసివి విడిదికి వెళ్లాలంటే మన అందరికీ గుర్తుకు వచ్చేది ఊటీ. అటువంటి ఊటీని మరిపించే ప్రాంతాలు మన రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషం. ఏ పర్యాటక అభివృద్ధి అయినా సరే కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితేనే అక్కడ అభివృద్ధి జరుగుతుంది అన్న విషయం మన అందరికీ తెలుసు. ఆ దిశగా అరకు వ్యాలీలో, హార్స్‌లీ హిల్స్‌లో చేసిన చర్యలు, కలుగచేసిన సౌకర్యాలు చాలా సంతోషించదగినవి. ఈ ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనితీరు గురించి నాకు గతంలో భిన్నమైన అభిప్రాయం ఉండేది. కాని అరకు వ్యాలీలో టైడా ఎగువ టూరిజం ప్రాజెక్టు జంగిల్ బెల్స్ అవన్నీ చూసిన తరువాత టూరిజం కార్పొరేషన్ వారు పర్యాటక అభివృద్ధి కార్యక్రమం వైపు పని చేస్తున్నారన్న అభిప్రాయం తప్పకుండా కలుగుతున్నది.

కాని మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు అరకు వ్యాలీని, హార్స్‌లీ హిల్స్‌ను అభివృద్ధి పరుస్తున్నారు. చాలా సంతోషం. వీటితోబాటు మండు వేసివలో అత్యంత చల్లదనం ఇచ్చే కొండ ప్రాంతాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వీటిపైన కూడా మీరు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. ప్రత్యేకించి విశాఖ జిల్లా పాడేరు ప్రాంతం పర్యాటక అభివృద్ధికి ప్రసిద్ధి చెందినది. మంత్రి మణికుమారి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం. ఆ ప్రాంతంలో కూడా, సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేస్తే పాడేరు హిల్ రిసార్ట్‌గా అభివృద్ధి చెందుతుంది. ఆ ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- హరిబాబు గారు చెప్పిన విధంగా ఈ మధ్య కాలంలో టూరిజం బాగా ప్రమోట్ చేస్తున్నాము. హిల్ రిసార్ట్స్ విషయానికి వచ్చేసరికి వీరందరూ చెప్పిన ప్రకారం గతంలో ఊటీ గానీ ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ఈ మధ్య కాలంలో చాలావరకు టూరిజాన్ని ప్రమోట్ చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. ప్రతి ఒక్కరూ తప్పకుండా అక్కడకు రావాలని రిక్వెస్టు చేస్తున్నాను. వారు చెప్పిన పాడేరు విషయంలో తప్పకుండా పాజిటివ్‌గా తీసుకుంటాము. గతంలో మంత్రి గారు కూడా నా దృష్టికి తీసుకు రావడం జరిగింది. కెపిఎన్‌జి సంస్థను, అదే విధంగా ఈడా సంస్థను కన్సల్టెంట్‌ను అపాయింట్ చేయడం జరిగింది. తప్పకుండా వీలయినంత త్వరలో అభివృద్ధి చేస్తాము. ఇటువంటి హిల్ రిసార్ట్స్ గౌరవ శాసన సభ్యులు ఉండే ఏ కాన్‌స్టిట్యుయన్సీలోనైనా, ఎక్కడైనా ఉంటే కూడా తప్పకుండా మా దృష్టికి తీసుకు వస్తే వాటిని కూడా అభివృద్ధి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

## ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులలో అండమాన్‌లో నివశిస్తున్న తెలుగువారికి సీట్ల ప్రత్యేకింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.10-ఎ (7611-ఇ) (10-ఎ)

సర్వశ్రీ ఎ. ప్రభాకర రెడ్డి(అల్లూరు), కె. దయాకర రెడ్డి(అమరచింత), ఆర్.చెంగారెడ్డి (నగరి)- గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అండమానులో నివాసం ఉంటున్న తెలుగు ప్రజల కోసం ఇంజనీరింగు, వైద్య కోర్సులలో ప్రత్యేక కోటా క్రింద సీట్లను కేటాయించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఆ) అయితే, ఇంజనీరింగు, వైద్య కోర్సులలో రిజర్వు చేసే సీట్ల సంఖ్య ఎంత?
ఇ) ప్రభుత్వం అట్టి ప్రజల కోసం తీసుకోవాలని ఉద్దేశిస్తున్న ఇతర సౌకర్యాల వివరాలు ఏమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎస్.ఆంజనేయులు):**
అ ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. ప్రభాకర రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పడం సరి కాదు. మన రాష్ట్రం నుంచి ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి అండమాన్స్‌కు 60 వేల మంది వలస పోయి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వారి పరిస్థితి కూడా స్వయంగా చుశాము. మిడిల్ క్లాస్ కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. వారిని ఇతర రాష్ట్రాలతో పోల్చడం సరి కాదు. ఇతర రాష్ట్రాలలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజెస్ ఉన్నాయి. అక్కడకు వలస పోయిన వారు మంచి పరిస్థితిలో ఉన్నారు. మన రాష్ట్రం నుంచి వారికి మనం ఉద్యోగాలు ప్రొవైడ్ చేయవలసింది పోయి వారంతట వారు అక్కడకు పోయి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వారు కోరింది చాలా చిన్న కోరిక. కొన్ని ఇంజనీరింగు సీట్లు, మెడికల్ సీట్లు వారికి ఇవ్వమని కోరుతున్నారు. గత 10 సంవత్సరాల నుంచి మన రాష్ట్రం నుంచి ఎవరు అక్కడకు వెళ్లినా ఆప్యాయంగా ఎదురు వస్తున్నారు. ఆప్యాయంగా ఎసురు వచ్చి వారి బాధలు చెప్పుకుంటున్నారు. కాని వారి మీద ఎవరూ ఎలాంటి ఆలోచనా చేయడం లేదు. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్‌లో ఆలోచించి వీరికి కొన్ని సీట్లు కేటాయించాలని కోరుతున్నాను. దాని వల్ల ఇతర ప్రాంతాలలో ఉన్న వారికి కొద్దిగా సహాయం చేసిన వారం అవుతాము. గౌరవ మంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి:- మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు లేదు, ఉత్పన్నం కాదు అని చెప్పారు. అస్యూరెన్స్ కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర రెడ్డి గారు, మేము అంతా కలసి అండమాన్ నికోబార్ వెళ్లడం జరిగింది. మేమే కాదు చాలా మంది అక్కడకు వెళ్లి వస్తున్నారు. అక్కడకు వెళ్లినప్పుడు మన ఆంధ్రులు 60, 70 వేల మంది అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని అక్కడకు వెళ్లిన కమిటీల వారికి వారి బాధలు చెప్పుకోవడం వారు మళ్లీ హైదరాబాదు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారిని, స్పీకర్ గారిని కలిసి చెప్పుకోవడం జరుగుతున్నది. ఇతర రాష్ట్రాలలో ఇంజనీరింగ్ సీట్లు, ఎమ్‌బిబిఎస్ సీట్లు వెస్ట్ బెంగాల్, తమిళనాడు, కేరళలో ఉండే ప్రజానీకానికి ఆ ప్రభుత్వాలు ఒక్కో సీటును కేటాయించిందని చెప్పారు. కాని ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం చాలా బాధాకరమైన విషయం. ఇంతకు ముందు విజయభాస్కర రెడ్డి గారి ప్రభుత్వంలో కాని, పి.వి నరసింహా రావు గారి ప్రభుత్వంలో కాని వారికి సీట్లు కేటాయించి జీఓ కూడా ఇస్యూ చేశారని మాకు సమాచారం ఉంది. అది ఎంతవరకు వాస్తవం? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మలేషియా, సింగపూర్ వెళ్లినప్పుడు తెలుగు అసోసియేషన్స్ మీటింగులలో చెబుతుంటారు. తెలుగు ప్రాధాన్యత గురించి తెలుగును అభివృద్ధి చేయడం గురించి చెబుతుంటారు. అదే విధంగా మొన్న మలేషియాలో కూడా మొన్ననే మీటింగులకు వెళ్లి వచ్చారు. అందుకని అండమాన్‌లో ఉన్న ఆంధ్రులకు అన్యాయం చేయకుండా ముఖ్యమంత్రి గారు వారికి న్యాయం చేసే విధంగా వారికి సీట్లు కేటాయిస్తారా? ఈ సంవత్సరం అయినా ప్రభుత్వం సీట్లు కేటాయించడం జరుగుతుందా అని చెప్పి నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు:- గౌరవ సభ్యులు ప్రభాకర రెడ్డి గారు, చెంగా రెడ్డి గారు చెప్పినట్లు ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ సీట్లలో 85 శాతం లోకల్ క్యాండిడేట్స్, 15 శాతం అన్ రిజర్వ్డ్ గా పరిగణించడం జరుగుతోంది. దానిలో ఈ రాష్ట్రంలో లోకల్ క్యాండిడేట్స్ కూడా అర్హులు. ఇతర రాష్ట్రాల వారు కూడా అర్హులుగా ఉన్నారు. 15 శాతం లో వీరిని తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది కూడా మెరిట్ ప్రకారం దానిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. వారు ప్రత్యేకంగా అండమాన్, నికోబార్ లో ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ లేవు కాబట్టి అక్కడి వారి కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్ చేయాలంటున్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను మనం ఓవర్‌లుక్ చేయడం అవుతుంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు కాంట్రవర్సీ లేకుండా ఉంటే ఇటువంటి విషయాలను పరిశీలన చేయడం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి:- ఇంతకు ముందు ప్రభుత్వాలు జీఓ ఇస్యూ చేసిన మాట వాస్తవమేనా? అది చెప్పమనండి.
ఉ.10.00

జీవో యిస్యూ చేసిన మాట వాస్తవమా?

శ్రీ యన్. ఆంజనేయులు: గతంలో కేంద్రప్రభుత్వం వారు నార్త్ ఈస్టర్న్ స్టేట్స్, ఇతర స్టేట్స్ నుండి, అంటే విద్యాసంస్థలు లేని ప్రాంతాల నుండి, హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా కొంతమందిని ఈవిధంగా తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆ రకంగా కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చిన వారిని మాత్రమే తీసుకోవడం జరిగింది.

## ప్రయివేట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో పనిచేస్తున్న అధ్యాపకులకు క్రమం తప్పకుండా జీతాల చెల్లింపు

స్వల్ప వ్యవధి ప్ర నం . 10-బి (7610 - ఇ)

సర్వశ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి, పి. శంకరరావు, కె.ఆర్. సురేష్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు(నరసన్నపేట), బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, తమ జీతాలను రెగ్యులర్‌గా పొందడంలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) 2002లో 5వ చట్టం ప్రకారం పింఛను లెక్కింపు నిమిత్తం ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకం కోసం అన్ ఎయిడెడ్ సర్వీసు ఇంక్రిమెంట్ల చెల్లింపును ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంటుందా?

**శ్రీ యస్. యం .డి. ఫారూఖ్:**

అ) లేదండీ.

ఆ) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, విద్యకు అత్యధిక ప్రాధాన్యత యివ్వవలసిన విషయాన్ని ప్రభుత్వం కూడా గుర్తించినట్లు నేను భావిస్తున్నాను. ఇందులో బేదాభిప్రాయానికి తావు లేదు. రాష్ట్రంలో మొత్తం 206 ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ వున్నాయి. అందులో 6000 మంది దాకా స్టాఫ్ పని చేస్తున్నారు. స్టాఫ్‌ను రెగ్యులరైజ్ చేయడం, వాళ్ల వర్కింగ్ కండిషన్స్‌ను మెరుగుపర్చడం, వారికి ఇంక్రిమెంట్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్స్, పెన్షన్ స్కీమ్స్ అమలుచేయడం , వీటన్నింటికోసం 2002 లో యాక్ట్ ఫైవ్ ఎనాక్ట్ చేయడం జరిగింది. ప్రైమరీ, హైస్కూల్ లెవెల్‌లో అది యింప్లిమెంట్ అవుతోంది. దురదృష్టవశాత్తు జూనియర్ కాలేజెస్‌లో యింప్లిమెంట్ కావడంలేదు. వీరికి ఎయిడ్ యివ్వవలసిన అవసరం వుంది. వీరికి జీతాలు సక్రమంగా ప్రతి నెలా రావడం లేదు. ప్రతి నెల ఒకటో తారీకు రాగానే పాల బిల్, పేపర్ బిల్, కరెంట్ బిల్, వెచ్చాలు ఈ రకంగా ప్రతిదీ అవసరం అవుతుంది. కరెంట్ బిల్ కట్టకపోతే కరెంట్ డిస్‌కనెక్ట్ చేస్తారు. కానీ వీరికి మాత్రం ఏ నాలుగు నెలలకో, ఐదు నెలలకో, ఆరు నెలలకో ఒకసారి తప్ప జీతాలు యివ్వడంలేదు. బడ్జెట్ ప్రొవిజన్ సంవత్సరానికి సరిపడా ఒకేసారి యివ్వడంలేదు. వారిని డైలీ వేజెస్ పొందేవారికంటే అధ్వాన్నంగా ట్రీట్ చేస్తున్నారు. వీరిలో 2800 మందికి సర్వీస్ కండిషన్స్ బాగా లేవు. వీరిని రెగ్యులరైజ్ చేయడంలేదు. వీరికి జీతాలు సక్రమంగా యివ్వనందున వీరు ప్రశాంతంగా విద్యార్థులకు విద్యాబోధన చేయలేకపోతున్నారు.

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడగండి, స్పీచెస్ యిస్తే ఎలా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: కోర్ట్ జడ్జ్‌మెంట్ ప్రకారం, యాక్ట్ ప్రకారం కూడా వీరిని రెగ్యులరైజ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. నేను ప్రభుత్వాన్ని సూటిగా రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. స్కూల్ ఎడ్యు కేషన్ వారు యాక్ట్ ఫైవ్ ఆఫ్ 2002 యింప్లిమెంట్ చేస్తున్నారా, లేదా? నాకున్న సమాచారం ప్రకారం యింప్లిమెంట్ చేస్తున్నారు. కానీ జూనియర్ కళాశాలల్లో ఈ యాక్ట్ యింప్లిమెంట్ చేయడం లేదు. జీతాలు సరిగా యివ్వడం లేదు. వీరికి బడ్జెట్ ఎలకేషన్ కూడా సరిపడినంతగా లేదు. వీరి సర్వీస్ కండిషన్స్ మెరుగుపరచాలి. వీరు గత 13, 14 సంవత్సరాలుగా సర్వీస్‌లో వున్నా రెగ్యులరైజ్ చేయడం లేదు. వీరికి యింక్రిమెంట్స్ యివ్వడం లేదు. ఆటోమేటిక్ ప్రమోషన్స్ యివ్వడంలేదు. ఆ రకంగా యివ్వనట్లయితే అందుకుగల కారణాలు ఏమిటి? వారికి పెన్షన్ కూడా యివ్వడం లేదు. టీచర్స్‌కు గౌరవం యివ్వకుండా కేజువల్ లేబర్‌ను ట్రీ ట్ చేసిన విధంగా ట్రీట్ చేస్తున్నారు. సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, మొట్టమొదటి రోజే మేమడిగిన ప్రశ్నకు సత్యదూరమైన సమాధానాలు చెప్పడం ఏమీ బాగా లేదమ్మా. వీరికి సుమారు మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. జూనియర్ కాలేజెస్ మాత్రమే కాకుండా కంబైన్డ్ కాలేజెస్ కూడా వున్నాయి. సుమారు 6500 మంది దాకా లెక్చరర్స్ వున్నారు. వారు అప్పులు తీసుకొని జీవనం సాగిస్తూ సంవత్సరం పొడుగునా వడ్డీ కట్టే పరిస్థితి వుంది. స్వర్గీయ కరణం రామచంద్రరావు గారు యిదే హౌస్‌లో ప్రతి నెలా వారికి జీతాలు చెల్లిస్తామని చెప్పారు. కానీ అది యిప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఈ మూడు నెలల జీతాల కోసం బడ్జెట్ ఎందుకు కేటాయించలేదని తమ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా పెన్షన్‌కు సంబంధించి కోర్ట్ కేసులు, జడ్జ్‌మెంట్స్ వున్నాయి. పెన్షన్‌కు సంబంధించి ఏవిధమైన చర్యలు తీసుకుంటారని తమ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ యన్. యండి. ఫరూఖ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో జీతాలు యివ్వడం లేదనే విషయమై ప్రశ్నించడం జరిగింది. నవంబర్ వరకు వారికి జీతాలు యివ్వడం జరిగింది. డిసెంబర్, జనవరి నెలలలో జీతాలు యివ్వని మాట వాస్తవం . మార్చ్ లోపల కంప్లీట్‌గా యివ్వాలని అనుకుంటున్నాము. వారికి బడ్జెట్ ఎలకేషన్ తక్కువ. వారికి రావలసిన ఎరియర్స్ కూడా వున్నాయి. త్వరలో యిస్తామని హామీ యివ్వడం జరుగుతుంది అధ్యక్షా. అదే విధంగా హైకోర్ట్ జడ్జ్‌మెంట్ ప్రకారం వారికి ప్రాస్పెక్టివ్‌గా యివ్వవలసిన డబ్బు యివ్వడం కోసం రు. 45 కోట్లు కావాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారిని అడిగాము. తప్పకుండా యివ్వడం జరుగుతుంది. తప్పకుండా హైకోర్ట్ ఆర్డర్‌ను పాటించడం జరుగుతుంది. వారికి రావలసిన ఎరియర్స్ యివ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.నవంబర్ వరకు జీతాలు యివ్వడం జరిగింది. వారికి మార్చ్‌లో కంప్లీట్‌గా యివ్వడం జరుగుతుంది.

## సభా కార్యక్రమం

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా రూల్ నం . 140 క్రింద విద్యుచ్ఛక్తి శాఖామాత్యుని మీద ప్రివిలేజ్ మోషన్ యిచ్చాము. ఇది చాలా ముఖ్యమైన అంశం . ''విద్యుచ్ఛక్తి బకాయిలను బలవంతంగా వసూలు చేయము'' అని వారు హౌస్‌లో యిచ్చిన ఎస్యూరెన్స్‌ను వయొలేట్ చేశారు.

మేడమ్ స్పీకర్: నేను నోటీస్ రిసీవ్ చేసుకున్నాను. లెట్ మి ఎగ్జామిన్. ఇప్పుడు జీరో అవర్ .

## జీరో అవర్

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మేడమ్ స్పీకర్, ఇది ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారికి సంబంధించిన అంశం . ఈ రాష్ట్రంలో 4 లక్షలమంది దాకా ఆటోల ద్వారా జీవనం సాగిస్తున్న నిరుద్యోగ యువకులు వున్నారు. ఇటీవల ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం వల్ల వారు ఆందోళన చెందుతున్నారు. '' హైవేస్ మీద ఆటోలు తిరగనివ్వము. తిరగనిస్తే యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి '' అనే వాదన ప్రభుత్వం వినిపించిన తరువాత , ఈ ఆటోల వారు అన్ని జిల్లాలలోను ప్రభుత్వానికి తమ నిరసనను రకరకాలుగా వ్యక్తపరచారు. కలెక్టరేట్స్‌ను ముట్టడించడం, ప్రజా ప్రతినిధులను కలిసి తెలియజేయడం , ఈ రకంగా వివిధ పద్ధతుల ద్వారా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నారు .
ఉ.10.10

అసలు ఈ ఆటో రిక్షాలు ఎట్లా వచ్చాయో పరిశీలిస్తే, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోయిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం సి.ఎం ఇ.వై., పి. ఎం .ఆర్ .వై., ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎస్.సి . కార్పోరేషన్ , అట్లాగే ప్రయివేట్ ఫైనాన్స్ కార్పోరేషన్స్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువకులకు తమ కుటుంబాలను పోషించుకోవడానికి గాను సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఆటోల కొనుగోలుకు ఋణాలు మంజూరు చేసేందుకు ముందుకు వచ్చింది. దానితో ఆటోలు కొనుక్కొని అరకొర జీవితాలను గడుపుతున్నారు. ఒక్కొక్క కుటుంబాన్ని తీసుకొంటే, ఫైనాన్స్ సంస్థల నుండి తీసుకున్న ఋణాలతోనే కాకుండా తమకు ఉన్న కొద్దోగొప్పో భూమిని లేదా తమ వద్ద ఉన్న చిన్న చిన్న బంగారపు వస్తువులను అమ్ముకొని ఆటోలను కొనుక్కొనే పరిస్థితి ఈనాడు కనపడుతున్నది. అసలు ఆటోలను నడపడమే చాల కష్టంగా ఉంది. ఒకవైపు డీజల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఏ రోజు ఎంత పెరుగుతుందో తెలియకుండా ఉంది. అదే విధంగా ఆటో తాలూకు స్పేర్ పార్ట్స్, టైర్స్ ధరలు మరో వైపు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇంకొక వైపు ట్యాక్స్‌లు చెల్లించడానికి కూడ ఇబ్బంది పడుతూ అరకొర జీవితాలతో, కొద్దో గొప్పో మొత్తాలను సమకూర్చుకొని కుటుంబాలను పోషించుకొనే పరిస్థితి ఉంది. అటువంటి సందర్భంలో హై వే ల మీద ఆటోలను తిరగకుండా నిషేధించే ఉత్తర్వులను ప్రభుత్వం తీసుకొన్నట్లుగా తెలుస్తున్నది. నాలుగు లక్షల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులు ఈ రోజు ఆందోళన చెందుతున్నారు. ఇది ఏదో చిన్న విషయంగా ప్రభుత్వం భావించవద్దని కోరుతున్నాను. ఈనాడు నిరుద్యోగం బాగా తాండవిస్తున్న పరిస్థితుల్లో ఏదో కొంత ఉపాధి కల్గింది, దాని ద్వారా జీవితం గడుపుకొందాం అనుకొంటున్న తరుణంలో ఈ నిర్ణయం చాల ప్రమాదకరంగా ఉంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణం గురించి ప్రభుత్వం చెపుతున్నది ఏమిటంటే, హై వేల మీద ఆటోలు తిరగడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని. అది అంత సహేతుకమైన కారణం కాదని అనుకొంటున్నాను. ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమే. కాని కేవలం ఆటోల వల్లే ప్రమాదాలు జరగడం లేదు. లారీలు తిప్పడం వల్ల జరుగుతున్నాయి, ట్రైయిన్స్ తిప్పడం వల్ల జరుగుతున్నాయి, బస్సులను తిప్పడం వల్ల కూడ జరుగుతున్నాయి. వాటన్నింటిని మనం నిషేధించలేము కదా ! కాబట్టి దీనికి తగిన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఒకవైపున గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు పట్టణాలకు చేరడానికి ఆర్‌టిసి బస్సులు లేవు. ఆర్.టి.సి. సంస్థ సమృద్ధిగా బస్సులను వేసే ప్రయత్నానికి ప్రభుత్వం గండి కొడుతున్నట్లుగా సంస్థ యాజమాన్యం, కార్మికులు చెపుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు చేరుకోవడానికి ఈ ఆటోలనే ఆశ్రయించవలసి వస్తుంది. శ్రీకాకుళం నుండి నెల్లూరు జిల్లా వరకు తీసుకొంటే, ప్రతి జిల్లాలో కనీసం 170 నుండి 180 కి.మీ .ల వరకు హై వే ఉంటుంది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆటోలను తిప్పుకొని, జీవనం గడుపుకొనే అవకాశం పూర్తిగా పోతుంది. కాబట్టి దయచేసి ఈ నిర్ణయాన్ని పున: పరిశీలించాలని కోరుతున్నాను. ఎందుకంటే నిర్ణయాలు ఇంత నిరంకుశంగా ఉండకూడదు. గొర్రెలు ఆకలను తినేస్తున్నాయని చెప్పి గొర్రెలను చంపిమేయమనడం, పందుల వల్ల మెదడు వాపు వ్యాధి వస్తుంది కాబట్టి పందులను చంపివేయమనడం, ఆటోల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పి ఆటోలను నిషేధించడం ఎంతవరకు సమంజసం ? వెంటనే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. హరిబాబు : అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం ముగ్గురు మంత్రివర్యులకు సంబంధించినది. పట్టణాభివృద్ధి శాఖ, పరిశ్రమల శాఖ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాను.

ఈ రోజున విశాఖపట్టణం ప్రాంతం యొక్క అభివృద్ధి నిలిచిపోయే ప్రమాదం వచ్చింది. హైదరాబాద్ తరువాత రాష్ట్రంలో అత్యంత ప్రధాన పట్టణం విశాఖపట్టణం . అటువంటి నగరంలో మొట్టమొదటిసారిగా 55 సంవత్సరాల తరువాత రోజు మార్చి

రోజు మంచి నీటిని ఇచ్చే పరిస్థితిని చూస్తున్నాం . గతంలో హైదరాబాద్‌లో ఆ పరిస్థితి గురించి విన్నాం . కాని ఈ రోజున మేము దాని యొక్క బాధలేమిటో చవిచూస్తున్నాం . ఈ రోజున విశాఖ నగరానికి మంచి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్లు ఎండిపోయాయి. వర్షాలు పడలేదు. దీనికి ఎవరో కారణం అని అనడం లేదు. ప్రకృతి ఈవేళ మనకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ప్రకృతి మనకు సహకరించకపోతే, నీళ్లు లేకపోతే, వర్షాలు కురవకపోతే మీరు ఏ విధమైన చర్యలు తీసుకొంటారో తీసుకోండి అని హెచ్చరికను ప్రకృతి మనకు చేసినపుడు మనం స్పందించవలసిన అవసరం ఉంది. ఈ రోజు జిల్లాలో ఉన్న రిజర్వాయర్లో నీళ్లు లేక, పొలాలకు నీరు సరఫరా లేక, పంటలు పండక, రైతులు కడుపు మంటతో ఉన్నారు. నగరంలోని ప్రజలు దాహార్తితో మంచి నీళ్ల కోసం పేద మహిళలు పబ్లిక్ కొళాయిల దగ్గర బిందెడు నీళ్ల కోసం బారులు తీరి గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి ఏర్పడింది. అట్లాగే ఎంతో మంది తమ ప్రాణాలు అర్పించి సాధించుకొన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీటి సరఫరా లేక మూసివేసే ప్రమాద అంచున ఉంది. ఉత్తరాది ప్రాంతానికి ఈ రోజున నిరాఘాటంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేసే సింహాద్రి విద్యుత్ ప్రాజెక్టు కూడ నీళ్లు లేక మూత పడే ప్రమాదం ఉంది. ఈవేళ మనం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలనుకొంటున్నాం . విశాఖ నగరాన్ని ఫార్మా సిటీ చేయాలనుకొంటున్నాం, అదే విధంగా ఎపరెల్ పార్క్ పెట్టాలని, గంగవరం పోర్టును ఏర్పాటు చేయాలని తద్వారా విశాఖ నగరాన్ని పారిశ్రామిక రాజధానిగా, పర్యాటక రాజధానిగా, ఆర్థిక రాజధానిగా చేయాలనుకొంటున్న సందర్భంలో ఇవన్నీ జరగాలంటే, నీటి సమస్యను మనం పరిష్కారం చేయకపోతే సాధ్యం కాదు. దీనికి ఒకే ఒక పరిష్కారం ఉంది. మన రాష్ట్రానికి కేటాయించిన 780 టి. ఎం .సి. ల గోదావరి జలాలను మనం ఉపయోగించుకోలేకపోతున్నాం . వృధాగా పోతున్నది. దాదాపు వేయి టి.ఎం .సి.ల నీరు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. ఈ నీటిని కనుక మనం విశాఖ నగరానికి మళ్లించినట్లయితే, విశాఖపట్టణం మనం అనుకున్న విధంగా అభివృద్ధి చెందగలదు. కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగిన చర్యలను సీరియస్‌గా తీసుకొంటాం .

جناب سید سجاد- شہر حیدر آباد و سکندر آباد میں آج آٹو رکشا والے بند منا رہے ہیں- یہ سوال ہوم منسٹر صاحب سے تعلق رکھتا ہے- شہر حیدر آباد و سکندر آباد میں تقریباً ایک لاکھ آٹو چلانے والے ہیں' ان پر پولیس ظلم کر رہی ہے- پولیس ان آٹو والوں پر 200 سے 300 روپیے چالانات کر رہی ہے- یہ چالانات 2 مرتبہ 3 مرتبہ بھی کر رہے ہیں- یہ غریب لوگ فاقہ کشی میں مر رہے ہیں- فتح میدان میں ایک آٹو والا ایک الکٹریکسٹی پول پر چڑھ کر خودکشی کر رہا تھا - ان غریب لوگوں پر کوئی ہمدردی کا اظہار نہیں کیا جاتا پولیس والے ان غریب لوگوں پر 200 روپیے سے 300 روپیے چالانات کر رہے ہیں - جب پولیس والوں سے پوچھا گیا کہ آپ لوگ کیوں ایسے چالانات کر رہے ہیں اس پر جواب ملتا ہیکہ ہمیں روزآنہ traget دیا جاتا ہے اس کی تکمیل کرنا پڑتا ہے - ہر اے - سی -پی - ٹرافک آفس کے 200 سے 300 آٹو رکشے seiz کرکے رکھے ہوئے ہیں - یہ غریب آٹو رکشے والے جو بینک سے لون لئے ہیں بعض خانگی منی لینڈرس سے لون لئے ہیں وہ کس طرح سے اپنے اقساط ادا کرینگے- میں حکومت سے مطالبہ کرتا ہوں کے فوری یہ چالانات کرنا بند کریں-

شری ٹی- دیویندر گوڑ - میں ان کے سوال کو جو اٹھائے ہیں میں اس کو نوٹ کرلیا ہوں- اس مسئلہ کو حل کرینگے-

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా తెలియచేస్తున్న అంశం పశుగణాభివృద్ధి శాఖామాత్యులకు సంబంధించినది. ప్రత్యేకించి 50 లక్షల బడుగు జీవితాలకు సంబంధించినది. గొర్రెలకు సంబంధించి ఒకవైపు సరైన మేత లేక చనిపోతుంటే, మరోవైపు పశు వైద్యం వికటించి వందల సంఖ్యలో గొర్రెలు చనిపోతున్నాయి. కర్నూలు, ఆదిలాబాద్, కడప జిల్లాల్లో వేల సంఖ్యలో చనిపోతున్నాయి. ఇ.టి. వ్యాక్సిన్ మందు వికటించడం వల్ల వేలాది గొర్రెలు చనిపోతున్నాయి. దాని వైపు మంత్రిగారు చూడటం జరిగిందా? ఏ రకంగా ఇప్పటి వరకు కాంపెనిసేషన్ కాని మరొకటి గాని ఇచ్చినట్లుగా లేదు.

ఇంకొక విషయం అధ్యక్షా, నల్గొండ జిల్లాకు సంబంధించి, శాలి గౌరారం, కేతేపల్లి, నార్కెట్ పల్లి, కట్టంగూరు మండలాల్లో గొర్రెలకు వైద్యం లభించడం లేదు. దాని వల్ల వేలాది గొర్రెలు చనిపోయే ప్రమాదం ఉంది. మరో వైపు గ్రామాల్లో ఉండే తుమ్మ చెట్లను గొర్రెలకు మేతగా పెట్టే విధంగా ప్రభుత్వం జి.ఓ. జారీ చేసింది. అయితే దానిని అమలు చేయడానికి తమకు తగిన ఆదేశాలు లేవని జిల్లా కలెక్టర్లు అంటున్నారు. స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో ఉన్న సర్పంచ్‌లు గొర్రె కాపరులను అన్యాయం చేస్తున్నారు. గొర్రె తోక బెత్తడు అన్నట్లుగా గొర్రె కాపర్ల జీవితాలు కూడ అదే మాదిరిగా ఉన్నాయి ప్రభుత్వ విధానల వల్ల . దయచేసి వెంటనే మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :- అధ్యక్షా, వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. ఇమీడియెట్‌గా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ కలిదిండి రామచంద్రరాజు(ఉండి) :- అధ్యక్షా, ఈ సమస్య ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి సంబంధించింది. ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖా మంత్రి గారు, విద్యుత్ శాఖా మంత్రి గారు పరిశీలించి, గోదావరి కింద 5 లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీరివ్వడం జరిగింది. ఇరిగేషన్ శాఖామంత్రి గారు స్వయంగా పరిశీలించి ఎక్కడా రైతుకి ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చూడాలని అక్కడ పర్యవేక్షించారు. ఇప్పుడు పంట చిరుపొట్ట దశలో, ఈనే దశలో ఉంది. రైతులు పంట బాగా వస్తుందని అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టారు. రెండవ పంటలో ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా, ఇటు గోదావరి నుండి అటు సీలేరు నుండి నీరు కరెంటూ ఇచ్చి ఆదుకుని రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. చాలా మంది రైతులు ఎన్నో ఇబ్బందులు పడి, డిపార్టుమెంటుకు సహకరించి, చాలా జాగ్రత్తగా వచ్చిన నీటితో సరిపెట్టుకుంటున్నారు. కాని డెల్టాలో రెండవ పంట లేని చోట ఆ గ్రామాలను కరువు మండలాలుగా ప్రకటించి, ' పనికి ఆహార పథకం ' కింద వారికి పనులు కల్పించవలసిందిగా కోరుతున్నాను. రెండవ పంట పండితే మన రాష్ట్రంలో ఉన్న దుర్భిక్ష పరిస్థితులకు కొంత ఊరట కలిగే అవకాశం ఉంది కాబట్టి, ప్రత్యేకంగా ఇరిగేషన్ శాఖా మంత్రి గారిని దీనిని పర్యవేక్షించాలని, అలాగే విద్యుత్ శాఖామంత్రి గారిని ఏ రైతూ నష్టపోకుండా రెండవ పంటను కాపాడాలనీ కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. తదుపరి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి హైమవతి దేవి, శోభ(శృంగవరపుకోట)- అధ్యక్షా, నేనడిగేది హౌసింగ్ మినిస్టరు గారికి సంబంధించింది. విజయనగరం జిల్లాలో ఫైర్ యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయి. ఇటీవల ఒక్క పార్వతీపురం డివిజనులో ఒక గ్రామంలో ఒక ఇల్లు అంటుకుంటే మొత్తం ఊరంతా తగులబడిపోయింది. నిడగల్లు గ్రామంలో ఆ విధంగా 400 ఇళ్లు ఒకేసారి తగులబడిపోయాయి. జిల్లాలో ఎక్కువగా ఫైర్ యాక్సిడెంట్సు జరుగుతున్నందున ముఖ్యమంత్రి గారు 16 వ జన్మభూమిలో విజయనగరం వచ్చినపుడు ఐ.ఎ.వై. కింద 2 వేల ఇళ్లు ఎనౌన్సు చేశారు. అయితే రాయుడుపేటలో 1120 ఇళ్లు

కాలిపోయినపుడు, ఎక్కువగా 400 నుంచి 500 ఇళ్ల వరకూ కోల్పోయిన చోటకు ఎక్కువ డైవర్టు చేయడం జరుగుతోంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు ఎనౌన్సు చేసిన ఇళ్లు త్వరగా వచ్చే విధంగా మంత్రి గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- అధ్యక్షా, హౌసింగ్ మినిస్టరు గారు హౌసులో లేరు. గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారు తగు చర్యలు తీసుకుంటారు.

## అర్జీల సమర్పణ

శ్రీ ఆర్. శ్రీనివాస్ :- అధ్యక్షా, మా జిల్లాలో చెరువులకు సంబంధించిన విషయం ఇది. నల్గొండ జిల్లా ప్రజలు ఈ పిటిషను పంపించారు.

(పిటిషనును గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు.)

## స్పెషల్ మెన్షన్

శ్రీ కె. పెద కొండారెడ్డి (మార్కాపూర్):- అధ్యక్షా, నర్సరావు పేట పార్లమెంటు సభ్యులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి గారు ఈ మధ్య గురజాల నియోజకవర్గం పర్యటించినపుడు హైవే మీద ల్యాండ్మైన్సు పెట్టారు కొందరు. పోలీసులు సకాలంలో కనుగొని, వాటిని తీసివేయడం వల్ల చాలా పెద్ద ప్రమాదం తప్పింది. జనార్దనరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పి.డబ్ల్యు.జి. పై బ్యాన్ పెట్టారు కాబట్టి వారి మీద ఇటువంటివి జరుగుతున్నాయి. కాబట్టి వారికి సెక్యూరిటీ ఎరేంజ్మెంట్సును పెంచి, వారికి బులెట్ప్రూఫ్ కారును సమకూర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు ప్రస్తావించిన చోట కొంత ప్రాబ్లమేటిక్‌గా ఉన్నది. సెక్యూరిటీ రెవ్యూ ఉంటుంది. ఆ కమిటీకి రెఫర్ చేస్తాను. తగు చర్య తీసుకుంటాము. వారు బులెట్ ప్రూఫ్ కారు అడిగేరు. దాని మీద కూడా తప్పనిసరిగా యాక్షను తీసుకుంటాము.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంబం):- అధ్యక్షా, వారు మాజీ ముఖ్యమంత్రి. మాజీ ముఖ్యమంత్రులకు సెక్యూరిటీ పెంచడం జరిగింది. వారికి బులెట్ ప్రూఫ్ కార్లు ఇస్తున్నారు. వారు కమిటీకి పంపిస్తామంటున్నారు. వారు టార్గెట్‌లో ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా బులెట్ ప్రూఫ్ కారును ఇస్తామని ప్రకటించాలి. మాజీ ముఖ్యమంత్రి కాబట్టి వారికి సెక్యూరిటీని పెంచాలని కోరుతున్నాను.

SRI T. DEVENDER GOWD :- We are also concerned about it. వారు మాజీ ముఖ్యమంత్రి. తప్పనిసరిగా మేము చేస్తాము. ఇప్పటికిప్పుడే అని కాకుండా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎస్. రఘురామిరెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో కొండ్రెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన బాలిరెడ్డి, బాలులను నిన్న దారుణంగా హత్య చేశారు. ఈ రకంగా పులివెందులలో హత్యలను చూస్తే సెంచరీ దాటింది. మరి ఈ రకంగా జరుగుతూ పోతే ముద్దాయిలు అయినవారికి, జడ్‌పిటిసి, ఎంపిపిలకు హత్యలు

చేయడానికి  గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేశారా, లేక వారి ఆత్మరక్షణ కోసం ప్రొవైడ్ చేశారా అన్న అనుమానం కలుగుతోంది.  ఈ రకమైన హత్యలకు కారకులు ఎవరు?  ఎందుకివి జరుగుతున్నాయి?

శ్రీ  టి. దేవేందర్‌గౌడ్ :-  గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన ఇన్సిడెంట్ జరిగింది అధ్యక్షా.  ఇందులో ఇన్‌వాల్వు అయిన వారి మీద పోలీసులు ఫర్మ్ యాక్షను తీసుకోవడం జరుగుతుంది.  చట్ట ప్రకారం కేసులు పెట్టడం జరుగుతుంది.  గన్‌మెన్ గురించి ప్రస్తావించారు.  ఒకసారి రెవ్యూ చేస్తాము.

## ప్రకటన

## 1.  ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the following Members will be on the Panel of Speakers for the X Session of the XI Assembly :

1) Sri M.V. Krishna Rao
2) Smt. B. Shobha Nagi Reddy
3) Sri K. Jayaram
4) Sri R. Prakash Reddy
5) Sri D.S. Redya Naik
6) Sri K. Haribabu

## 2. గవర్నరుగారి ప్రసంగపు ప్రతిని సభా సమక్షంలో ఉంచుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that on 17th February, 2003 His Excellency Governor was pleased to address the Members of this House. A true copy of the Governor's Address is laid on the table of the House.(Annexure)

(Interruptions)

ఉ. 10 .30

క్లుప్తంగా చెప్పారు .  డీటెయిల్డ్ డిస్కషన్ చేయాలంటే కాదు .  హోంమినిస్టరుగారు సమాధానం చెప్పారు  This is a Special Mention.  You come in another form.  I will allow it to discuss.

( ఇంటరప్షన్స్ )

మీరు ఇంకొక ఫాంలో రండి  . రేపు 304 క్రింద ఎడ్మిట్ చేస్తాను .

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు)ః న్యాయ విచారణకు పెట్టండి .

( ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్ ః కూర్చోండి. Definitely I will admit it if you want to discuss it thoroughly. కూర్చోండి .  రేపు 304 కు ఇస్తే  ఎలౌచేస్తాను .  మీకు కూడా అవకాశం ఇస్తాను వరదరాజులు రెడ్డిగారూ, కూర్చోండి .

## సంతాప  ప్రతిపాదనలు

## కొంత మంది మాజీ శాసన సభ్యుల మృతిపట్ల

**మేడమ్ స్పీకర్ః-**

1 .  '' ఆంధ్రప్రదేశ  మాజీ శాసనసభా సభ్యులు శ్రీ అహ్మద్ హుస్సేన్‌గారి మృతి పట్ల  ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు  తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది .  ''

శ్రీ అహ్మద్ హుస్సేన్‌గారు 1967 లో జరిగిన సాధారణ ఎన్నికలలో హైదరాబాద్ జిల్లాలోని సీతారాంబాగ్ నియోజకవర్గము నుండి ఎన్నికయ్యారు .   వీరు ప్యానల్ స్పీకర్‌గా పనిచేశారు . కార్పొరేటర్‌గా కూడా పనిచేశారు .  వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు .   వీరు 2002, నవంబరు 29వ తేదీన  మరణించారు . వీరి వయస్సు 76 సంవత్సరాలు .

2  '' ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,  ఉమ్మడి మద్రాసు రాష్ట్ర  మాజీ శాసనసభా సభ్యులు  శ్రీ గారపాటి సత్యనారాయణగారి మృతి పట్ల   ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి  కుటుంబసభ్యులకు  తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ''

శ్రీ సత్యనారాయణ గారు 1952 లో  మద్రాసు రాష్ట్ర శాసనసభ్యునిగా  ఎన్నికయ్యారు .  వీరు ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమములలో  మరియు ఇతర ఉద్యమాల్లో పాల్గొని  జైలుశిక్ష అనుభవించారు .  వీరు రైతు  ఉద్యమ  ప్రముఖ నాయకునిగా, జమీందారీ వ్యతిరేక పోరాటయోధుడుగా విశేషకృషి చేశారు .  వీరు 2002, డిసెంబరు 13వ తేదీన మరణించారు . వీరి వయస్సు 91 సంవత్సరములు .

3 .  '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు  శ్రీ జి వి సుధాకర రావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులెనవారి కుటుంబసభ్యులకు తన  ప్రగాఢ సానుభూతిని  తెలియజేస్తున్నది . ''

శ్రీ  సుధాకర రావుగారు 1985 నుండి   1994 సం . వరకు ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా  ప్రాతినిధ్యం వహించారు .  వీరు మూడసార్లు  ఎమ్మెల్సీగా  ఎన్నికయ్యారు .  వీరు మాజీ ముఖ్యమంత్రులు సర్వ శ్రీ టి అంజయ్య, మర్రి చెన్నారెడ్డిగార్ల  మంత్రివర్గాల్లో వివిధ శాఖలను సమర్థవంతంగా  నిర్వహించారు .  ఆదిలాబాద్ జిల్లాలో సరస్వతీ కెనాల్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు  ఎంతో కృషి చేశారు .  వీరు రాష్ట్రంలో  వెనుకబడిన  ప్రాంతాల అభివృద్ధికి మరియు పేదప్రజల సంక్షేమం కోసం  ఎంతో కృషిచేశారు .  వీరు 2002, డిసెంబరు 30వ తేదీన  మరణించారు . వీరి వయస్సు 81 సంవత్సరాలు .

4.  ''  ఆంధ్రప్రదేశ్  మాజీ శాసనసభ్యులు  శ్రీ మల్‌రెడ్డి రఘుమా రెడ్డిగారి మృతిపట్ల ,  సభ తీవ్ర సంతాపాని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ  సానుభూతిని తెలియజేస్తున్నది . ''

శ్రీ రఘుమా రెడ్డిగారు 1989-94 సంవత్సరాలలో నల్గొండ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు నల్గొండ పార్లమెంటు సభ్యునిగా కూడా పనిచేశారు . వీరు తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ ఉప నాయకునిగా మరియు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు . శాసనసభలో చాలా చురుకుగా, ఆసక్తికరంగా పాల్గొనేవారు . వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు . వీరు 2002, డిసెంబరు, 31వ తేదీన మరణించారు . వీరి వయస్సు 56 సంవత్సరములు .

5 . " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ సుంకరి ఆళ్వార్‌దాస్‌గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . "

శ్రీ ఆళ్వార్‌దాసుగారు 1978-83 సం .లలో విశాఖపట్టణం - I నియోజకవర్గమునకు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు బ్రిటీషువారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడారు . ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నారు . విశాఖపట్టణం మునిసిపాలిటి కౌన్సిలర్‌గా , వైస్-ఛైర్మన్‌గా పనిచేశారు . వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు ప్రాథమిక అవసరాలను కల్పించుటలో తీవ్రకృషి చేశారు . వీరు 2003, జనవరి 20 వ తేదీన మరణించారు . వీరి వయస్సు 72 సంవత్సరములు .

6 . " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ ఎం ఆర్ అప్పారావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్రసంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . "

శ్రీ అప్పారావుగారు 1950 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు . 1957 నుండి 1978 వరకు కృష్ణాజిల్లా నూజివీడు నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ నీలం సంజీవ రెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గార్ల మంత్రివర్గంలో వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు . 1981 సం . లో రాజ్యసభకు ఎన్నికయ్యారు . ఆంధ్రా యూనవర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి, రాష్ట్రంలో వివిధచోట్ల పి . జి సెంటర్లను నెలకొల్పారు . వీరు ఆధ్వర్యంలోనే నాగార్జున యూనివర్సిటి ఏర్పాటయింది . 1966 లో నూజివీడులో ధర్మ అప్పారావు కళాశాను స్థాపించడంతో పాటు , 1984లో ఆర్థిక సమస్యల పరిశోధన సంస్థను, 1991లో డా . బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీసెంటరును ప్రారంభించారు . వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి, ప్రముఖదాతగా పేరొందారు . వీరు మంచి రచయిత . వీరు గుండెపోటుతో 2003, జనవరి 31వ తేదీన మరణించారు . వీరి వయస్సు 88 సంవత్సరములు .

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను .

మేడమ్ స్పీకర్:- టీ విరామం కొరకు సభను 10 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(టీ విరామం కొరకు సభ 10 నిమిషాలు వాయిదాపడింది)

(సభ ఉదయం గం.10.56 ని.లకు తిరిగి సమావేశమైనది)
(గౌ. ఉప సభాపతి  అధ్యక్ష స్థానంలో వున్నారు)

DY. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Regularisation of the un-authorised constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Ordinanced, 2003 (A.P. Ordinance No.1 of 2003), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Farmers Management Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.10 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.2 of 2003), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి (నల్లమడ)ః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం, సౌభాగ్యం కోసం, భవిష్య ప్రణాళికను రూపొందించుకొని, చిత్తశుద్ధితో, అంకిత భావంతో, అతి ప్రతిష్ఠాత్మకమైన, చారిత్రాత్మకమైన ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన, అమలు చేస్తున్న ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను యావత్ భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ కూడా అమలు చేయలేదని తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

ఇటీవలి కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతి బృహత్తరమైన సామాజిక కార్యక్రమం 'మధ్యాహ్న భోజన కార్యక్రమం'. రాష్ట్ర వ్యాప్తంగా వున్న గవర్నమెంట్, ఎయిడెడ్, లోకల్ స్కూల్స్ అన్నిటినీ కలుపుకుని, మొత్తం 70000 స్కూల్స్‌లో 1 నుంచి 7వ తరగతి వరకూ చదువుతున్న దాదాపు 75 లక్షల మంది పేద విద్యార్థుల కోసం జనవరి 2, 2003 నాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ ప్రభుత్వ లక్ష్యం ఏమిటంటే, పేద విద్యార్థులకు 300 క్యాలరీలు గల 8 నుంచి 12 గ్రాముల ప్రోటీన్లు వుండే వండిన ఆహారాన్ని ఇవ్వాలని, అదే విధంగా వారానికి ఒకసారి కోడిగ్రుడ్డు కాని, ఒక అరటి పండు కాని ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొదట ఒక్కొక్క పిల్లవాడికి రు.1.25 చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తరువాత గ్రౌండ్ లెవెల్‌లో జరిగిన కొన్ని సర్వేల వల్ల ఆహారం సరిగా సరిపోదనే ఉద్దేశ్యంతో ఏదైనా ఒక స్కూల్‌లో 50 కంటె తక్కువ మంది విద్యార్థులు వుంటే ఒక్కొక్కరికి రు.2/- ఇవ్వాలని, 50 కి 100 కి మధ్యలో విద్యార్థులు వుంటే రు.1.75 చొప్పున ఇవ్వాలని, 100 మంది కంటే ఎక్కువ వున్న చోట్ల ఒక్కొక్కరికి రు.1.50 చొప్పున ఇవ్వాలని ఒక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది.

అంతే కాకుండా ఉన్నత ప్రాథమిక విద్యా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 125 గ్రాముల అన్నం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రు.250 కోట్లు నగదు రూపంలోనూ, రు.250 కోట్లు బియ్యం రూపంలోనూ, మొత్తం రు.500 కోట్లను ఈ కార్యక్రమానికి వెచ్చిస్తోందని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమం విజయవంతం అవడం అనేది రెండు అంశాల మీద ఆధారపడి వుంది. ఒకటి నిర్వహణ. గతంలో ఈ కార్యక్రమపు నిర్వహణా బాధ్యతను టీచర్స్ తీసుకునేవారు. టీచర్లు అప్పుడు భోజన కార్యక్రమాలలో నిమగ్నమై వుండడం వల్ల బోధనా సామర్థ్యం తగ్గడం, తత్ఫలితంగా ఏకాగ్రత కుంటు పడుతోందనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఒక సముచితమైన, చాలా మంచి నిర్ణయాన్ని తీసుకున్నందుకు ఈ ప్రభుత్వాన్ని నేను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.

ఉ.11.00

సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు,స్వచ్ఛంద సంస్థలు, వీటికి వీలు లేని పరిస్థితుల్లో స్కూల్ కమిటీలు వీటి నిర్వహణ బాధ్యతను తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల్లో ఈ కార్యక్రమం నిర్వహణ నిమిత్తం నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్ అయిన ' నంది ఫౌండేషన్' కి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఇది మంచి నిర్ణయమని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా, విజయవంతంగా, అతి సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ప్రతి స్థాయిలో స్కూల్ కమిటిని, పంచాయితీ కమిటిని, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేకమైన కమిటిని ఏర్పాటు చేసి కార్యక్రమం పై పర్యవేక్షణను అత్యంత సమర్థవంతంగా చేస్తోందని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా రెవ్యూచేసే అధికారాన్ని ప్రజాప్రతినిధులందరికి ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ఉండడం వల్ల కార్యక్రమం పూర్తిగా విజయవంతం ఔతోందని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి. గతంలో ఏ

ప్రభుత్వం చేయని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యములో రికార్డు స్థాయిలో ఒక లక్షా 30 వేల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగింది. అందులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీలు విరివిగా ఉన్నాయి. అందువల్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వంట చేయడానికి మంచి సౌకర్యాలు ఉన్నాయి. అవి లేని చోట్ల ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వంట గదులను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొంటోంది. స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వంట సామాను, క్యాష్ ఇవ్వడం జరుగుతోంది. ఇది చాలా మంచి పరిణామం. వంటయొక్క నాణ్యతను, క్వాలిటి ఆఫ్ కుకింగ్‌ని పెంచి కిచెన్‌ని నీట్‌గా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఎల్.పి.జి గ్యాస్‌తో వంట చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్టీల్, అల్యూమినియం వంట సామాగ్రితో వంట చేయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. పరిశుభ్రమైన నీటిని, వీలైతే ట్రాన్స్‌పోర్ట్ చేసైనా ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. టీచర్లు విద్యార్థుల హాజరుని చూడడమే కాకుండా, ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ పెట్టడం వల్ల నాణ్యమైన ఆహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. మధ్యాహ్న భోజన పథకం ఎన్నో విధాలుగా సామాజికంగా ఉపయోగపడే అవకాశం ఉంది. అర్థాంతరంగా పిల్లవాడు చదువునిలిపేసినప్పుడు, పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి, డ్రాప్ అవుట్స్ తగ్గించడానికి, సంపూర్ణ అక్షరాశ్యతను పెంచడానికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమం విషయమై కొన్ని ఆలోచనలు చేయాల్సి ఉందని తెలియజేస్తున్నాను. చాలా మంది దాతలు, స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి, వంట గదుల నిర్మాణం, వంట సామానుని దానం చేసే విధంగా వారిని ప్రోత్సహించాలి. వారిని కూడా మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. దాతల పేర్లను బోర్డుల్లో పెట్టడం వల్ల, వారికి పబ్లిసిటీ కల్పించడం వల్ల వారు మరింత ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. తద్వారా ఈ పథకాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. అలాగే ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థల వారికి, ఫ్యాక్టరీ యాజమాన్యాలకు, దాతలకు ఇన్‌కం ట్యాక్స్ ఎగ్జంషన్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అందిస్తే, దాతలు మరింత ముందుకు వచ్చి తోడ్పడడానికి అవకాశం ఉంటుంది. కార్యక్రమం కూడా విజయవంతమౌతుందని తెలియజేస్తున్నాను. చాలా మంది బర్త్ డే లను, పిల్లల పెళ్లిళ్లను ఎంతో ఆడంబరంగా జరుపుకొంటున్నారు. అటువంటి వారి నుండి వారు పెట్టే ఖర్చులో పది శాతమో, 5 శాతమో లేక ఒక శాతం సొమ్మునైనా పాఠశాలల్లోని పిల్లలకు ఖర్చుచేయండని విజ్ఞప్తి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. దీని వల్ల పేద పిల్లలు శారీరకంగా, మానసికంగా పెరగడానికి అవకాశం ఉంటుంది.

ఎస్.సి., ఎస్.టి., మైనారిటి, బి.సి. తదితర వర్ణాల వారందరూ ఒకే చోట కూర్చొని చదువుకొని, ఒకేచోట సహబంతి భోజనం చేయడం వల్ల వారిలో ఒకరెక్కువ, ఒకరు తక్కువ అన్న భేధము పోయి అందరూ కలసిమెలసి ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇదే ఈ కార్యక్రమం యొక్క మంచి ఉద్దేశ్యమని తెలియజేస్తున్నాను. 70వేల స్వయం సహాయక గ్రూపులకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని తెలియజేస్తున్నాను.

ఈ పథకం ప్రారంభించిన తొలి రోజుల్లో కొన్ని లోపాలు కనిపించిన మాట వాస్తవమే. ఈ లోపాలను గోరంతలు కొండంతలుగా చేసి ఈ కార్యక్రమాన్ని విమర్శించడం మంచి పద్ధతి కాదు. గతంలో ప్రతిపక్షాలు జన్మభూమి, పనికి ఆహార పథకం, నీరు మీరు వంటి కార్యక్రమాలను కూడా విమర్శించాయి. ప్రతిపక్షంలో ఉండి అన్ని కార్యక్రమాలను విమర్శించాలన్న ధ్యేయం పెట్టుకోవడం సమంజసం కాదు. ఈ పథకం విజయవంతమైతే ఎక్కడ పార్టీకి మంచి పేరు వస్తుందోనన్న ఉద్దేశ్యంతో వారు చెడు చేయడం సరైన పద్ధతి కాదు. ఈపథకం 70 వేల మంది పిల్లలకు, విద్యార్థులకు సంబంధించింది కాబట్టి అందరూ అదరాభిమానాలను చూపించాలి. ఈ కార్యక్రమం చిన్న పిల్లలకు సంబంధించింది. సున్నితమైన అంశాలు ఉంటాయి. విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ఏమైనా ఇబ్బంది వచ్చిన వెంటనే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. కాబట్టి, ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారించాలి. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లే విధంగా అప్రమత్తంగా ఉండేట్లు ఆదేశించాలి. ఆహారం యొక్క క్వాలిటీ విషయమై ఎక్కువగా తనిఖీలు చేయాలని కోరుతున్నాను. అక్కడ ఉన్న టీచర్లు కూడా ఇదే భోజనాన్ని చేసినట్లయితే క్వాలిటీ పెరగడానికి అవకాశం ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఒక సందర్భంలో

మాట్లాడుతూ, ' ఏ కార్యక్రమమైనా ప్రజల సహకారం, సానుభూతి, సహాయం లేకపోతే విజయవంతం కాదు' అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మూకుమ్మడిగా మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా పాల్గొని కార్యక్రమానికి తోడ్పడాలని కోరుతున్నాను.

• శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు డీటేల్డ్‌గా నోట్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాశ్యత సాధించడానికి, పాఠశాలల్లో విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్‌ని పెంచడానికి, డ్రాప్ అవుట్‌లను తగ్గించడానికి, పిల్లల్లో పౌష్టికాహార లోపం ఏర్పడుతోందన్న అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలో సుమారు 75 లక్షల విద్యార్థులకు విస్తరించడానికి గాను ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్న విషయం ఈ సభ కి, మీకం దరకు తెలిసిందే. గతంలో ఈ కార్యక్రమంలో ఏర్పడిన ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నేడు నిర్వహించాలని నిర్ణయించి అమలు చేయడం జరుగుతోంది. గతంలో ఈ స్కీమ్‌ని ప్రభుత్వ స్కీమ్‌గా, టీచర్స్‌పై రెస్పాన్సిబిలిటి పెట్టి ఇవ్వడం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. నేడు టీచర్స్‌ని కేవలం అటెండెన్స్‌ని మానిటరింగ్ చేయడానికి, క్వాలిటి పర్యవేక్షణకు మాత్రమే పెట్టి మిగతా కార్యక్రమాలన్ని స్థానికంగా ఉన్న యింప్లిమెంటేషన్ ఏజన్సీలకు ఇవ్వడం జరుగుతోంది. దీని ద్వారా ఈ కార్యక్రమం అంతా డీసెంట్రలైజై, ఎవరైతే బెనిఫిషరీలు ఉన్నారో వారి తాలుకా పేరంట్స్‌ని, 'డ్వాక్రా ' మహిళలకు అందరికి విస్తరించి ఈ కార్యక్రమం చేయాలని నిర్ణయించి చేయడం జరిగింది. ఇప్పటికే సత్‌ఫలితాలు వస్తున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు మొదట్లో యింప్లిమెంటేషన్ చేసేప్పుడు 'టీతింగ్ ట్రబుల్స్' వచ్చాయి. ఇప్పుడు స్టెబిలైజ్ అయ్యాయి. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం చక్కగా అమలౌతోంది. మొదట్లో వంద గ్రాములు రైస్‌ని ఒక్కొకరికి ఇవ్వాలని అనుకొన్నాము. దానిని ప్రయిమరి స్థాయిలో 120 గ్రాములు, అప్పర్ ప్రయిమరీ స్థాయిలో 125 గ్రాములు ఇవ్వడం వల్ల పూర్తిగా సరిపోయింది. మొదట్లో రూ.1.25 పైసలు ఈ కార్యక్రమానికి ఇవ్వాలని అనుకొన్నప్పడు, ట్రైయల్ రన్స్‌లో, జిల్లాల నుండి వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకొని దాన్ని రూ.1.50 పైసలు, ఆపై రూ.1.75పైసలు, సంఖ్య 50 కంటే తక్కువ ఉంటే రూ.2.00ల వరకు పెంచడం వల్ల ఈ ప్రోగ్రామ్ సక్రమంగా చేసి, యింప్లిమెంటేషన్ ఏజన్సీలకు సరైన విధానంగా అందుతోంది. అంతేకాకుండా, ఈకార్యక్రమాన్ని మధ్యాహ్న సమయానికే హైజినిక్‌గా అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా వంట చేయడానికి గాను గ్యాస్‌తో కుక్ చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది.
ఉ.11.10

ఇప్పటికి దాదాపు 55 శాతం మందికి పైన గ్యాస్‌తో వంట చేయడం జరుగుతున్నది . అలాగే వ్యక్తి గతంగా దీపం పథకం కింద వచ్చినటువంటి మహిళలు హైజినిక్ వంటలు చేస్తున్నారు. మిగతా అన్ని స్కూల్స్‌లో గ్యాస్‌తో వంట చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నాము. తొందరలోనే రాష్ట్రం అంతటా ఈ మిడ్ డే మీల్స్ నిమిత్తం హైజినిక్ వంట చేయడానికి తగు చర్యలు తీసుకుంటాము. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నచోట్ల రసోయీ ఘర్ లాంటివి చేయడానికి హెచ్.పి.సి ద్వారా, వారి సహకారంతో, వారిని భాగస్వాములను చేస్తున్నాము.

ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో వంట హైజినిక్‌గా వుండాలన్న ఉద్దేశ్యంతో ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, వంట ఎలా వుండాలి, ఎలా వుండకూడదు , ఏ విధంగా సర్వ్ చేయాలి అన్న డీటేల్స్ , సూచనలు వారికి ఇవ్వడం జరిగింది. అందుకోసం 90 శాతం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతోబాటు, ఆయా ఏజెన్సీలకు సపోర్ట్ చేయడం జరిగింది . మొదట్లో వంట పాత్రలు సేకరించడం ఏజెన్సీల బాధ్యత అని చెప్పినప్పటికీ ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని సాధ్యమైనంతవరకు ఈ మధ్యాహ్న భోజన పథకం అనే కార్యక్రమాన్ని ప్రజా కార్యక్రమంగా చేసాము. ఏజెన్సీలు డొనేషన్స్ ద్వారా వంట పాత్రలను ఇవ్వడం అనే సహాయం చేస్తున్నారు. కాబట్టి పంచాయతీలు దానిని ప్రోత్సహించాలి. కింది స్థాయి నుంచి

• An asterisk before the name indicates confirmation by the Member.

సపోర్ట్ లేనట్లైతే పంచాయితీలను వంట పాత్రలు కొని ఇవ్వవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆ విధంగా చేయడం మూలంగా అన్ని ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు వంటపాత్రలు లభ్యమవుతున్నాయి. ప్రత్యేకంగా అందుకుగాను అవసరమైన చర్యలు తీసుకోవడంలోను, కార్యక్రమ నిర్వహణలోను తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి మేము చెప్పడం జరిగింది. ఒక ప్రక్క ఆ విధంగా చెబుతూ వారికి కావలసిన బియ్యం, పప్పు దినుసులు గృహ మిత్ర పథకం ద్వారా అందుబాటులోకి తీసుకు వస్తున్నాము. నూనెలు బయట మార్కెటు నుంచి తీసుకు వచ్చినట్లైతే కల్తీ జరిగే అవకాశం వుంటుందని యోచించి వారికి సీల్ చేయబడిన ఆయిల్‌ను ఇప్పిస్తున్నాము. సాధ్యమైతే ఇవన్నీ కూడా వారికి గృహ మిత్ర ద్వారా అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమాన్ని స్ట్రెంగ్దెన్ చేయడం జరుగుతోంది. కొన్ని పట్టణాలలో ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఎన్.జి.ఓలకు , హైదరాబాద్ వంటి చోట్ల ''నాంది''లాంటి సంస్థలకు ఇవ్వడం జరిగింది. ఎవరైతే ఇలాంటి కార్యక్రమానికి సహకరించాలని ముందుకు వస్తారో వారిని ప్రోత్సహించడం కొరకు, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేస్తున్నాము. ఆ విధంగా కార్యక్రమాన్ని స్టెబిలైజ్ చేయడం కొరకు, వారిని ఇన్వాల్వ్ చేయడానికై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. సెంట్రలైజ్డ్ కుకింగ్ కార్యక్రమం అన్నది హైదరాబాదులో చేయడం జరుగుతున్నది. అందుకుగాను 11 వ తేదీ నుంచి ట్రయల్స్ నడుస్తున్నాయి. ఐతే 20 వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో ఈ పథకాన్ని హైదరాబాద్‌లో ఉన్న దాదాపు రెండు లక్షల మంది పిల్లలకు అందించడానికి ప్రయత్నం చేయబోతున్నాము. రాష్ట్రంలో అన్ని విధాలుగా దీనికి మంచి స్పందన వచ్చింది. గతంలో ఈ కార్యక్రమం అమలులో కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈసారి మేము చక్కగా మానిటరింగ్ చేయడం జరిగింది. ఇందుకుగాను రెవెన్యూ అధికారుల ద్వారా ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి రెవ్యూ చేసేలా డిజైన్ చేయడం జరిగింది. ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలకు గ్రామాలలో మధ్యాహ్న భోజన సమితి పెట్టి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో , స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులతో, ఎమ్‌పిటిసిలు, విలేజ్‌లలో స్కూల్ హెడ్ మాస్టర్స్‌ను మానిటరింగ్ కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ మీద మండలాల లెవెల్‌లో నాన్ అఫిషియల్‌గా మండలప్రెసిడెంట్‌ను గానీ, ప్రజా ప్రతినిధిని గానీ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే జిల్లాలో రాష్ట్రంలోని హైలెవల్ కమిటీని ఏర్పాటు చేశాము. అలాగే పరిషత్‌లుగానీ ఇతరులు ఎవరు గానీ ఈ మిడ్ డే మీల్స్‌ను ఎజెండాలో ముందుగా తీసుకుని స్థానిక సంస్థలను రెవ్యూ చేయవలసిందిగా కోరుతున్నాము.

అదే విధంగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఎక్కువ పని జరుగుతున్నది కాబట్టి జాయింట్ కలెక్టర్, ఆర్‌డి ఓ, ఎమ్ఆర్ఓ , విలేజ్ అసిస్టెంట్, విలేజ్ సెక్రటరీలను భాగస్వాములను చేసి పారలల్‌గా మానిటర్ చేస్తున్నాము. వారికిచ్చే పేమెంట్‌ను కూడా స్ట్రీమ్ లైన్ చేసి , అవసరమైన పదార్థాలన్నీ డైరెక్ట్‌గా ఇంప్లిమెంటింగ్ ఏజన్సీలకు అందేలా కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగింది. ఇది ప్రజల కార్యక్రమం కాబట్టి మనందరి సహాయ సహకారాలతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు సాగాలని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో కరువు పరిస్థితులు విలయతాండవం చేస్తున్నాయి. ఈ పథకం ద్వారా విద్యా రంగంలో సపోర్ట్ వస్తుంది. కనుక దీనిని మన స్వంత కార్యక్రమంగా భావించి మరింత ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాను. వేలాది మంది ఇప్పటికే దీనిని ప్రోత్సహిస్తున్నారు. డొనేషన్స్ ఇస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఇంకా విస్తృత ప్రచారం చేయాలి. సమాజాన్ని కూడా దీనిలో భాగస్వామిని చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలి. అందరికీ ఉపయోగపడేలా ముందుకు తీసుకుపోవాలి. కాబట్టి వారి యొక్క విలువైన సలహాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :– అధ్యక్షా, ఇది మంచి కార్యక్రమం . గతంలో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని మొదలు పెట్టారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఎందుకయ్యా, అల్లరి చేస్తారు? మీ మంత్రి గారిని డిస్టైర్ చేయడం కాకపోతే....ఎందుకయ్యా ఇలా చేస్తారు? కోట్ల విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విద్యా శాఖ మంత్రిగా వున్నప్పుడు 1982 సంవత్సరంలో ఈ పథకాన్ని ఈ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది. దురదృష్టం ఏమంటే మధ్యలోనే అది డిస్కంటిన్యూ అయింది. లేనట్లైతే ఈ రోజు అక్షరాస్యత చాలా హెచ్చు శాతం ఉండేది. ఏమైనా, మేము చాలా సంతోషిస్తున్నాము. ఎందుకంటే సంవత్సరం క్రితమే సుప్రీం కోర్టు ఈ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు దీనిని వర్తింప చేయవలసిందిగా ఒక డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. దానిని మీరు ఇంప్లిమెంటేషన్‌లోకి తేవడం చాలా మంచి పరిణామం . ఆలస్యం కావడానికి కొన్ని కారణాలు చెప్పారు. ఏ లోపాలూ లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో ఆలశ్యం జరుగుతున్నది కానీ వేరే కాదని మీరు చెప్పారు. మీరు తీసుకునే ప్రికాషన్స్ మూలంగా ఎటువంటి ఇబ్బందులు ఉండవని మేము ఆశించాము. దురదృష్టం కొద్దీ కొన్ని అపశృతులు దొర్లాయి. ఏ స్కీము ప్రారంభించినా ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు తప్పని సరిగా ఉంటాయి. వాటిని ఎవరూ కాదనరు. కానీ ఈ ప్రభుత్వంలో పై స్థాయి వారు చేసిన కామెంట్స్‌ను నేను మీకు చెబుతాను.

' ఈ బియ్యం బర్రెలు కూడా తినవు ', మధ్యాహ్న భోజనం పై డెప్యూటీ స్పీకర్ , ఇది తమరు చెప్పారు.

'బాబు మెప్పు కోసం బియ్యం మార్పు ' ఎందుకంటే ఇది మీరు మాట్లాడిందే, ఇదేదో మేము మాట్లాడితే రాజకీయం అవుతుంది.

' చేతకాకపోతే చెప్పండి, అధికారులపై ముఖ్య మంత్రి ఆగ్రహం ' ,

' లాభం లేకపోతే అగ్గి వేయలేము ', 'మధ్యాహ్న భోజనం పై చేతులు ఎత్తి వేసిన మహిళా మండళ్లు '. ఇలా చాలా వున్నాయి. అన్నీ చదవలేను . ' పిల్లలకు చాలీ చాలని అన్నం ' , అధికారులపై బాబు ఆగ్రహం .

అధ్యక్షా, నేను మంత్రి గారికి చెప్పేది వీటిని సవరించండి చాలు అని మాత్రమే. ఇది మేము చెప్పింది కాదు. హైలెవెల్ లో వున్న వాళ్లు చెప్పినది. వారు చెప్పిన మాటలే. ఈ సందర్భంగా మంత్రి గారిని అడిగేది, మీరు ఆలస్యంగా అయినా ఆరంభించారు. నిజంగా అందుకు మీకు మా ధన్యవాదాలు . కాకపోతే 75 లక్షల మంది పిల్లలకు ఈ పథకం అందుతోంది అనుకున్నారా? మీరు ఎన్‌రోల్‌మెంట్ లెవెల్ పెంచాలి. రిటెన్షన్ మెయిన్‌టైన్ చేయాలన్నది చాలా మంచిది. కానీ ఈ రోజుకు కూడా 57 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ఈ పథకాన్ని స్వీకరిస్తున్నారు. విద్యార్థులు అంత మందే ఉన్నారా? మీరు ఈ పథకం మొదలు పెట్టిన తర్వాత స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగిందా? ఆ విషయం చెప్పవలసిందిగా అడుగుతున్నాను. పెరగలేదు కదా? అందుకు కారణం ఏమిటి? దయచేసి మంత్రి గారు దానికి సమాధానం చెప్పాలి.

ఉ.11.20

ఈ రాష్ట్రంలో 75 లక్షల మంది పిల్లలు బడికి వెళ్లవలసిన వారు ఉన్నారు. ఈ 75 లక్షల మంది పిల్లలు బడికి రావడానికి ఏమి ఎఫర్ట్స్ తీసుకున్నారు? ఎందుకు రాలేకపోతున్నారు. ఇంతవరకు రాకపోతే ఎప్పటి లోపల వాళ్లు వచ్చేటట్లు చేస్తారు? ప్రతి పిల్ల వానికి రెండు రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఇది చాలా తక్కువ. పాండిచేరీ లాంటి చిన్న రాష్ట్రంలో భోజనం తయారు చేయడానికి 4 రూపాయలు వరకు ఇస్తున్నారు. వాళ్లతో పోటిపడమని కాదు అది ఒకసారి క్రాస్ చెక్ చేసుకోండి, కాకపోతే మనం ఇచ్చేది చాలా తక్కువ. మేము స్కూల్సుకు వెళ్లినప్పుడు డ్వాక్రా గ్రూపులు వాళ్లు చేతులు ఎత్తివేస్తున్నారు. చాలా చోట్ల టీచర్సు వంట చేస్తున్నారు. కొన్ని చోట్ల పిల్లలు చేస్తున్నారు. పిల్లలు చేయడం తప్పు అనేది కాదు ఇంకా పిల్లలకు ఆ వయస్సు రాలేదు. ఇది మధ్యలోనే ఆగిపోకుండా చేయవలసిన అవసరం వుంది. దాని కోసం నేను మంత్రిగారిని కోరేది ఏమంటే ఈ ఎమౌంటును కొద్దిగా

పెంచవలసిన అవసరం వుంది. మహిళలు అయితే, మేము కూలి, నాలీ చేసుకొని జీవనం చేసేటటువంటి వాళ్లం మేము ఎన్ని రోజులు ఈ విధంగా వట్టిగా వంట చేయాలని అంటున్నారు. దాని గురించి ఆలోచన చేయాలి. ప్రభుత్వం పగడ్బందిగా అమలు చేయకపోతే 1982లో ప్రారంభించినటువంటి దానిని 1984లో ఏ విధంగా ఆపివేశారో ఆ ప్రమాదం వచ్చేటటువంటి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అది లేకుండా చూడండి. కొన్ని చోట్ల ఎస్.సి.లు వంట చేస్తూ వుంటారు, కొద్దిమంది పిల్లలు అసలు భోజనమే చేయకుండా ఉన్నారు. ఈ విధంగా కుల వివక్షత జరుగుతావుంది. అటువంటి వాటి దగ్గర ప్రభుత్వం సర్దుబాటు చేసిందా? ప్రభుత్వం 75 లక్షల మంది పిల్లలు ఉన్నారని అనుకున్నారు కేవలం 57 లక్షల మంది పిల్లలు రావడానికి ఇది కూడా ఒక కారణమా? దయచేసి మంత్రిగారు క్లారిఫై చేయండి as to how they are going to sort it out. అది ఒకటి మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. బియ్యం భారత ప్రభుత్వం దగ్గర నుంచి వస్తుంది. ఇప్పటి నుంచి ప్రభుత్వం క్వాలిటి బియ్యం అస్యూర్ చేయండి. వారానికి ఒకసారి ఎగ్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఒకసారి స్టేట్‌మెంటు ఇచ్చారు. కాని అది ఇంప్లిమెంటు కావడం లేదు. ఇష్టం వచ్చినట్లు కాకుండా వారానికి ఒకసారి రోజును ఫిక్సు చేయండి. ఫలానా రోజు ఇస్తామని ఫిక్సు చేయండి.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఇవ్వడం లేదని నేను అంటున్నాను కదా? మేము నియోజకవర్గంలో తిరుగుతున్నాము, ఈ రోజు ఇండియన్ యావరేజీ కన్‌జంప్షన్ ఆఫ్ మిల్క్ ఒక వ్యక్తికి రోజుకు 230 గ్రాములు, ఆంధ్రప్రదేశ్‌లో 174 గ్రాములు మాత్రమే మిల్క్ కన్‌జంప్షన్ వుంది. మాల్ న్యూట్రిషియన్ నుంచి బయటకు తీసుకురావలి, మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి. ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 11 లక్షల లీటర్లు డెయిరీ డెవలప్‌మెంటు వారు ప్రొక్యూర్ చేస్తున్నారు. వారు పాలు అమ్మలేక 30 శాతం పాలు పవుడర్ చేస్తున్నారు. ప్రభుత్వానికి 14 జిల్లాలో నూరు శాతం నెట్‌వర్కు వుంది, ఇంకా మిగిలిన జిల్లాలో పార్షియల్‌గా వుంది. రోజు సాంబారు అన్నం కాకుండా వారానికి 3,4 రోజులు పాలన్నం అన్నా లేకపోతే పెరుగున్నమన్నా ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది క్వాలిటి భోజనం ఇవ్వడానికి వీలౌతుంది. పాలు అమ్మడానికి ఇబ్బంది పడుతున్నారు. ఆ ఇబ్బందుల నుంచి బయటపడుతారు తద్వారా రైతుకు 10 పైసలు ధర ఎక్కువ ఇవ్వడానికి వీలువుంటుంది. ఇంకొక నాలుగు కుటుంబాలు గేదె పాలు, ఆవు పాలతోనే జీవనం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇది కూడా ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈపథకం విజయవంతం అవ్వాలి, ఎటువంటి అపస్ప్రుతులకు అవకాశం ఉండదు. మా సహకారం సంపూర్ణంగా వుంటుంది. ఈ బియ్యాన్ని బర్రెలు కూడా తినవని డెప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రిగారు కూడా అన్నారు. రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ మాది రాజకీయం అన్నారు, మేము చెబితే రాజకీయమా మాది, విమర్శలను సద్విమర్శలుగా తీసుకోండి, వారి మనస్సు ఆ విధంగా తయారు అయిపోయింది. ఈ స్కీమ్‌లో మధ్యలో చేతులు ఎత్తేచేశేరు. ఆ విధంగా కావద్దని మా రిక్వెస్టు, ఇది పిల్లలకు సంబంధించినది మనం ఏ సదుద్దేశ్యంతో అనుకున్నామో అది గడ్డన చేరేంతవరకు కొనసాగించండి. వారి పద్ధతి ఏ విధంగా వుంది అంటే ఈ తరాని వాడు కుక్కతోక పట్టుకొని నమ్మి పోతాడు. వారి స్కీమ్‌లు అన్నీ కూడా మధ్యలోనే ముంచుతురాని మా భయం . ఈ స్కీమ్‌ను గడ్డకు తీసుకొని వెళ్లండి, 75 లక్షల మంది విద్యార్థులని ఏదైతే అనుకున్నారో ఆ లక్ష్యాలను చేరుకోడానికి ప్రభుత్వం కమిట్‌మెంటు తో చేయండి . దానికి మా సంపూర్ణమైన సహకారం వుంటుంది.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం చేపట్టినటువంటి మధ్యాహ్న భోజన పథకం వల్ల పేద పిల్లలు స్కూలుకు రావాలని వారికి పౌష్టికాహారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మంచి కార్యక్రమం చేపట్టినారు, ఇది విజయ వంతంగా నడవాలని మనస్ఫూర్తిగా మా పార్టీ తరుపున కోరుతున్నాను. కొన్ని విషయాలలో మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో చూస్తున్నప్పుడు ప్రత్యక్షంగా నియోజకవర్గంలో తిరిగినప్పుడు స్కూల్సులో చూసినప్పుడు అక్కడక్కడ కొన్ని సంఘటనలు మనకు కనిపిస్తున్నాయి. కొన్ని స్కూల్సులో చూసినప్పుడు ఇప్పటికి ఒక కులానికి చెందిన వాళ్లు వంట వండి పెడుతూ వుంటే

రెండు పంక్తుల పద్ధతి ఇంకా కొనసాగుతుంది. దాని నివారణకు అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులు కాని టీచర్సు కాని లేకపోతే అక్కడ గ్రామ పంచాయితీలకు ఆర్డర్సు ఇచ్చి వాళ్లు అందరు కూడా సహపంక్తి భోజనం చేసే పద్ధతికి ఆలోచన చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి. మధ్యాహ్న భోజనం కార్యక్రమాలు నడుస్తున్నాయా అనేటటువంటి విషయాలు చూసినప్పుడు కొన్ని స్కూల్సులో నడవడం లేదు. కొన్ని చోట్ల భోజనాలు చేయడం లేదనే ఉద్దేశంతో అక్కడ ఉన్నటువంటి సర్పంచి, ఉపసర్పంచి మీద ఎస్.సి., ఎస్.టి. యాక్టు క్రింద కేసులు బుక్ చేసిన విషయం వాస్తవమా? అందరి మీద భాధ్యత ఉంటుంది, ఈ సంధర్భంగా మంత్రిగారు తెలియచేయవలసిన అవసరం వుంటుంది. మంచి నీటి సమస్య తీవ్రంగా వుంది, మంచి నీటి సమస్యకు బోరు బావులు వేశామని చెబుతున్నారు. మంచి నీటి సమస్య నివారించడం కొరకు అక్కడ ఉన్నటువంటి వాటర్ సప్లయి స్కీమ్‌లో ప్రత్యేకంగా నల్ల ఏర్పాటు చేయడమా లేకపోతే ఈ సమస్యను తక్షణం పరిష్కరించడం కోసం చర్య తీసుకోవలసిన అవసరం వుంది. వేస వి కాలం వస్తావుంది చుట్టుప్రక్కల భావుల్లో నీళ్లు లేవు. డ్వాక్రా గ్రూపు మహిళలు స్కూల్సులో కట్టెలు పెట్టి వంటలు చేస్తున్నారు అక్కడ పొగరావడంవల్ల అక్కడ చదువుతున్న పిల్లల దృష్టి వంటి మీదకు పోవడం వల్ల అక్కడ కొంత చదువు డిస్టర్బ్ అవుతుంది. దానికి వంట గది కట్టి ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది, కాని ఇంతవరకు అమలుకాలేదు. స్కూలుకు కొంచెము దూరంలో వంట గదిని ఏర్పాటు చేస్తే దాని వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. అట్లాగే వంట పాత్రలు అన్నీ అల్యూమినియం పాత్రలు వాడాలని రిపోర్టులో చెప్పారు. వంట పాత్రల విషయంలో ఇబ్బంది వుంది. బియ్యం విషయంలోఇప్ప టికి కూడా పంజాబ్‌కు సంబంధించిన బియ్యాన్నే సరఫరా చేస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన బియ్యాన్నే సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. కాని అనేక స్కూల్సులో పంజాబ్ బియ్యమే వస్తావున్నది, ఆ బియ్యంవలన కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అన్నం మెత్తగా కావడం లేకపోతే సరైన పద్ధతిలో అన్నం తయారుచేయకపోవడంవల్ల భోజనం తినడానికి పిల్లలు నిరాకరిస్తున్నటువంటి సంఘటనలు వెలుగెత్తుతున్నాయి. మంచి బియ్యం సరఫరా చేయవలసిందిగా మేము కోరుతున్నాము.
ఉ.11.30

మంచి బియ్యం సప్లై చేయాలని కోరుతున్నాము. రోజూ చింతపండు పులుసు నీరులాగా పోసి ఇస్తున్నారు. పౌష్టికాహారం పేరుతో ఇచ్చే భోజనం తిన్న పిల్లలు ఇబ్బందులుపడుతున్నారు. 50 మంది పిల్లలు ఉన్నచోట రెండు రూపాయలు, 51 నుండి 100 మంది పిల్లలు ఉన్నచోట్ల రూ.1.75 పైసలు/రూ.1.50 పైసలు ఇస్తున్నారు. ఆవిధంగా కాకుండా అన్ని స్కూల్స్‌లో ఒక్కొక్క పిల్లవాడికి రూ.2 ఇచ్చినట్లయితే సరైన భోజనం పెట్టవచ్చు. ఆవిధంగా రూ.2 చొప్పున పెంచి పౌష్టికాహారం తప్పకుండా ఇవ్వాలని, మంచి వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రూ.250 కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. అందులో కేంద్రం వాటా ఎంత, రాష్ట్రం వాటా ఎంత అనే విషయాలను వివరంగా చెప్పాలి. ఒక మంచి కార్యక్రమం చేపట్టినప్పుడు ముందు కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి, వాటిని అధిగమించాలి. కొన్ని స్కూల్స్‌లో కొంతమంది పిల్లలు కులవివక్షతవల్ల భోజనం చేయటంలేదు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుని అందరూ కలసి సహపంక్తి భోజనాలు చేసేట్లు చూడాలి. ఈ మంచి కార్యక్రమం విజయవంతంగా నడపటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: కొన్ని ముఖ్యమైన విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురాదల చాను. మధ్యాహ్న భోజన పథకం అనగానే భుజాలు ఎగరేసుకునే కార్యక్రమంగా అధికారపక్షం చేయడం న్యాయంకాదు. ఇది మంచి కార్యక్రమం అని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. 1982-83 నుండే ఇది ఉన్నది. అమలులో లొసుగులు ఉన్నాయి. ఇంతకుముందు కూడా 304 రూపంలో దీనిపై డిస్కస్ చేశాము. ఆనాడు మేము కొన్ని విషయాలు చెప్పాము. ఆనాడు ప్రభుత్వం వినలేదు, మంత్రిగారు వినలేదు. ప్రాక్టికల్‌గా మేము చెబుతున్నవి జరుగుతున్న తరువాతగాని వారికి అర్థంకాలేదు. మాబడి కొన్ని కేంద్రాల్లో పెట్టాము. కొన్ని పల్లెల్లో ఉన్న పాఠశాలల్లో 15 నుండి 20 మంది విద్యార్థులే ఉంటున్నారు. 15 మందికి ఒక్కొక్కరికి రెండు రూపాయల చొప్పున మొత్తం రూ.30 వారికి ఇస్తే ఏవిధంగా సరిపోతుంది. అందులో రూ.10 కూలీకే పోతుంది. రూ.20లో పంచభక్ష్య

పరమాన్నాలు పెడతామంటే నమ్మేది ఎట్లా? ఇది మీరు ఒక్కసారి ఆలోచించాలి. చేసేది ఏదైనా ప్రాక్టికల్‌గా ఉండాలి. It is our responsibility. దీన్ని ఆలోచించమని ఇంతకుముందే చెప్పాము. నావద్ద ఉన్న స్కూల్స్ అన్నీ తిరిగాను. అక్కడ వారికి ఇబ్బంది అవుతోంది. తమరిద్వారా మరొక్క విషయం మనవిచేయదలచాను. ఇంతకుముందు గౌరవసభ్యులు రఘువీరారెడ్డిగారు చెప్పినట్లుగా మనం ఎంతో కొంత మజ్జిగ అన్నం పెడుతున్నాము. స్టార్ హోటల్స్‌లో కూడా పెడుతున్నారు, తప్పులేదు. వారానికి ఒకసారో, రెండుసార్లో , లేక ఈకాలంలో రోజూనో మజ్జిగ పోయటంలో తప్పులేదు. పాలధరను రూ.10 నుండి రూ.8కి మనమే తగ్గించాము. నీరు మాత్రం రూ.12 అయినది. ఎవరికి లాభం చేకూరుతోంది? వారానికి ఒకసారి గుడ్డు పెట్టండి. గుడ్డులో పౌష్టికాహారం తప్పకుండా ఉంటుంది. ఈ విషయం మేము ఎన్నిసార్లు చెప్పినా సర్కారు చెవికి ఎక్కటంలేదు. అది కూడా చూడాలి. మొట్టమొదటగా ఈ స్కీమ్ పెట్టగానే పిల్లలు ఎక్కువమంది హాస్పటల్ పాలయ్యారు. తల్లిదండ్రులే తీసుకెళ్లి అన్నం పెట్టే పరిస్థితి వస్తోంది. బియ్యం మారుస్తామని చెప్పారు, కాని అంతటా మారలేదు. మా జె.సి.గారు మార్చామని అంటున్నారు, కాని కొన్ని ప్లేసెస్‌లో అవే ఉన్నాయి. మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి, బియ్యం మాత్రం స్కూల్స్‌లోకి రాలేదు.

వంటసామాన్లకు సంబంధించి అల్యూమినియం పాత్రలు ఇస్తామని అంటున్నారు, ఇవ్వలేదు. మంత్రిగారు 60 నుండి 70 శాతం స్కూల్స్‌లో గ్యాస్‌తోనే వండిస్తున్నామని చెబుతున్నారు. గ్యాస్‌తో వండించే స్కూల్స్ శాతం అతి తక్కువ, గ్రౌండ్ రియాలిటీ తెలుసుకోండి. తల్లితండ్రులు మూటముల్లె సర్దుకొని వలసపోతుంటే పిల్లవాడికి ఒక పూట భోజనం పెడతామంటున్నారు. పేదప్రజలకు కూడా తమిళనాడులో ఒక పూట భోజనం పెడుతున్నారు. తమిళనాడులో 12 సంవత్సరాలనుండి మిడ్ డే మీల్స్ ప్రోగ్రామ్ ఉన్నది. ఈ విషయంలో వారివద్ద ఒక సిస్టమేటిక్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఉన్నది. వారు ఒక క్వాలిఫైడ్ పర్సన్‌ను కుక్‌గా పెట్టుకుంటున్నారు. వారికి రూ.600 వరకు ఇస్తున్నారు. ఒక అసిస్టెంట్‌తోపాటు మరొక ఇద్దరు ఉంటున్నారు. మొత్తం ముగ్గురు ఉంటున్నారు. ఈవిధంగా మనం కూడా చేసినట్లయితే అన్‌ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లం కూడా కొంత తీరుతుంది. రూ.75 వంటమనిషికి, రూ.45 అసిస్టెంట్‌కు మనం ఇచ్చేవారము. భద్రాచలంలో 2000-01 సంవత్సరం వరకు సుమారు రూ.300 ఇచ్చి నడిపించాము. సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్‌లో 8 నుండి 10 మంది వరకు ఉంటున్నారు. మీరిచ్చే ఏడు రూపాయల కోసం సుమారు 8 మంది అక్కడే పడి ఉండటం ఉపయోగం లేకుండా ఉంటుంది. తవుడు వేసిన తరువాత కుక్కలు అన్నీ పడి కొట్టుకునే విధంగా చేయకండి. మీరు ఈ కార్యక్రమం పర్మనెంట్‌గా నడిచేవిధంగా చేయండి. ఎన్నికలు వస్తున్నాయి. ''ఏరు దాటినదాకా ఓడ మల్లయ్య, ఏరు దాటిన తరువాత బోడి మల్లయ్య'' అంటే మిమ్మల్ని చరిత్ర క్షమించదు. ప్రత్యేకించి దీనికి ఒక ఎస్టాబ్లిష్‌మెంట్ పెట్టండి. ఖచ్చితంగా దీనికి ఒక ఆర్గనైజర్‌ను, కుక్‌ను పెట్టి చేపిస్తే ప్రయోజనం ఉంటుంది. చాలీచాలని తుమ్మాకుతో విస్తరాకు కుట్టి పంచభక్ష్య పరమాన్నాలు పెడతామంటే ఎట్లా? ఆవిధంగా చేస్తే ఈ పథకంవల్ల మంచికంటే చెడు ఎక్కువ జరుగుతుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

ఉ.11.40

SRI ASADUDDIN OWAISI(Charminar): Mr. Deputy Speaker, the objective of Mid Day Meal Scheme is very noble. Approximately, 75 lakh children are covered under the scheme. My apprehension is that right now, the time is not ripe for starting such a scheme because the State is reeling under severe drought. I can speak for Hyderabad and Secunderabad because 95% of the schools in the Twin Cities do not have drinking water facility. You have not provided Sintex water tanks in these schools. There are many schools in the Twin Cities which are working in bye lanes where your water tanker cannot go. What steps you are taking? In the DDRC meeting held recently, the problem was raised and in the meeting it was categorically shown to us that more than 300 schools required Sintex Water tanks for running the Mid Day Meal scheme. Only two to three schools have been given such tanks. When the scheme was started there was a lot of confusion. Some thousand students fell ill. The Chief Minister blamed the Media that they have hiked the figure that when 75 lakh children are benefitted thousands fell sick. The problem is that the food under the Mid Day Meal Scheme is cooked by DWACRA groups. The Chief Minister said that they do not have the kind of experience of mixing

Chillies in the Sambar and that because of the high content of Chillies and everything the students fell sick. Sir, I am not an health expert like the Chief Minister. But, I know and I can say that if a student is given intravenous injection of Glucose it does not reflect mixing of high percentage of Chillies in Sambar. It is wrongly cooked food and it is a case of food poisoning. I would like to know through you Sir, what steps the Government is taking to ensure that this type of incident will not recur. Sir, this is not a new scheme. In 1983 when Sri N.T. Rama Rao was the Chief Minister the sceme was started and in 1987 the scheme was disbanded. You have not started the scheme. Neither it is your programme nor it is there in your Vision 2020. You have started it because of the orders of the Apex Court, ie., the Supreme Court. Cutting across all party lines we have to ensure that the literacy rate increases. The students retain after Class VII and they go on educated. But, there are apprehensions. I hope the Hon'ble Chief Minister will dispel the apprehensions and get a whole check of all these schools in the Twin Cities because 95 of the schools do not have drinking water facility. In some schools there is no any kind of water facility at all, not to speak of drinking water. They do not have even Sintex water tanks. The situation is very bad in the entire State. It requires utmost attention. It does not require grandeour announcements. I hope the Hon'ble Chief Minister will look into this issue.

Thank you.

డా.జి.ఉమః అధ్యక్షా, ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ మధాహ్న భోజన పథకం చాలా చక్కటి పథకం. ముఖ్యంగా కరువు తాండవిస్తున్న మన రాష్ట్రంలో ఈనాడు పసిపిల్లలను ఆదుకోడానికి, వాళ్లకు పౌష్టిక విలువలను అందించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. అదేవిధంగా ఈనాడు చాలామంది పసిపిల్లల్లో రక్త హీనత ఎక్కువగా కనబడుతోంది. అందువల్ల వారికి పౌష్టికాహారంతో పాటు ఐరన్ ట్యాబ్లెట్లు కూడా సరఫరా చేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. అలాగేఅంగన్ వాడి కేంద్రాలలో గ్రోత్ ఛార్ట్స్ ఏవిధంగా మెయింటైన్ చేసున్నారో ఏ.ఎన్.ఎమ్.ల ద్వారా వారికి రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని కూడా కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే వారి ఆరోగ్య పరిస్థితిని మనం

రెగ్యులర్‌గా మానిటర్ చేసే అవకాశముంటుంది. ఈపథకాన్ని అమలు చేయడం వల్ల మనం డ్రాపవుట్స్‌ను చాలావరకు తగ్గించగలిగాము.

ఈ పథకాన్ని నిర్వహించడానికి డ్వాక్రా మహిళాగ్రూపులన్నీ కూడా ముందుకొస్తున్నాయి కాబట్టి రొటేషన్ పద్ధతిలోమిగతా గ్రూపుల వాళ్లకు కూడా అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం తీసుకునే ఈ చర్యల వల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి తగ్గి వాళ్లకు మనో నిబ్బరం పెరుగుతుంది. తద్వారా వాళ్లలో మనో వికాసం పెంపొంది వాళ్లు చురుకుగా తయారై అన్ని రంగాల్లోనూ ముందంజ వేయగలుగుతారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం వల్లప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల హాజరు సంఖ్య కూడా పెరిగినట్లు మనకు తెలుస్తున్నది. ఇతర రాష్ట్రాలలో పిల్లలకు పౌష్టిక విలువలు ఎక్కువగా అందించడానికి వీలుగా పాలు కూడా వాళ్లకు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా వాళ్లకు పాలు కూడా సరఫరా చేసే విషయాన్ని పరిశీలించాలని కూడా కోరుతున్నాను.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః స్పీకర్ సర్, అందరూ సహకరిస్తున్నారు. కాబట్టి ఈ పథకం మంచి పథకమే. మేము కాదనడం లేదు. నేను కేవలం రెండు క్లారిఫికేషన్లు అడుగుతున్నాను. సుప్రీమ్ కోర్టువారు ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఎప్పుడిచ్చారు? మీరు ఈ పథకాన్ని ఎప్పటి నుండి అమలు చేస్తున్నారు? గతంలో 1994లో శ్రీ పి.వి.నరసింహా రావుగారు అనుకుంటాను. మధ్యాహ్న భోజన పథకం క్రింద మూడు కేజీల బియ్యం ప్రతి విద్యార్థికి ఇవ్వాలని నిర్ణయించారు. ఆ మూడు కేజీలు ఈ పథకం కింద మిక్స్ చేశారా? మిక్స్ చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుండి మీరు ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డ్రా చేస్తున్నారు? ఈ పథకానికి ఎంత ఖర్చవుతుంది? ఈ పథకాన్ని అమలు చేసిన తరువాత లిటరసీ రేటు ఎంత మేరకు పెరిగింది?

శ్రీమతి కె.పుష్ప లీలః అధ్యక్షా, ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని చేపట్టి పిల్లలకు భోజనం పెట్టడమనేది  పేదరికంలో వున్న వారికి ముఖ్యంగాకరువు విలయతాండవం చేస్తున్న గ్రామాల్లోనూ,  వెనుకబడిన ప్రాంతాల్లోనూ, తాండాల్లోనూ నివసిస్తున్న వారికి ఒక వరం లాంటిది.  ఇందుకు ఉదాహరణగా నా నియోజకవర్గం సంగతే తీసుకుంటే  గతంలో తాండాల్లో నివసించే వాళ్లు తమ పిల్లలను స్కూళ్లకు పంపించమంటే పంపించే వారు కాదు. ఈ నాడు ఈ పథకం అమలు చేయడం ప్రారంభించాక ఎన్నో ప్రయివేటు స్కూళ్లు వున్నప్పటికీ అందరూ తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపిస్తున్నారు.

ఏ పథకం ప్రారంభించినా మొదట్లో ఏవో చిన్న చిన్న పొరపాట్లు జరగడం సహజం . అంతమాత్రాన దానినిని సాకుగా తీసుకొని విమర్శించడం సమంజసం కాదు. ఒక మంచి పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతమయ్యిందో అన్ని  పక్షాల వారు నిర్మాణాత్మక సలహాలు ఇచ్చినట్లయితే వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ప్రతిపక్ష సభ్యులు శ్రీ రఘువీరారెడ్డి తదితరులు మాట్లాడారు. ఒకరేమో సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు అమలు చేస్తున్నారన్నారు. మరొకరేమో మా ప్రభుత్వం అమలు చేయాలనుకుందని, ఇంతలో దానిని మీరు ఇంప్లిమెంట్ చేశారని అన్నారు.ఇంకొకరేమో ఎన్టీఆర్ గారు చాల చక్కగా ఈ పథకాన్ని అమలు చేశారని, ఇప్పుడు ఎన్నికల కోసం చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా రాజకీయాలు మాట్లాడమని అంటూనే రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఇక నరసింహయ్య గారు సామెతలు చెప్పారు.  ఈ సందర్భంగా నాకు కూడా ఒక సామెత జ్ఞాపకమొస్తున్నది.

ఇద్దరు తోడికోడళ్లలో ఒక కోడలు కష్టపడి వంటంతా చేస్తే ఇంకొక కోడలు చివరలో గరిట తిప్పి వంటంతా తానే చేశానని అందట. అలా వుంది ప్రతిపక్షాల వారి పరిస్థితి. ఈ పథకం అమలు వల్ల అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులందరూ సహపంక్తి భోజనం చేయడం జరుగుతున్నది కాబట్టి ఇది  కుల వివక్షతను కూడా రూపుమాపడానికి తోడ్పడుతున్నది. సభ్యురాలు ఉమ గారు చెప్పినట్లు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కూడా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారికి పాలతో పాటు గుడ్డు, అరటిపండు, బిస్కట్ లాంటి న్యూట్రిషస్‌ఫుడ్‌నుకూడాఇచ్చేవిషయాన్నిపరిశీలించాలనికోరుతున్నాను.పాలసరఫరా విషయానికి వస్తే ఆవుపాలను ఇవ్వాలని కోరుతున్నాను. దానివల్ల  ఆవు పాల ఉత్పత్తిదారులకు కూడా మంచి ధర వచ్చే అవకాశముంటుంది.  ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం విషయంలో అన్ని పక్షాల వారు ప్రభుత్వానికి సహకరించాలని అవసరమైతే మంచి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ  బి.నారాయణ రెడ్డి(అనంతపూర్) ః అధ్యక్షా, ఏదియేమైనప్పటికీ పేద విద్యార్థుల కడుపు నింపుతున్న ఈపథకం అమలుకు సంబంధించి నేను ఇచ్చే సూచనలు స్వీకరించాలని కోరుతున్నాను. ఇప్పుడున్న కరువు పరిస్థితుల్లో  మా అనంతపురం జిల్లాలో కాని, కడప, చిత్తూరు జిల్లాలలో కాని బొప్పాయి ఎక్కువగా పండిస్తున్నారు.
ఉ.11.50

వాటికి కూడా సరైన రేటు లేదు.  ముఖ్యంగా ఈ పరిస్థితుల్లో పిల్లలకు కంటి దృష్టి కోసం అవసరమైన  విటమిను గల  250 గ్రాముల బొప్పాయి పండును ఇస్తే బాగుంటుంది.  కిలో నాలుగు రూపాయలంటే,  అందులో ఒక రూపాయి ట్రాన్స్‌పోర్టుకు పోయిన మూడు రూపాయలకు కొని పిల్లలకు కనీసం 250 గ్రాముల బొప్పాయిని సప్లై చేయడానికి అవకాశం వుంది.  ఈవిధంగా చేస్తే అటు రైతులకు, ఇటు పిల్లలకు మంచిగా వుంటుంది.  లేదంటే కిలోకు అయిదారు రూపాయలు రైతులకు ఇచ్చి పిల్లలకు ఐదు వందల గ్రాములు ఇచ్చినట్లయితే కడుపు నిండా పండ్లు ఇచ్చినట్లు వుంటుంది.  కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఒక్క రూపాయిని ట్రాన్స్‌పోర్టేషన్‌కు తీసేస్తే, మూడు రూపాయలకు కిలో చొప్పున బొప్పాయిని  కొన్నట్లయతే  పిల్లలకు ఎంతో పుష్టికరమైన, హైజీనిక్ ఫుడ్‌ను సప్లై చేసినట్లుంటుంది.  ఈవిధంగా చేస్తే  పిల్లలకు తక్కువ ఖర్చుతో పోషక విలువలు గల ఆహారాన్ని  అందించే పరిస్థితి వుంటుందనే సూచన చేస్తున్నాం .  దీన్ని అన్ని జిల్లాలలో కాకపోయినా ఆ పండు ఎక్కడైతే

పండుతోందో అక్కడైనా పిల్లలకు సరఫరా చేసే పరిస్థితిని తీసుకరండి. మీరు దీన్ని ప్రయత్నం చేసి అమలు చేయడానికి కృషి చేస్తే తప్పకుండా సక్సెస్ అవడానికి అవకాశం వుంది. దయచేసి ఈ సూచనను స్వీకరించాలి. ఏదో కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పారనేది కాకుండా ఇటువంటి మంచి సూచనలను తీసుకోవాలని మిమ్ములను హృదయపూర్వకంగా కోరుతున్నాను. మంత్రివర్యులు తప్పకుండా దీన్ని అమలు చేస్తారనే ఆశతోటే ఈ సూచన చేస్తున్నాను. దయచేసి ఈ సూచనపై పాజిటివ్‌గా రియాక్ట్ కావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. స్వామిదాసుః అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంత పెద్ద ఎత్తున చేపట్టిన ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విద్యావ్యాప్తి, అందరికీ విద్య అని మనం రాజ్యాంగంలో పేర్కొన్న నాటినుంచీ ఈ రోజు వరకు కూడా దాన్ని నెరవేర్చుకోలేక పోతున్నాం . ఎంతో ముందు చూపుతో 2005 నాటికి అందరికీ విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిలో మొట్టమొదటగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బట్టలు ఇచ్చారు. వేరే రాష్ట్రాలలో లేని విధంగా ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేసి, రెసిడెన్షియల్ వ్యవస్థను అమలు చేయడం జరుగుతోంది. ఈరోజు మనం ఒకసారి ఆలోచిస్తే, పిల్లవాణికి మూడు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నప్పటికీ, స్కూల్స్‌కు రాకుండా చాలా మంది డ్రాపవుట్స్‌గా వుంటున్నారు. అధ్యక్షా, ఈ సంధర్భంగా వేమన గారు చెప్పిన ఒక పద్యాన్ని ఉటంకించదలిచాను. ''గ్రాసమింతలేక కడు కష్టపడుతున్న బడుగువాడికి విద్య బోధపడునా, పచ్చికుండన నీరు పట్టినా నిల్చునా, విశ్వదాభిరామ వినురవేమ'' అంటే ఆకలితో బాధపడుతున్న వాడికి ఏవిధమైన విద్యను బోధించినా, వాడి మనసుకు అది ఎక్కదు. అందుకుని ఈ ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో అందరికీ విద్యను కల్పించాలని, ఆకలితో అలమటిస్తూ, పేదరికంలో మ్రగ్గుతున్న వారందరికీ ఈరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంటే చూస్తున్నాం . దీని మూలంగా అనేక పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు పెరిగింది. ఈరోజు డ్రాపవుట్స్ కూడా స్కూల్స్‌కు వస్తున్నారు. ఈనాటికి కూడా ఇంకా కుల వివక్షతను పాటిస్తున్నారని కొన్ని పేపర్లలో వార్తలు వస్తున్నాయి, ఇది చాలా బాధాకరమైన విషయం . చదువుకునే పిల్లల విషయంలో ఎలాంటి వివక్షత లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మధ్యాహ్న భోజన పథకంలో టీచర్స్ గాని, పేరెంట్స్ కమిటీ వాళ్లు గాని కుల వివక్ష తను పాటించినట్లు తెలిస్తే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను. పిల్లలకు భోజనం పెట్టి విద్యను చెప్పిస్తూ, వారిలో మానసికంగా వుండే ఆత్మన్యూనతా భావాన్ని తొలగించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి వివక్షతలు చోటు చేసుకుంటున్నాయని పత్రికలలో వార్తలు రావడం దురదృష్టకరం . వివక్షతలకు కారకులైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టి. రైతులకు ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా భూములను ఇచ్చి వారిని డెవలప్ చేయడం జరుగుతోంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో బొప్పాయికి తక్కువ రేటు వుందని చెప్పారు. మరి కొన్ని ఏరియాలలో కూడా జామ వంటి న్యూట్రిషియస్ ఫ్రూట్స్ చౌకగా లభ్యమవుతున్నాయి. వాటిని రైతుల నుంచి కొని పిల్లలకు సరఫరా చేస్తే అటు రైతులకు లాభదాయకంగా వుంటుంది, ఇటు పిల్లలకు పౌష్టికాహారం లభ్యమవుతుంది. కాబట్టి పిల్లలకు ఫ్రూట్స్ ఇచ్చే పద్ధతిని ఇంట్రొడ్యూస్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి గ్రామంలో మిల్క్ సొసైటీలున్నాయి. మిల్క్ కలెక్షన్ సెంటర్లలో శాంపిల్స్ క్రింద కొన్ని లీటర్ల పాలను తీస్తారు, ఆవిధంగా శాంపిల్స్ క్రింద తీసిన పాలను కూడా ఒక్కొక్క స్కూలుకు అయిదు నుంచి పది లీటర్ల వరకు ఇచ్చినట్లయితే న్యూట్రిషియస్ ఫుడ్‌ను సప్లై చేసినట్లవుతుంది. నేను చెప్పిన ఈ రెండు విషయాలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని , వాటిని పిల్లలకు న్యూట్రిషియస్ ఫుడ్‌ను సప్లై చేయడానికి ఉపయోగిస్తారని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్)ః అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకం చాలా మంచి కార్యక్రమం . గతంలో విజయభాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. అయితే మధ్యలో దీన్ని ఆపుజేసి మళ్లీ కొనసాగిస్తున్నారు. పిల్లల పౌష్టికాహార స్థాయిని పెంచడం, బడికి వచ్చే పిల్లల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ

కార్యక్రమాన్ని చేపట్టింది. అందుకోసం నేను ఒకటే సూచన చేస్తున్నాను. పౌష్టికాహార స్థాయిని పెంచాలంటే మీరు ఇప్పుడు ఇస్తున్న క్వాంటిటీని పెంచాలి. ఇప్పుడు మీరు 120 గ్రాములు ఇస్తున్నారు ఒక్కొక్క పిల్లవాణికి. అది సరిపోవడం లేదు, ఎదిగే పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టాలి . అది ఉదయం చేసే టిఫిన్ కాదు, మధ్యాహ్నం చేసే భోజనం . భోజనం కడుపునిండా పెట్టవలసిన అవసరం వుంది. క్వాంటిటీని కనీసంగా 150 గ్రాములకు ఖచ్చితంగా పెంచాలి. చాలా స్కూల్స్‌లో నేను తిరిగి చూశాను. మీరిస్తున్నది సరిపోవడం లేదని చెప్పారు. రెండు వందల గ్రాములు అడుగుతున్నారు, అయితే కనీసం దాన్ని 150 గ్రాములు తప్పనిసరిగా చేసి అమలు చేయాలి. పౌష్టికాహార స్థాయిని పెంచాలంటే భోజనం చేసిన తర్వాత మిల్క్ ఇవ్వాలి. వీలుంటే అరటి పండు కూడా ఇవ్వాలి, లేదా ఆయా ప్రాంతాలలో పండే పండ్లనైనా ఇవ్వాలి. 75 లక్షల మంది పేద బడి పిల్లలకు వీటిని సప్లై చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. .

అధ్యక్షా, చాలా స్కూల్స్‌లో డ్రింకింగ్ వాటర్ వసతి లేదు, బోర్‌వెల్స్ లేవు. స్కూల్స్ గ్రామాలకు దూరంగా వుంటున్నాయి, ట్యాప్ కనెక్షన్స్ లేవు. డ్వాక్రా మహిళలు చాలా దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకుని వంటలు వండడానికి కష్టాలు పడుతున్నారు. అసలే కరువు, వంటలు వండడానికి, పిల్లలు స్నానాలు చేయడానికి నీటి వసతి లేదు. కావున దయచేసి యుద్ధ ప్రాతిపదికన బోర్ వెల్స్ వేయించడం, లేకపోతే గ్రామాలలో ఎక్కడైనా నీటి వసతి వుంటే అక్కడి నుంచి నీటిని తీసుకొచ్చి నల్లాలు పెట్టించవలసిన అవసరం వుంది. ఈవిషయాలపై ఆలోచన చేసే పరిస్థితి లేదు, తప్పకుండా వెంటనే స్పందించి వీటిని అమలు చేయాలి. అదే విధంగా ప్రతి స్కూల్‌కు ఒక కిచెన్ కమ్ స్టోర్ రూమును కట్టించాలి. వచ్చేది వర్షాకాలం . రూము లేకపోతే వంటలు వండడానికి చాలా కష్టమవుతుంది. కాబట్టి ఈ సమ్మర్‌లోనే వీటిని కట్టడానికి ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ప్రతి స్కూల్‌కు ఎల్‌పిజి ను ఖచ్చితంగా సప్లై చేయవలసిన అవసరం వుంది. డ్వాక్రా మహిళలకు మీరేమీ ఇవ్వడం లేదు. సరుకులు, వంటలలోనే మిగిల్చుకోండని పరోక్షంగా చెప్పే విధంగా వుంది. ఆ ఆలోచన రాకుండా వుండేందుకు వారికి గౌరవ వేతనం తప్పకుండా ఇవ్వాలి. ఆవిధంగా ఇస్తే వాళ్లు తప్పు చేయకుండా వుండడానికి అవకాశం వుంటుంది. వంట పాత్రలతోబాటుగా వారికి నీరు నిల్వ చేసుకోవడం తదితర వాటికి సంబంధించి ప్లాస్టిక్ డ్రమ్ములను కూడా ఇవ్వాలి. అవసరమైన పాత్రలు లేకుంటే ఏవిధంగా వంట చేస్తారు? అన్నీ ఇవ్వాలి.

మ. 12.00

హెడ్‌మాస్టర్స్‌ను తప్పనిసరిగా సూపర్‌వైజ్ చేయమనాలి. సర్పంచులను, ఎం .పి.టి.సి. లను కూడా సూపర్‌వైజ్ చేయమనాలి. మనం అమూల్యమై న ధనాన్ని భోజనం కొరకు ఇస్తున్నాం, కాబట్టి తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఈ స్కీమ్ యొక్క ప్రధాన్యతను గుర్తించి చాలా అమూల్యమైన సలహాలు ఇచ్చారు. వారందరికీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు. ఇక ఈ స్కీమును లాంచ్ చేసినప్పుడు మొదట్లో కొన్ని ఇబ్బందులు వచ్చాయి, అపశ్రుతులు ఉన్నాయని కూడా పెద్దలు మాట్లాడారు. అట్లాంటివన్నీ జరగలేదు, కాకపోతే వండినప్పుడు కొంత మంది కొంత ఎక్కువ తినడం లేకుంటే కొంత ఉడికీ, ఉడకనట్టు వుండడం, మసాలాలవల్ల కొంత ఇబ్బంది వచ్చి వామిటింగ్స్‌గాని, కడుపులో నొప్పి వచ్చిన కేసులుగాని రిజిస్టర్ అయ్యాయి తప్ప ఫుడ్ పాయిజనింగ్ కేసులు రాలేదు, అలాంటివి ఎక్కడా జరగలేదని మీకు తెలియజేస్తున్నాను. ఇది జన్మభూమిలాంటి కార్యక్రమంలో పెట్టాం కాబట్టి ,వారి సూపర్‌విజన్, మానిటరింగ్ ఉండింది, అక్కడ పత్రికల వారు కూడా వున్నారు కాబట్టి విషయాలు కొంచెం హైలైట్ అయ్యాయి. ఏది ఏమైనా ఈ ప్రోగ్రాం స్టెబిలైజ్ అయింది, ఎక్కడా కూడా ఇలాంటివి రిపీట్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. వంట వండే దగ్గరనుంచి ఎట్లా భోజనం పెట్టాలి, ఏమేమి చేయాలి, ఏమేమి చేయకూడదు అనేది స్పష్టంగా మేము ప్రతి స్కూలుకు కూడా ఇన్‌ఫాం చేసాము. కాబట్టి అలాంటివి రిపీట్ కావని మీకు తెలియజేస్తున్నాను. అట్లాగే గతంలో ఇస్తున్న మూడు కిలోల బియ్యం

ఇందులో వచ్చాయా, లేక ఇది వేరేనా అని అడిగారు. ఈ స్కీమ్‌ను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మూడు కిలోల బియ్యంతో అనుసంధానం చేసి రైస్ కాంపొనెంట్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చేట్టు, దానికి అదనంగా స్టేట్ గవర్నమెంట్ రూ. 250 కోట్లు దీనిమీద వెచ్చించే విధంగా ఉంది. క్యాష్ కాంపొనెంట్‌లో సెంట్రల్ గవర్నమెంట్ కాంట్రిబ్యూషన్ లేదని సోదరుడు రామకృష్ణారెడ్డిగారికి కూడా మీద్వారా తెలియజేస్తున్నాను. దాదాపు 500 కోట్ల రూపాయలమేరకు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే అసిస్టెన్స్ కూడా ఈ ప్రోగ్రామ్‌లో ఉందని వారికి గుర్తు చేస్తున్నాను. అట్లాగే 75 లక్షల మంది ఎన్‌రోల్‌మెంట్ ఉంది, అయితే భోజనం విషయం వచ్చేసరికి 58, 60 లక్షలు మాత్రమే ఎందుకు వుందని అడిగారు. మేము గ్రామాలలోనుంచి ఇన్‌ఫర్మేషన్ తెప్పించాము, అయితే కొంత వత్తిడి వల్ల కొన్ని వివరాలు రాలేదు. ఇక మీ అందరికీ తెలుసు, ఎన్‌రోల్‌మెంట్ జరిగిన తరువాత ఇర్రెగ్యులర్ అటెండెన్స్‌గాని, డ్రాప్‌ఔట్స్‌గాని ప్రతి సంవత్సరం ఉంటున్నాయి. మొదటి తరగతినుంచి ఐదవ తరగతివరకు తీసుకొంటే కేవలం 50 శాతం రిటెన్షన్ వుంటోంది. ఇక 10వ క్లాస్‌కు వస్తే 35 శాతం రిటెన్షన్ వుందనేది గౌరవ సభ్యులందరికీ తెలుసు. డ్రాపౌట్స్ లేకుండా చేయడానికి దృష్టిని కేంద్రీకరిస్తున్నాం . అందుకు మిడ్ డే మీల్స్ అనేది అదనపు కాంపొనెంట్ అవుతుందని ఆశిస్తున్నాం . గత సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 99 పర్సెంట్ ప్రైమరీలో, 96 పర్సెంట్ అప్పర్ ప్రైమరీలో, హండ్రెడ్ పర్సెంట్ హైస్కూల్‌లో ట్రాన్సిషన్ అయింది. కాబట్టి ఈ సంవత్సరం డ్రాపౌట్స్ కాలేదు. మీరు చెప్పినట్టు ఇర్రెగ్యులర్ అటెండెన్స్ వుందనేది మేము ఒప్పుకొంటున్నాం . విద్యార్థులు రెగ్యులర్‌గా వచ్చేట్టు చూడడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం . మిడ్ డే మీల్స్ ప్రోగ్రాం ఇప్పుడిప్పుడే స్టార్ట్ అయింది కాబట్టి ఇప్పుడే దాని రిజల్ట్స్ చెప్పలేము. కాని ఈ ప్రోగ్రామ్‌వల్ల ఫలితాలు పాజిటివ్‌గా వుంటాయని, అటెండెన్స్ పెరుగుతుందనే ఆశాభావాన్ని మేము కూడా వ్యక్తపరుస్తూ రెగ్యులర్ అటెండెన్స్ లేని వారు ఎవరైతే వున్నారో వారి మీద కూడా స్పెషల్ ఎంఫసిస్ చేయడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను. అట్లాగే రెండు రూపాయలు చాలవని రఘువీరారెడ్డిగారు, మిగతా చాలా మంది పెద్దలు చెప్పడం జరిగింది. అదేవిధంగా సుప్రీం కోర్టు ఆర్డరు వల్లనే దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నారనే విధంగా వారు మాట్లాడడం అంత భావ్యం కాదు. సుప్రీం కోర్టు కూడా 21 సెప్టెంబర్ 2001 నాడు చెప్పిన మాట వాస్తవం . చాలా రాష్ట్రాలు దీనిని అమలు చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నాయి. అయినప్పటికీ మన రాష్ట్రంలో దీనిని పకడ్బందీగా అమలు చేయాలి, అన్నీ సరిచేసుకొని ప్రారంభించాలని అనుకోవడంలో కొంత డిలే అయింది. ఈరోజున రాష్ట్రమంతటా ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇకపోతే ఇతర చోట్ల పరిస్థితి గురించి చెపుతాను. నేను కంపారిజన్ కోసం చెప్పడం లేదు కాని ఈ సభ సమాచారం కోసం కొన్ని విషయాలు చెపుతాను. మేము నలుగురైదుగురు సీనియర్ అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపించి సమాచారాన్ని తెప్పించుకోవడం జరిగింది. ఎందుకంటే ఈ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి వేరే రాష్ట్రాలలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఏమి ఉన్నాయో తెలుసుకొనడానికి సమాచారాన్ని తెప్పించుకోవడం జరిగింది. ఇక్కడ మనం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేస్తే తమిళనాడులో మిడ్ డే మీల్స్ పథకం పెట్టారు, దానిమీద ఫోకస్ చేసారు. వారు కొంతవరకు సక్సెస్ చేసుకోగలిగారు. అయితే మనం ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. వాస్తవంగా వారు పిల్లలమీద ఖర్చు పెట్టే కాంపొనెంట్ చూస్తే 56 పైసలు మాత్రమే, మిగతా డబ్బు అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెన్సెస్ క్రింద పోతోందని సభకు మీద్వారా తెలియజేస్తున్నాను. అట్లాగే గతంలో ఒక్కొక్క పిల్లవానికి రూపాయి పావలా ఇవ్వాలని నిర్ణయిస్తే అది ఈనాడు రెండు రూపాయలు అయింది. 50 మంది కంటే ఎక్కువ వున్నచోట రూ. 1.75 పైసలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. మనకు సెల్ఫ్–హెల్ప్ గ్రూప్స్ బలంగా వున్నాయి కాబట్టి అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకొని దానిని పిల్లలకు పాసాన్ చేసుకోవచ్చుననే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి మనం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను ఉపయోగించుకొంటున్నాం . వేరే రాష్ట్రాలలో చూస్తే గుజరాత్‌లో 95 పైసలు, రాజస్థాన్‌లో 55 పైసలు, ఛత్తీస్‌ఘడ్‌లో 75 పైసలు, మహారాష్ట్రలో 25 పైసలు, అట్లాగే కర్నాటకలో అన్నీ కలిపి రూపాయిన్నర ఇస్తున్నారు. ఇక కేరళలో 69 పైసల చొప్పున ఖర్చు పెడుతున్నారు. వారితో పోల్చి మనం ఎక్కువ ఖర్చు పెడుతున్నామని నేను చెప్పడం లేదు. ఇంకా దానిని పెంచవలసిన అవసరం ఉంది, ఆవిధంగా కూడా మొబలైజ్ చేసుకొంటున్నాం . ఇక దేవస్థానాలవారుగాని, ఎన్.జి.ఓ. లుగాని ముందుకువస్తే వారి కొఆపరేషన్ కూడా అడుగుతున్నాం . ఎవరైనా పెద్దవారు ముందుకువస్తే వారి సహకారాన్ని తీసుకొంటున్నాం ఇక గుడ్డు విషయం చెప్పారు. మన దగ్గరనుంచి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాం ఎందుకంటే ఇంటీరియర్ ఏరియాస్‌లో సరిగా ఇంప్లిమెంట్ కావడంలేదు, కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రఘువీరారెడ్డిగారు

చెప్పినదానిని నేను పూర్తిగా త్రోసిపుచ్చడంలేదు కాని కొంతవరకు వాస్తవాలు ఉన్నాయి. సరిగా మానిటర్ చేసేట్టు చూస్తున్నాం. కొంత మంది గుడ్డు వద్దు అంటే ఆల్టర్నేటివ్‌గా ఏదైనా ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాం. వీలైతే అరటికాయలు గాని లేదా ఇంకా ఏదైనా ఇచ్చి స్టెబిలైజ్ చేసే ప్రయత్నంలో ఉన్నాం. 4, 5 రకాల మెనూస్ పెడుతుంటే వారు చెప్పినట్టు అనుభవం లేక చింతపండులాంటివి ఎక్కువ పెడితే చిన్న పిల్లలలో రాబోయే రోజులలో డైజెస్టివ్ సిస్టం దెబ్బతినే అవకాశం వుంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ స్టెబిలైజ్ కావాలనే సదుద్దేశంతో సింగిల్ మెనూను మాత్రమే పరిమితం చేసాం. నాలుగు రోజులు పలావ్‌గాని, కిచిడీ గాని నాలుగు రోజులు పెట్టించాం. అయితే కొంత ఎక్కువ తక్కువలు పెట్టడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయనే ఉద్దేశంతో దానిని స్టెబిలైజ్ చేసాము. వచ్చే రోజులలో పూర్తి స్థాయిలో పర్‌ఫెక్ట్‌గా చేయడం జరుగుతుంది. వారికి బోర్ కలుగకుండా ప్రొటీన్స్ కూడా వుండేవిధంగా 3, 4 మెనూస్ కూడా వుండేట్టు ఆలోచన చేస్తున్నాం, అందుకు వర్కవుట్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇక పాలు, పెరుగు ఇవ్వడానికి కూడా అవకాశం వుందని గౌరవ సభ్యులు అన్నారు. ఆ రకంగా ఒక రోజు మార్చి ఇవ్వడమో లేక ఇప్పుడు ఇచ్చేదానికి ఇవి కూడా యాడ్ అయ్యే విధంగానో ఆలోచన చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మంచి నీటి విషయం కూడా చెప్పారు. ఇప్పటికి దాదాపు 40,986 పాఠశాలలలో మంచి నీళ్లు ఉన్నాయి. ఇంకో 30 వేల పాఠశాలలు వున్నాయి, అక్కడ వారు చెప్పినట్టు ఇబ్బందులు వస్తున్నాయి. దాదాపు 23 వేల దాకా 50 మంది లోపు పిల్లలు వున్న పాఠశాలలు ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పంచాయతీ రాజ్ శాఖ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మ.12.10

ఖచ్చితంగా స్కూల్సులో టాంకర్లను పెట్టాలని, బోరు వెల్స్ వేయడానికి చర్య తీసుకుంటున్నాము. పంచాయతిరాజ్‌లో స్వజల స్కీమ్స్ దృష్టిలో పెట్టుకుని 100 శాతం బోర్‌వెల్స్ వేసే కార్యక్రమం చేపడుతున్నాము. వంట గదుల గురించి చెప్పారు. వంటశాలలకు క్లీనింగు చేసే వారికి దూరం వుండేలాగా చూడడం జరుగుతోంది. రు. 50 లక్షలతో అదనంగా వంటశాలలు నిర్మించడం జరుగుతుంది. ఎవరు అయినా కంట్రిబ్యూట్ చేస్తామంటె తీసుకోవడం జరుగుతుంది. 40 – 50 వేలతో ఒక స్కీము తయారు చేశాము. అంతా ముందుకు వచ్చారు. రైసు విషయం చెప్పారు. మొదట్లో హర్యానా నుంచి బియ్యం వచ్చాయి. ప్రొక్యూర్‌మెంటు కాలేదు కాబట్టి అక్కడ ఇబ్బంధి వుంది. మన రాష్ట్రంలో చాలా వెరైటీలు వున్నాయి. మిడ్ డే మీల్స్ ఆంధ్రా రైసు వాడుతున్నారు, ప్రతి జిల్లాలో రెండు నెలలకు సరిపడే స్టాక్సు వున్నాయి. మొదటి నుంచి ఎక్కడైనా కంప్లయింటు వస్తే సీరియస్‌గా తీసుకోవడం జరుగుతోందని గౌయవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ స్కీము కేవలం ప్రభుత్వ యంత్రాంగంతో మానిటర్ చేయలేము. కాబట్టి, ప్రజాప్రతినిధులను, లోకల్ బాడీస్‌ను ఇన్‌వాల్వు చేయాలి. అప్పుడు తప్పకుండా సక్సెస్ అవుతుంది. అవిధంగా అందారి సహకారాన్ని కోరుతున్నాము. ఒవైసి. గారు హైదరాబాదు గురించి చెప్పారు. ఎవరు అయినా ఏజెన్సిస్ ముందుకు వస్తే వారి గురించి ఆలోచించడం జరుగుతుంది. చాలా మంది ముందుకు వస్తున్నాకు. వారికి కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేయడం జరుగుతుంది. ప్రతి స్కూల్సులో కూడా సింగిల్ మీల్స్ గురించి కలక్టర్సుకు ఆదేశాలు ఇచ్చాము. ఫండ్సు కూడా ఆవిధంగా మొబిలైజ్‌చేయడం జరుగుతుంది. శ్రీ రఘునాథరెడ్డిగారు చెప్పారు – పెద్ద మొత్తంలో ఎవరు అయినా డబ్బులు ఇస్తే వారికి ఇన్‌కమ్ టాక్సులో ఎగ్జంప్షన్ వుండాలన్నారు. అందుకు ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా ఎవరు అయినా మంచి కాజ్ కొరకు వస్తే వారికి సహకరించే విదాంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేసుకుంటున్నాను. శ్రీ రెడ్యానాయక్ 150 గ్రాములు పెంచాయలని అన్నారు. దానిని పరిశీలిస్తున్నాము. బిస్కట్లు, వగైరా ఇవ్వాలని చెప్పారు. తప్పకుండా చేస్తాము. లోకల్‌గా ఎవరు అయినా కంట్రిబ్యూట్ చేస్తే తీసుకుంటాము. గౌరవసభ్యులందరూ ఈ ప్రొగ్రాములో ఇన్‌వాల్వు కావాలని కోరుతున్నాను. శ్రీ నారాయణరెడ్డిగారు ఆంధ్రాలో చీప్‌గా ఫ్రూట్స్ దొరుకుతాయి, వాటిని ఇవ్వాలని చెప్పారు. తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం స్ట్రెంథెన్ చేయడం జరుగుతోంది. శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పారు – బాగా వుంది – ఎక్కడ అయినా మంచి జరుగుతుంది అంటె

మేము ముందు వుంటామని చెప్పారు . అయ్యో – ఆదరాబాదరగా ఎన్‌టి. రామారావుగారు వస్తున్నారనిరైసును మీరు ఎనౌన్సు చేశారు . కరెంటును ఫ్రీగా ఇస్తామన్నారు . తరువాత వెళ్లిపోయారు . ఆ స్కీముల్లో ఇబ్బంధి వచ్చింది . దాని దృష్టిలో పెట్టుకుని చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయం చేయడం లేదు . అనుభవాలను తీసుకుని మళ్లీ రివర్సు గేర్‌లో పడకుండా సక్సెస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పుతూ అందరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను .

డా . ఎం .వి . మైసూరారెడ్డిః– కేంద్రం నుంచి డ్రా చేసింది ఎన్ని మెట్రిక్ టన్నులు అని అడిగాను . మూడు కేజీలు ప్రతి విద్యార్థికి ఇస్తున్నారు . కాబట్టి, ఎన్ని మెట్రిక్ టన్నులు డ్రా చేశారు .

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు ః– వివరాలు ఉన్నాయి . 2 లక్షల 30 వేలు పైగా మనం డ్రా చేసేవారము . ఇప్పుడే మొదలు అయింది కాబట్టి, ఎకౌంట్సు లోకి వెళ్లలేదు. పెద్దగా వెరియేషన్ లేదు . తక్కువ, ఎక్కువ వచ్చినా ఇబ్బంధి లేదు . ఎర్లి చైల్డుకు ఇస్తున్నాము .7వ తరగతి పిల్లలకు ఇస్తున్నాము . అవసరం అయితే ఈ ప్రొగ్రామును సక్సెస్ చేసుకోవడానికి ఇంకా యాడ్ చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను .

శ్రీ జి. రామకృష్ణారెడ్డిః– మా దగ్గర ఒక స్కూలులో పిల్లలు భోజనం చేయలేదు . చేయకపోతే, అక్కడ వున్న సర్పంచ్, ఉపసర్పంచ్ మీద కేసులు పెట్టారు . దానికి వీరికి ఏ మాత్రం సంబంధం లేదు .

శ్రీ ఎం.వెంకటేశ్వరరావు ః– నేను ఒక సీరియస్ విషయం చెప్పడం మర్చిపోయాను . కొన్ని చోట్ల దళితులు వండారని భోజనం చేయలేదు . చేయని మాట వాస్తవం . ప్రభుత్వం దీనినిచాలా సీరియస్‌గా తీసుకుంటున్నది . అటువంటిది ఎలౌ చేయకూడదని స్పష్టంగా నిర్ణయం తీసుకుని, ఎవరు అయితే కావాలని వాంటెడ్‌గా చేస్తున్నారో వారి మీద అవసరం అయితే ఎస్‌సి, ఎస్‌టి. ఏక్టు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము . అటువంటివారు ప్రజాప్రతినిధులు అయినా కూడా వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది . అకారణంగా కేసులు పెడితే, మీరు చెప్పండి? వెరిఫై చేయడం జరుగుతుంది . దీనిని అందరుకూడా సీరియస్‌గా తీసుకోవాలి . కంప్లయింటు లేకుండా, మీ నియోజకవర్గాల్లో పర్సనల్‌గా వెళ్లి, ఎటెండు కావలసిన బాధ్యత మన మీద వుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను .

## 2. విద్యుత్ సెస్ వసూలుకై ఎ.పి. ట్రాన్స్‌కో అధికారులు రైతులను వేదించుట గురించి

•శ్రీ టి .జీవన్‌రెడ్డిః– రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, పేద రైతుల నుంచి బలవంతపు వసూల్లు చేయడం జరగదని ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్నదన్నారు . దీనిపై ఉత్తర్వులు జారీచేయడం జరిగింది . స్టార్టర్లు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకోలేదు అన్నారు . చాలా సంతోషం . దానికి బైండింగుగా వున్నారా? ....
మ. 12.20

వారి స్టేట్‌మెంట్‌కు వారు కట్టుబడి ఉంటారా? ఎ.పి. ట్రాన్స్‌కో వారు డీవియేట్ అయితే వారి మీద తీసుకోబోయే చర్య ఏమిటి? అది చెప్పండి. డిస్కషన్ అవసరం లేదు.

• An asterisk before name indicates confirmation my the member.

( అధికార పక్షం నుండి అంతరాయం)

గౌరవ మంత్రిగారి ప్రకటనకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? దానికి భిన్నంగా, వసూలు నెపంతో అధికారులు స్టార్టర్స్ సీజ్ చెయ్యడం, ట్రాన్స్‌ఫార్మర్స్ లోడ్ ఆఫ్ చెయ్యడం చేస్తే, ఆ అధికారుల మీద ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః 304 నిబంధన క్రింద డిబేట్ చేస్తే, సమాధానం చెబుతారు తప్ప, ప్రతి విషయానికీ ఎట్లా చెబుతారు? ఇది అయ్యే పని కాదు. ఏం చెబుతారో చెప్పండి. జవాబు చెబుతారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి)ః స్పష్టంగా వారు అడిగారు. అధికారులు అటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. స్టార్టర్స్ తీసుకుపోతున్నారు. మోటార్స్ తీసుకుపోతున్నారు. లోడ్ షెడింగ్ చేస్తున్నారు. జరగలేదు అని స్పష్టంగా చెప్పమనండి. డిబేట్ అవర్స్ టు గెదర్ చేసే అవసరం లేదు. అడిగిన దానికి సమాధానం చెప్పమనండి చాలు.

శ్రీ టి. జీవన్ రెడ్డిః సమస్య ఏమంటే బలవంతంగా విద్యుత్ బకాయిలు వసూలు చెయ్యడాన్ని నిలుపుదల చెయ్యాలి. ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః జీవన్ రెడ్డిగారు వినండి. మొత్తం మీరు చెప్పవలసింది చెప్పండి. క్లారిఫికేషన్ ఇస్తారు కదా? మళ్ళీ కావాలంటే అడగవచ్చు.

శ్రీ టి. జీవన్ రెడ్డిః నేను అడిగేది ప్రభుత్వం తమ ప్రకటనకు కట్టుబడి ఉంటుందా? దానికి భిన్న ంగా అధికారులు ప్రవర్తిస్తే వారి మీద తీసుకోబోయే చర్య ఏమిటి? అది చెప్పండి. ఇంకేం అవసరం లేదు. ప్రభుత్వం సభలో చెప్పేదొకటి, బయట చేసేదొకటిగా ఉంటే ఇక్కడ చర్చ ఎందుకు? కార్మిక మంత్రిగారు సభలో ఉన్నారు. వారిని చెప్పమనండి. జహీరాబాదులో ఏం జరిగిందో వారిని చెప్పమనండి. మండల పరిధిలో గల ఒక గ్రామానికి ఇటీవల అయిదారు రోజుల పాటు కరెంటు సరఫరా నిలిపివేస్తే, కార్మిక శాఖ మంత్రిగారు జహీరాబాదు వెళ్లినప్పుడు వారితో మొరపెట్టుకున్నారు. మంత్రిగారు స్థానిక అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌ను పిలిచి అడిగితే బిల్లులు కట్టలేదని, నిలిపివేశామని చెబితే ఆశ్చర్య పోవడం మంత్రిగారి వంతయింది.

(అధికార పక్షం నుండి అంతరాయం)

కార్మిక మంత్రిగారు సభలో ఉన్నారు. వాస్తవమో, కాదో వారిని చెప్పమనండి. వాస్తవాలు ఒక విధంగా ఉంటే....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః ఇన్ని సంవత్సరాల నుంచీ 304 నిబంధన క్రింద చర్చలు చేస్తున్నాము. ఒక గౌరవ సభ్యుడు తాను మాట్లాడను అంటే, వేరే సభ్యుడిని పిలవండి. This is not the way. House can not be held for ransom. వారి పార్టీ తరఫున నాన్ సిగ్నిటరీని వారు మాట్లాడడానికి డిసైడ్ చేశారు. దానిని మేము క్వశ్చన్ చెయ్యము. సిగ్నిటరీ కాకపోయినా వారికి ఇచ్చారు. వారికి కావలసింది వారు రెయిజ్ చెయ్యాలి. మంత్రిగారు ఆన్సర్ చెబుతారు. క్రాస్ ఎగ్జామినేషన్‌కి ఇది కోర్టు కాదు. ఆయన రెయిజ్ చెయ్యను అంటే, వేరే మెంబర్‌ను పిలవండి. We will go ahead..

శ్రీ టి. జీవన్ రెడ్డిః గౌరవ మంత్రిగారి పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. మేము అడిగేది, వారి ప్రకటనకు వారు కట్టుబడి ఉంటారా అని. అంతకంటే వేరే ఏమీ లేదు. మెదక్‌లో జహీరాబాదే కాదు, అదిలాబాద్ జిల్లాలో నిర్మల్ మండలంలో ఒక దళిత యువకుడు వ్యవసాయ, గృహ విద్యుత్ బిల్లులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో బిల్లులు కట్టలేకపోతే, విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఈస్టర్న్ డిస్ట్రిబ్యూషన్ పరిధిలో ఇదే పరిస్థితి ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో కరవు ఉంటే మాకేమిటి, ఎట్లాగయినా బిల్లులు వసూలుకు చేస్తామంటారు. పత్రికలు వాస్తవాలను బయటకు తెస్తున్నాయి. ఇదొకటే కాదు. 'వార్త, ఈనాడు, జ్యోతి'' కూడా ప్రచురిస్తున్నాయి. మరొక ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే రాష్ట్రంలో గల కరవు పరిస్థితుల వల్ల రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోడానికి బిల్లులు వసూలు చెయ్యడం నిలుపు చెయ్యాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ఒక వైపు చెబుతారు. రాష్ట్రంలో కరవుతో ప్రజలు అల్లాడుతున్నారని తెలిసినా విద్యుత్ బకాయిలు నిర్బంధంగా వసూలు చెయ్యరాదని చెప్పినా మరొక వైపు ఎ.పి. ట్రాన్స్‌కో సి. ఎం.డి రేచల్ ఛటర్జీ చేసిన ప్రకటన చూస్తే బలవంతంగా వసూలు చేస్తున్నారనేది స్పష్టమవుతోంది. గత సంవత్సరం విద్యుత్ బకాయిలు రు. 684 కోట్లు వసూలు చేశారని, ప్రస్తుతం రు. 717 కోట్లు వసూలు చేశామని వారన్నారు. 17 శాతం గత సంవత్సరం కంటే ఇంక్రీజ్ అయింది. ఇదీ కరవు కాలంలో వసూలు చేశారు. ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన ఎక్కడుంది? మేము కోరేది, ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న కరవు కారణంగా రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రత్యేకంగా ఏ విధంగా కరవు సహాయక చర్యలను చేపట్టబోతున్నారు అనేది ఇంత వరకూ చెప్పలేదు. పశువులక నీరు తాగించడానికి, మనుషులకు నీరు అందించడానికి ఉపయోగిస్తున్న విద్యుత్ మోటార్లను బిల్లులు కట్టలేదని చెప్పి, కట్ చెయ్యకుండా వాటిని కొనసాగించాలని కోరుతున్నాను. అంతకంటే ఏమీ లేదు. ఈ మధ్యన కొల్లాపూర్ ఎం.ఎల్.ఎ కృష్ణారావుగారు దీపెనగళ్ల మండలంలో అక్కడి ఎ.ఇ వందల సంఖ్యలో స్టార్టర్లు,వైర్లు, కరెంటు మోటార్లు తీసుకుపోయి బావిలో పడేస్తే, ఇది అన్యాయం కదా, ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదు, వారి స్టార్టర్లు వారికి ఇచ్చేయాలని కోరితే, ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా ఆటంకపరిచారని చెప్పి ఐ.పి.సి. 353 క్రింద కేసు పెట్టారు.

(ఇంటరప్షన్స్)

సెక్షన్ 353 అంటే ఏమిటి? ఎవరయినా విధి నిర్వహణలో ఉండగా ఆటంకం చేస్తే వర్తిస్తుంది. కానీ ఇక్కడ ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తిస్తుంటే,ఆ విషయం అడగడం తప్పా? స్వయంగా ముఖ్యమంత్రిగారే ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా ఉద్యోగులు వ్యవహరిస్తే, వారిని నిలదీయండని చెప్పారు. వాస్తవాలు చూడాలి. ముఖ్యమంత్రిగారు అనడమే కాదు, పోలీసు మాన్యువల్ కూడా చెబుతోంది. ఎవరయినా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, దానిని నిలుపుదల చెయ్యడానికి, అక్కడ గల పౌరుడెవరయినా ప్రయత్నం చేస్తే తప్పు లేదు. శాసన సభ్యుడి మీద కేసు పెట్టడం కాదు, సంబంధిత విద్యుత్ అధికారి మీద కేసు పెట్టాలి. ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా వైర్స్ సీజ్ చేశారు. స్టార్టర్స్ సీజ్ చేస్తే, అది దొంగతనం క్రిందకు వస్తుంది. సెక్షన్ 379 ఎట్రాక్ట్ అవుతుంది. ఆ ఎ.ఇ మీద చర్య తీసుకోవాలి. బాధ్యత గల ప్రజాప్రతినిధిని జైలులో పెడితే సమస్య పరిష్కారం అవుతుందా? ఇది గౌరవం అవుతుందనుకుంటే ఎట్లా? ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం ఇదేనా? దీని వల్ల సమస్య పరిష్కారం కాదు.
మ 12.30

అధ్యక్షా, ఈ సమస్య కరవు ప్రాంతాలలో ఉన్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవాలని. వాస్తవంగా ఈ కరెంటు బిల్లుల బకాయిలు ఎందుకు పేరుకుపోతున్నాయి అన్నది దయచేసి ఆలోచన చేయండి. ఆంధ్ర రాష్ట్రంలో రెండు రకాల రైతాంగం ఉన్నారు. ప్రాజెక్టుల ద్వారా సాగు నీటి సౌకర్యం పొందుతూ కేవలం రు.202 లు నీటి పన్ను చెల్లించి నీరు పొందుతున్న రైతాంగం ఒకవైపు ఉంటే ఇంకో వైపు ఈ విధమైన సాగునీటి సౌకర్యం ప్రభుత్వం చేత కల్పించలేక విధిలేక భూగర్భ జలాలపైన ఆధారపడి ఆ జలాన్ని వెలికితీయడానికి పెద్ద ఎత్తున పైప్‌లైన్స్ వేసుకుని, కరెంటు మోటార్లు పెట్టుకుని దాదాపు లక్ష రూపాయల పెట్టుబడి

పెట్టుకున్న రైతు ఒకవైపు ఉంటే ఆ రైతాంగాన్ని ఆదుకోవడానికి కనీసం ఉచిత విద్యుత్ సరఫరా చేయమని కాంగ్రెస్ పార్టీ కోరుతుంటే మేము రాజకీయం చేస్తున్నాము అంటున్నారు.

ఇవ్వాళ ఈ ప్రాజెక్టుల కోసం వెచ్చించే వ్యయం ఏదైతే ఉన్నదో మీరు ఏ ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చి ఈ ప్రాజెక్టులు నిర్మాణం చేస్తాము అంటున్నారో ఈ వ్యయ భారం ఈ కరవు ప్రాంతంలో ఉన్నటువంటి, మెట్ట ప్రాంతంలో ఉన్నటువంటి కరెంటు బావులతో వ్యవసాయం చేసే రైతాంగం పైన పడడం లేదా? ఎటువంటి సాగునీటి సౌకర్యం పొందలేకపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి మీరు ఉచిత విద్యుత్తు సరఫరా చేయమని అడుగుతుంటే దానిలో తప్పేమిటి? ఎ.పి ట్రాన్స్‌కో కు రాయితీలు కల్పించడానికి దాదాపు సంవత్సరానికి రు.12, 13 వందల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. డెఫినిట్‌గా మేము దానిని కాదనడం లేదు. మీరు ప్రస్తుతం కల్పిస్తున్న రాయితీకి అదనంగా రు.300 కోట్లు రాయితీ కల్పిస్తే ఈ బిల్లుల వసూలు సమస్య రాదు. పూర్తిగా ఉచితంగా విద్యుత్ సరఫరా చేయవచ్చు. యావత్ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి కరవు బారిన పడిన రైతాంగాన్ని ఆదుకోవడానికి విద్యుత్ మోటారుతో వ్యవసాయం చేసుకునే రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం రు.300 కోట్లు ఆర్థిక భారాన్ని మోసే పరిస్థితి లేదా? మీరు ఒకవైపు రాష్ట్రంలో ఉన్నటువంటి కరవు పరిస్థితిని ఎదుర్కోవడానికి కనీసం రు. 2000 కోట్ల ఆర్థిక సహాయం కావాలని చెబుతున్నారు. కేంద్ర సహాయక బృందం పర్యటించినప్పుడు మీరు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇవ్వాళ రాష్ట్రంలో నెలకొని ఉన్న కరవు పరిస్థితి దృష్ట్యా రైతాంగాన్ని ఆదుకోవడానికి రు.2000 కోట్లు కావాలని మీరు ఏదైతే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారో అందులో మీ వంతు బాధ్యత ఎంత అని ఆలోచన చేయవలసిన ఆవశ్యకత ఉన్నదా, లేదా? చెప్పండి. మీరు చేయవలసిన బాధ్యత మీరు నిర్వర్తించకుండా ప్రజానీకం పైన ఈ విధంగా భారం వేయడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను.

ఆనాడు 1994 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా దినానికి 13 గంటలు విద్యుత్ సరఫరా చేసి నిరంతరం రు.75 లు హార్స్ పవర్ మేము వసూలు చేస్తే – కాంగ్రెస్ పార్టీ రు.75 లు వసూలు చేస్తున్నది తెలుగు దేశం పార్టీ అధికారంలో వచ్చినట్లయితే రు.50 లకే విద్యుత్ సరఫరా చేస్తాము అన్నారు. పాపం ఎన్.టి. రామారావు గారు ఆ పెద్ద మనిషి స్వర్గస్థులు అయ్యి ఎక్కడున్నారో తెలియదు కాని – తెల్లవారి లేస్తే ఆ పెద్దమనిషి ఫోటోకు దణ్ణం పెట్టుకుంటారు కాని ఆయన చెప్పినది ఒక్క మాటైనా చేశారా? ఆయన రు.50 లకు హార్స్ పవర్ ఇస్తాము అని చెప్పి అధికారంలోకి వస్తే ఆయనను దించేసి నీవు అధికారానికి వచ్చావు.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

వచ్చి ఆయన ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా ప్రవర్తించడం సమంజసమా? 3 హెచ్.పి రు.250 లు అయితే 5 హెచ్.పి రు.450 లు ఉంది. రు.450 లు హెచ్.పి అంటే రు.2250 లు కరెంటు బిల్లు స్లాబ్ సిస్టం పైన ఉంది. ప్లస్ సర్‌ఛార్జ్ రు.250 లు. అంటే మొత్తం రు.2500 లు సంవత్సరానికి బిల్లు చెల్లించాలి. పారేది ఎంత అంటే ఎకరం, రెండు ఎకరాల కంటే నీరు పారదు. రైతు వ్యవసాయం చేసే పరిస్థితిలో ఉన్నాడా? దయచేసి మీరు చెప్పండి అధ్యక్షా. దురదృష్టం ఏమంటే కరెంటు మీటర్లు వారే పెట్టుకుంటున్నారు. వారు ఎవరంటే వెనుకబడిన తెలంగాణా, రాయలసీమ, ఉత్తర ఆంధ్ర రైతులు. ఈ వివక్ష ఎందుకో ఆలోచన చేయండి. రాష్ట్రంలో పారుతున్న 22 లక్షల విద్యుత్ మోటార్లు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న రైతాంగానికి పారుతోంది. దయచేసి మీరు దుర్వినియోగం చేసే వందల, వేల కోట్లు రూపాయలలో కనీసం రు.300 కోట్లు మీరు ఏ.పి ట్రాన్స్‌కోకు అదనంగా రాయితీ కల్పిస్తే యావత్ ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా కలుగజేసే అవకాశం ఉంది. మీరు ప్రజానీకానికి ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారో దేశానికి అంతా తెలుసు. నేషనల్ గేమ్స్ కాని, ఏది కాని మీరే ఆలోచన చేయండి. ఇవ్వాళ ఉన్న పరిస్థితి దృష్ట్యా కనీసం ఈ సంవత్సరం మొత్తం యావత్ ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్ మోటార్లు వాడే రైతాంగం యొక్క విద్యుత్ బిల్లులు మాఫీ చేయండి అని మేము కోరుతున్నాము. పెండింగ్ బిల్లులు వసూలు చేయము అని

మీరు అన్న మాటల మీద ప్రజానీకం విశ్వాసం కోల్పోయింది. మీ మాటలు ఎవరూ నమ్మరు. వాస్తవంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఇవ్వాళ వసూళ్లు నిలిపివేసినా మళ్లీ రైతాంగం పైన భారం పడే అవకాశం ఉంది.

శ్రీ ఎన్. స్వామిదాస్:– పంజాబ్ రాష్ట్రం గురించి చెప్పండి.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి:– పంజాబ్ గురించి ఎందుకు మాట్లాడతావు? మనం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాం. దానిని గురించి చెప్పు. ఇవ్వాళ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితులు దేశంలో మరెక్కడా లేవు. I am very clear on my point. మన దగ్గర అన్నీ ఉన్నాయి కాని అల్లుని నోట్లో శని అన్నట్లు మన పక్కనే ఉన్న గోదావరి పుష్కలంగా పారుతోంది. దయచేసి గోదావరి నదిపై సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతి పొందిన ప్రాజెక్టులు, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కాని, ఎల్లంపల్లి ప్రాజెక్టు కాని, శ్రీరామ్‌సాగర్ స్టేజ్–2 కాని మీరు కట్టండి. ఏ ఇబ్బందీ లేదు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల మీరు ప్రాజెక్టులు కట్టండి. భీమా ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు కట్టండి. ఈ సమస్యలు రావు.

(అంతరాయం)

1995 లో ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టక ముందు ఈ రాష్ట్రానికి ఉన్న అప్పు ఎంత? ఇవ్వాళ ఉన్న అప్పు ఎంత? ఆనాడు రు.8000 వేల కోట్లు ఉంటే ఈవేళ రు.52 వేల కోట్లు ఉంది. రు.44000 కోట్ల అప్పు భారం ఆంధ్ర రాష్ట్రం ప్రజానీకం పైన ఉన్న అప్పులో భాగంగా కనీసం ఈ రు.300 కోట్లు కలిపితే ఎంత?

(శ్రీ గద్దె బాబూరావు నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బాబూరావు గారు కూర్చోండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– నేనేమీ తప్పు మాట్లాడడం లేదు. మా డిమాండ్ ఒక్కటే. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మెట్ట ప్రాంత రైతాంగం, ఏ ప్రాంతం వారు కాని తెలంగాణా కాని, రాయలసీమ కాని, ఉత్తర ఆంధ్ర కాని, కోస్తా కాని ఎక్కడైతే ఈ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడితో వేల కోట్ల రూపాయలు పెట్టుబడితో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి సాగునీటి సౌకర్యం పొందుతున్న రైతాంగంతో సరిసమానంగా సౌకర్యం పొందడానికి ఉచిత విద్యుత్ సరఫరా చేపడితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది తప్ప అంతవరకూ ఏదీ పరిష్కారం జరగదు. మీరు ఉచిత విద్యుత్ సరఫరా సౌకర్యాన్ని అమలు పరచాలని కృష్ణారావు గారు జైలుకు వెళ్లి వారం రోజులయింది. మాకు ఇబ్బంది లేదు. అవసరం అయితే ఆయన ప్రాణం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇవ్వాళ పేద ప్రజానీకం హక్కులను కాపాడడానికి తన ప్రాణాలు పోయినా ఫర్వాలేదు అనుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి జన్మ భూమి కార్యక్రమాలలో అధికారులను నిలదీసిన దానిలో 10 వ శాతం కూడా కృష్ణారావు గారు చేయలేదు.

మ. 12.40

జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ఈ రకంగా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారులను ఏవిధంగా మానసికంగా క్షోభపెడుతున్నారో, యిన్సల్ట్ చేస్తున్నారో గమనించవలసిందిగా కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

( కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ లేచి నిలబడ్డారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్, అందరూ కూర్చోండి. జీవన్‌రెడ్డిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఉన్నమాటంటే మీరు ఉలికిపడతారని నేను ముందుగానే చెప్పాను. ''ఈ చర్చ అంతా ఎందుకు? మీరు మీ ప్రకటనకు కట్టుబడి వుండండి. ఈ ప్రకటనకు భిన్నంగా అధికారులు ప్రవర్తించినట్లయితే వారిపై ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పండి. చర్చలు ఎందుకు '' అని నేను ముందే చెప్పాను. కాదు, చర్చించండి అని వారన్నారు. చర్చిస్తూ వుంటే, ఉలికిపాటు ఎందుకయ్యా? వాస్తవాలు చెబుతూ వుంటే గ్రహించలేకపోతే ఎలా? ముఖ్యమంత్రిగారు జన్మభూమి కార్యక్రమంలో తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ఎంతోమంది అధికారులను నిలదీయడం మీరు చూస్తూనే వున్నారు. ఏలూరు యస్ఇ మానసిక క్షోభకు గురియై హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు. మీరు అనుమతి యిచ్చినట్లయితే -- The Chief Minister is liable to be prosecuted under section 306 of I.P.C. దేవేందర్ గౌడ్ గారిని ఇండియన్ పీనల్ కోడ్ తెప్పించుకొని చూడమనండి. ఆ అధికారి చనిపోయినందుకు -- he is liable to be prosecuted.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: జీవన్ రెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, నేను అబద్ధం చెప్పడం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను ఏదయినా అన్‌పార్లమెంటరీగా మాట్లాడినట్లయితే, అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడినట్లయితే రికార్డుల నుండి తొలగించడమే కాకుండా నాపై చర్య కూడా తీసుకోండి. స్వయంగా ముఖ్యమంత్రిగారి ప్రవర్తన వల్ల ఆ యస్ఇ గారు హృద్రోగంతో చనిపోయారు.

( కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: అందరూ కూర్చోండి. ఇప్పటికే ఆయన చాలాసేపు మాట్లాడారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రంలో వున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రయత్నం చేయండి. ఆయకట్ రైతాంగానికి , నాన్ ఆయకట్ మెట్ట రైతాంగానికి మధ్య వున్న వివక్షను తొల గించడం కోసం దయచేసి మీరు విద్యుత్ బిల్లుల వసూలును నిలిపి వేయండి. అంతే కాకుండా పూర్తిగా రైతాంగానికి ఉచిత విద్యుత్ సరఫరాం చేయండి. అప్పుడే రైతాంగం యొక్క ఆకలి మంటలు చల్లారతాయి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మన రైతాంగం సమస్యల కొరకు జైల్లో వున్న కృష్ణారావు గారిని బేషరతుగా విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. సంబంధిత ఎఇపై చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: '' ముఖ్యమంత్రిగారిని ప్రాసిక్యూట్ చేయాలి'' అని ఏదయితే వారన్నారో, ఆ మాటలను బేషరతుగా విత్‌డ్రా చేసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఏవయినా పర్టిక్యులర్ యిష్యూస్ వుంటే చెప్పమనండి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది . సభను ప్రొవోక్ చేయడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారిపై ఆ రకంగా సత్యదూరమైన ఆరోపణలు చేయడం మంచిది కాదు . వారిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: జీవన్‌రెడ్డిగారూ, అరగంట కంటే ఎక్కువే మాట్లాడారు. ఇంకా చాలామంది స్పీకర్స్ వున్నారు. గవర్నర్స్ అడ్రెస్‌పైన కూడా మాట్లాడ వలసి వుంది. మీరంతా కోఆపరేట్ చేయాలి. చెప్పిందే చెబితే ఎలా?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

304 నిబంధనకు సంబంధించి ఇంత టైమ్ తీసుకుంటే ఎలా?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇంకా మీవారే చాలామంది మాట్లాడవలసిన వారు వున్నారు. ఇంకా ఎంతసేపు మాట్లాడతారు?

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి: రికార్డ్స్‌లో అంతా వున్నది. మేముం ఏమి మాట్లాడామో రికార్డ్స్ చూడండి. ఏదీ పక్కకు పోలేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఏదయినా అన్‌పార్లమెంటరీ వుంటే రికార్డులు చూసి తొలగిస్తాను. అందరూ కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఒక యింపార్టెంట్ యిస్యూ పైన 304 నిబంధన క్రింద నోటీస్ యిచ్చారు. ఇష్యూకు సంబంధించి వారు డిస్కస్ చేయడంలో మాకు అభ్యంతరం లేదు. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయి జవాబు రాబట్టుకోవడం కోసం ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. సబ్జెక్ట్ గురించి మాట్లాడే సందర్భంలో వారు అనేక రకాల మాటలు మాట్లాడుతున్నారు. అయినా మేము నోట్ చేసుకుంటున్నాము. సబ్జెక్ట్‌కు సంబంధించి జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నారు. అధ్యక్షా, రాష్ట్రంలో ఒక ఎంప్లాయి చనిపోతే , దానికి ముఖ్యమంత్రిని బాధ్యునిగా చేసి వారిపై ఐపిసి 306 క్రింద కేసుపెట్టాలని వారు మాట్లాడడం సబబు కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శాసనసభ ప్రొసీడింగ్స్ గురించి తెలియకుండా రాజకీయాల్లోకి ఈరోజే వచ్చి మాట్లాడుతున్నారంటే ఫరవాలేదు. జీవన్‌రెడ్డిగారుట అనుభవం వున్న వ్యక్తి. ఆయన స్వయంగా లాయర్. ఈ విధంగా ముఖ్యమంత్రిగారి మీద ఐపిసి 306 క్రింద కేసు పెట్టాలని శాసనసభలో చెప్పడం ఎంతవరకు భావ్యం ? దానిపై మేము అభ్యంతరం తెలుపుతున్నాము. He himself is a lawyer. It is not the way of talking like that. ముందు మీరు విత్‌డ్రా చేసుకోండి. తరువాత ఏమి మాట్లాడినా జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నాము. బాధ్యతగల శాసనసభ్యులు యిలా అంటే ఎలా? ఈ రకంగా చేస్తూ పోతే రోజూ ప్రభుత్వంపై కేసులు పెట్టడం తప్ప రెండో పని వుండదు. ఇది ప్రాపర్ కాదు. This kind of things are not proper. విత్‌డ్రా చేసుకుంటే వారికి హుందాగా వుంటుంది. నేను గౌరవ శాసనసభ్యునికి విత్‌డ్రా చేసుకోవలసిందిగా అపీల్ చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జీవన్‌రెడ్డిగారూ, ఇంకా చాలామంది స్పీకర్స్ వున్నారు. మంత్రిగారు జవాబు చెప్పవలసి వున్నది. గవర్నర్స్ అడ్రెస్ పైన కూడా డిస్కషన్ వుంది. ఈ విధంగా ప్రొలాంగ్ చేస్తే ఎలా? ప్లీజ్ కంక్లూడ్. ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: కృష్ణారావు గారు, ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా మీ అధికారులు ఎందుకు ప్రవర్తిస్తున్నారని అడిగితే, ప్రభుత్వం ఎందుకు తప్పు చేస్తోందని ప్రశ్నిస్తే అతనిపైన ఐపిసి 353 క్రింద -- obstructing the public servant from discharging his lawful duties. ముఖ్యమంత్రిగారు జన్మభూమి సమావేశాల సందర్భంగా, అధికారులు మానసిక క్షోభకు గురయ్యే విధంగా ప్రవర్తించారు. ఒక ఉన్నతోద్యోగి అయిన యస్ఇ హృద్రోగానికి గురయ్యే విధంగా మాట్లాడి ఆయన చావుకు కారణం అవుతే, చట్టప్రకారం చర్య తీసుకోవాలని మేము కోరుతే దాన్ని తప్పంటే ఎలా? మీరే చెప్పండి.
మ.12.50

ఇది నేను అనడం లేదు. మొత్తం ఇంజనీరింగ్ స్టాఫ్ అంటున్నారు. వారు పెన్ డౌన్ స్ట్రైక్ చేసి పనులన్నింటిని స్థంభింపచేశారు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏమైన చట్టానికి అతీతులా? గౌరవ ముఖ్యమంత్రిగారి వ్యవహార శైలి వల్ల ఒక ఎస్.ఇ. చనిపోయాడని చెపితే అది తప్పా? ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్.

SRI T.JEEVAN REDDY : That is left to your goodself. కాబట్టి కరవుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి గాను మీరు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తాం అని ఒక ప్రకటన చేస్తే, రైతాంగం ఎంతో సంతోషపడుతుంది. అదే విధంగా కృష్ణారావుగారిని భేషరతుగా విడుదల చేయాలి. అదే విధంగా సంబంధిత ఏ.ఇ. మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను......

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. 304 క్రింద గౌరవ జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అసలు విషయాన్ని పక్కదోవ పట్టిస్తూ, చర్చను పక్కదోవ పట్టిస్తూ వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ, ముఖ్యమంత్రిగారిని ప్రాసిక్యూట్ చేయాలని చెప్పారు. ప్రాసిక్యూట్ చేయాలనుకొంటే మీరు కోర్టుకు వెళ్లండి........

(శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు నుండి అంతరాయం )

నువ్వు కూర్చోవయ్యా . అధ్యక్షా, అసలు ఈ రాష్ట్రంలో ఈ దౌర్భాగ్య పరిస్థితికి కారణమైన స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి సరైన చర్యలు తీసుకోకుండా ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ నాయకులందరికి ఉరిశిక్ష వేయాలని కోరుతున్నాను. ముందు వారిని ప్రాసిక్యూట్ చేయాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఈనాడు తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసిన వారిని ముందుగా ప్రాసిక్యూట్ చేయాలని కోరుతున్నాను. అప్పుడు ఈ రాష్ట్రం బాగు పడుతుందని మనవి చేస్తున్నాను......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్ సుబ్బారాయుడుగారు రిప్లయ్ ఇవ్వండి.....

శ్రీ టి. జీవన్ రెడ్డి : బుచ్చయ్య చౌదరిగారు ఇదిగో ఈ పేపర్ చూడండి..... ఇందులోనే వ్రాశారు.....

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరీ నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : బుచ్చయ్య చౌదరిగారు కూర్చోండి...

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాల్లో చెప్పారు పని చేయని అధికారులను నిలదీయమని. దానికి, కృష్ణారావుగారి కేసుకు ఎంతో తేడా ఉంది. కృష్ణారావు ఉదయం ఆరున్నరకే ఏ.ఇ. ఇంటికి వెళ్లి కారులో కూర్చోబెట్టుకొని తీసుకొనిపోయి నడిరోడ్డులో ప్రజల ముందు పెట్టి నిలదీసి, అవమానం చేశాడు......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, ఈ విధంగా చేయడం వారికి అలవాటే. నిన్ననే పులివెందులలో మా కార్యకర్తలు ఇద్దరిని చంపారు. దానికి వారు బాధ్యత వహించవలసిన అవసరం లేదా? ఏ కేసులు మీ మీద పెట్టాలి? సాక్షాత్తు ప్రతిపక్ష నాయకుడు అక్కడ రిప్రజెంట్ చేస్తున్నాడు. అక్కడ మా పార్టీ కార్యకర్తలు ఊచకోతకు గురవుతున్నారు. ఏమన్నా అంటే దమ్ము ఉంటే కేసులు పెట్టుకోండి అంటాడు. అయితే పనిచేయని అధికారులను నిలదీయమని ముఖ్యమంత్రి చెప్పారే కాని, మీలా అధికారుల మీద దౌర్జన్యం చేయమని ఎక్కడా చెప్పలేదు అని మీకు మనవి చేస్తున్నాను. వాళ్ల ఎం .ఎస్.ఆర్ . అంటున్నాడు తన్నండని. అదీ కాంగ్రెస్ సంస్కృతి. ఎవరి మీద లేనన్ని 420 కేసులు వాళ్ల మీదే ఉన్నాయని కూడ ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.......

SRI PONNALA LAKSHMAIAH : What happened to the dignity ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మంత్రులు, ముఖ్యమంత్రులు అయి, దిగిపోయిన తరువాత కూడ వాళ్లకు ప్రొటెక్షన్ ఇస్తూ ఉంటాం . కారణం ఏమిటంటే, ఎవరైన రూలింగ్‌లో ఉన్నప్పుడు వాళ్లు తీసుకొన్న డెసిషన్స్ వల్ల, పాలసీల వల్ల నష్టపోయిన వారు ఉంటారు. వాళ్లు విత్ వెంజెన్స్ ఏదైన చేస్తారేమోనని మాజీలకు ప్రొటెక్షన్ ఇస్తారు. మనం ఇక్కడ చాలాసార్లు మాట్లాడినపుడు పలానా ఆఫీసర్‌ను సస్పెండ్ చేయమంటాం . లేకపోతే ఇంకొక డెసిషన్ తీసుకొంటాం . ఇక్కడ పాస్ చేసిన చట్టం వల్ల కొంత మంది ఆర్థికంగా నష్టపోయి ఉండవచ్చు. అయితే అంత మాత్రంచేత తరువాత జరిగేటటువంటి వాటికి మనమే బాధ్యులం అనే అభిప్రాయాన్ని కల్గిస్తే , అప్పుడు వారు చెప్పినట్లుగా, దీనివల్ల ఉత్తరోత్తర దాని యొక్క నష్టం మనందరి మీద ఉంటుంది. అప్పుడు ఎవరూ డెసిషన్ తీసుకోలేరు. ఏ పనీ చేయలేరు. కాబట్టి అటువంటి వాటిని మనం ఇక్కడ చర్చించి,

అనవసరమైన తప్పుడు పద్ధతులకు సంకేతాలు ఇవ్వవద్దని మన జీవన్‌రెడ్డిగారికి చెపుతున్నాను. కాబట్టి ఆ రకంగా మనం మాట్లాడితే వాటిని తిరిగి మనకే ఉచ్చు పడే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ విధంగా మాట్లాడవద్దు. అనేక సార్లు ఫలానా ఆఫీసర్‌ను సస్పెండ్ చేయమంటాం . సస్పెండ్ చేసిన తరువాత, జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఆ విధంగా మాట్లాడిన వారందరికీ ఆ శిక్ష వర్తిస్తుందా? కాబట్టి ఆ రకంగా మాట్లాడవద్దు. దయచేసి చర్చ ఆ డైరక్షన్‌లో తీసుకొని పోకుండా ఉంటే బాగుంటుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : సార్ ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ......

SRI N. INDRASENA REDDY : I have not taken his name

శ్రీ టి. జీవన్ రెడ్డి : రికార్డులు చూడండి సార్....

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు(కడియం) : సార్, సందర్భాన్ని మార్చి చెప్పారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : సార్, ఇంత ఏకపక్షకంగా పోతే ఎట్లా సార్?

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, 304 క్రింద ఈనాడు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కరవు పరిస్థితుల నుండి వారిని కాపాడేందుకు గాను బలవంతపు విద్యుత్ బకాయిల వసూళ్ల ఆపివేయాలంటూ, రైతాంగానికి అన్యాయం జరుగుతున్నదని అంటూ, గౌరవ సభ్యులు తమ ఆందోళనను చాల తీవ్రంగా వ్యక్తపరిచారు.

ఈ విషయమై గౌ.సభ్యులకు మనవి చేసేదేమిటంటే, ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కరతాళధ్వనులు )

అదే విధంగా వసూళ్ల విషయానికి వస్తే, రైతుల నుండి చాల బలవంతంగా విద్యుత్ బకాయిలు వసూళ్లు చేస్తున్నారని గౌరవ సభ్యులు తమ ప్రసంగంలో చెప్పడం జరిగింది. కాని ఆ విధంగా మన రాష్ట్రంలో ఎక్కడా జరగడం లేదు. బహుశా, వేరే రాష్ట్రాల్లో ఎక్కడైనా జరిగిందేమో నా దగ్గరైతే పూర్తి సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు అని మీకు తెలియపరుస్తున్నాను.

మ. 1.00

ఈనాడు చూస్తే, గత సంవత్సరం ఒక్క డిసెంబరు నెలలోనే రూ.61 కోట్ల 40 లక్షలు మనం రైతుల వద్ద నుంచి వసూలు చేయడం జరిగింది. కాని ఈ సంవత్సరం అదే డిసెంబరు నెలలో కేవలం రు.14 కోట్ల 16 లక్షలు మాత్రం మనం వసూలు చేయడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం జనవరి లో రూ.37 కోట్ల 58 లక్షలు మనం వసూలు చేస్తే ఈ సంవత్సరం జనవరిలో రూ.12 కోట్ల 66 లక్షలు మాత్రమే మనం రైతుల నుంచి వసూలు చేయడం జరిగింది. గడచిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ఇంత వ్యత్యాసం ఉంది. మరి బలవంతపు వసూళ్లు చేసి వుంటే కనీసం గత సంవత్సరం కలెక్షన్సు ఈనాడు వచ్చి ఉండేవి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా చెబుతున్నారు. ఎట్టి పరిస్థితులలో రైతుల విషయంలో బలవంతపు వసూళ్లు చేసే ప్రసక్తి లేదని ఖచ్చితంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ విధంగా ముందుకు సాగుతున్నాం. దానికి

నిదర్శనమే ఈ తక్కువ వసూళ్లు. నిజానికి నూటికి నూరు శాతం వసూలు చేసివుంటే కలెక్షన్సు బాగా ఎక్కువ ఉండేవి. రైతు సోదరులు ప్రభుత్వపరంగా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. వారు మోటార్సు తీసుకువచ్చి, కనెక్షన్సును తాత్కాలికంగా నిలుపుదల చేయమంటే వారి మీద ఒక్క పైసా కూడా భారం మోపకుండా, తిరిగి వారెప్పుడు అడిగితే అప్పుడు కనెక్షనును పునరుద్ధరించే అవకాశం కల్పించాము. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 35,347 మంది రైతులు సద్వినియోగం చేసుకున్నారీ అవకాశాన్ని. మరి బలవంతపు వసూళ్లు చేసి వుంటే ఈ సౌకర్యం ఎందుకు కల్పిస్తామని ఆలోచన చేయాలి. ముఖ్యంగా ఈనాడు సర్‌ఛార్జీని రైతుల విషయంలో రూ.74 కోట్లు ప్రభుత్వ పరంగా రద్దు చేయడం జరిగింది. అన్ని రకాలుగా, అన్ని విధాలుగా రైతాంగం విషయంలోఎక్కడా ఇబ్బంది కలగకూడదని, నూటికి నూరు శాతం న్యాయం జరగాలని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. అదే విధంగా పవర్ సెక్టారులో ఇన్‌వెస్టు చేస్తున్నాం. రైతాంగం విషయంలో పవర్ సెక్టారును ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నం చేస్తోందో చెప్పడానికి రెండు, మూడు విషయాలు చెబుతాను.

మీరేం చేశారో, మేము ఏం చేశామో చెబుతాను, వినండి. గడచిన 40 సంవత్సరాలలో 4,041 మెగావాట్ల పవర్ జనరేషను ఉత్పత్తి చేస్తే మేము 11 సం.ల కాలంలో 4,900 మెగావాట్లను జనరేట్ చేసిన విషయాన్ని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. మీరు ఒక్క సబ్ స్టేషనును కూడా నిర్మాణం చేయకపోతే మేము రమారమి 45 సబ్ స్టేషన్సును నిర్మాణం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మీరు 40 సంవత్సరాల కాలంలో 320 కెవి 39 కడితే మేము 11 సంవత్సరాల కాలంలో 220 కెవి 34 ఏర్పాటు చేశాం . 40 సం.ల కాలంలో 132 కెవి మీరు 90 ఏర్పాటు చేస్తే మేము 11 సం.ల కాలంలో 100 ఏర్పాటు చేశాం. 33 కెవి సబ్ స్టేషన్సు 980 మీరు కడితే మేము 1053 ఏర్పాటు చేశాం. డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు విషయం చూస్తే 40 సంవత్సరాలలో మీరు ఒక లక్షా 795 కడితే మేము 11 సంవత్సరాలలో ఒక లక్షా 29 వేల, 562 ఏర్పాటు చేశాం. అగ్రికల్చర్ కనెక్షన్సు 40 సం.లలో మీరు కేవలం 10 లక్షల 88 వేలు ఇస్తే, కేవలం మేము 11 సం.ల కాలంలో 11 లక్షల 91 వేల 498 ఇచ్చాం. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.2 వేల 969 కోట్లు మీరు ఖర్చు చేస్తే, మేము 7 వేల 266 కోట్లు ఖర్చు చేశాం. ముఖ్యంగా 1995 నాటికి పెర్‌క్యాపిటా కన్సంప్షన్ 384 యూనిట్సు ఉంటే ఈనాడు 2000 నాటికి అది 510 యూనిట్సుగా పెంచడం జరిగింది. జెన్కో పిఎల్‌ఎఫ్ 87.7 శాతం భారతదేశంలో ఉంటే ఎన్‌టిపిసీలో అది 81 శాతం ఉంది. ఆల్ ఇండియా ఏవరేజ్ 71 శాతం ఉంది. అదే విధంగా డిమాండు కలెక్షన్సు చూస్తే మేము కొంతవరకూ పెంచడం జరిగింది. అదేవిధంగా ఎక్కడా రైతాంగానికి ఇబ్బంది కలిగించే పరిస్థితి లేదు.........

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఆయన సమాధానం ఏమిటో, ఈ 304 ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఈ సమస్య రైతాంగానికి సంబంధించిన కరెంటు బకాయిలకు సంబంధించింది. కరువు కాలంలో రైతులు బకాయిలు కట్టే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఉత్తర్వు అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వు ఖచ్చితంగా అమలు చేస్తారా లేదా? మీ హామీని నిలబెట్టుకుంటారా లేదా? మీరు వయెలేట్ చేసిన వారి మీద ఏం చర్యలు తీసుకుంటారు అనేది ఒకటి. రెండవది, ఇన్ని రకాల ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటూ వుంటే, కనీసం ఇప్పటికైనా ఉచిత విద్యుత్తు ఇస్తారా లేదా? మూడవది, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు నిలదీయమంటే శాసనసభ్యుడు నిలదీస్తే ఏ విధమైన తప్పు లేకుండా ఆయనను అరెస్టు చేశారు. ఆయనను బేషరతుగా ప్రభుత్వం క్షమాపణ చెప్పి విడుదల చేస్తుందా లేదా? ఈ మూడు సమస్యలకు సమాధానం చెప్పండి. ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్సు కట్టారో ఎప్పుడెన్ని కట్టారో అది కాదు. అప్పుడు 13 గంటల కరెంటిస్తే 18 గంటలు ఇవ్వాలని కోరిన ఈ ముఖ్యమంత్రి ఈవాళ 13 గంటలు కాదు 9 గంటలు కాదు, 7 గంటలు కాదు, 5 గంటలు కాదు, 3 గంటలు కూడా ఇవ్వడం లేదు. మేము అడిగిన దానికి జవాబు చెప్పమనండి.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, నేను ఎక్కడా గౌ.సభ్యులు చెప్పిన 304కే కన్‌ఫైన్ అయి వున్నాను. వేరే విధంగా వెళ్లాలని గాని, రాజకీయం చేయాలని గాని లేదు. రాజశేఖర రెడ్డి గారు రైతులకు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

మ 1 . 10

నూటికి నూరు శాతం రైతాంగం ఉండే ప్రాంతాలలో సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మలు, లైన్స్ ఇంప్రూవ్‌మెంట్ వంటి నేను చెప్పిన డెవలప్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . 1995-96 సంవత్సరానికి గాను రు 1259 కోట్లు ప్రభుత్వపరంగా ఖర్చుచేశాము . 96-97 లో రు 850 కోట్లు, 97-98 లో రు 1255 కోట్లు, 98-99 లో రు 2648 కోట్లు, 99- 2000 లో రు 2690 కోట్లు రైతులకు వెచ్చించడం జరిగింది .

శ్రీ జె సి దివాకర రెడ్డి : సమయం వృధా కావద్దని మీద్వారా మంత్రిగారిని మేము స్పష్టంగా కోరింది ఏమిటంటే, రైతులు బకాయిలు చెల్లించలేకపోతున్నారు, దానితో మీరు వారి కనెక్షన్లు తీసివేస్తున్నారు . గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో బకాయిలు వసూలు చేయము అని చెప్పారు . దానికి విరుద్ధంగా మీ అధికారులు బకాయిలు వసూలు చేస్తున్నారు . దీనిపై మీరు తీసుకుంటున్న చర్య ఏమిటి ? బకాయిలు లేకుండా ఉచితంగా కరంటు ఇస్తారా ? బకాయిలు ఆపివేస్తారా లేదా చెప్పండి . అది చెప్పకుండా ఈ సోది అంతా ఎందుకు ? ఇప్పటికి సమయం 1 . 10 అయింది . కాలయాపన చేయకుండా స్పష్టంగా సమాధానం చెప్పండి . మేము వసూలు చేస్తాము లేక చేయము అని చెప్పండి .

శ్రీ కోట శ్రీనివాస రావు (విజయవాడ-తూర్పు): అధ్యక్షా....

( కాంగ్రెస్‌పార్టీ వైపు నుండి నవ్వులు )

మీరు మాట్లాడేప్పుడు మమ్ములను విననివ్వరు . కనీసం మేము మాట్లాడేప్పుడయినా వినండి . ఇప్పుడు మనముందున్న చర్చ రైతులు కరంటు బిల్లులు కట్టడం గురించి తప్ప ఉచితకరంటు గురించి కాదు . దీనిమీద చెప్పాలంటే ఇద్దరు అడుక్కునేవాళ్లు రోడ్డు మీద వెళుతున్నారు . నీకు పది లక్షలు దొరికితే ఏమి చేస్తావు అని ఒకడిని రెండవవాడు అడిగాడు . వాటితో ఒక గుడిశె కట్టుకుని పెళ్లాంబిడ్డలతో హాయిగా ఉంటానని మొదటివాడు అంటూ నీవైతే ఏమి చేస్తావని రెండవ వాడిని అడిగాడు . ఆ పదిలక్షలకు తోడు ఇంకొక లక్ష అడుక్కుని సంపాదించి దానం చేస్తానని అన్నాడు . ఎందుకంటే దొరకని పది లక్షలు ఎవరికి దానం చేస్తే ఏమిటి ? పదవిలో వున్నవాళ్లు ఉచితంగా కరంటు ఇస్తామని అనడంలేదు . ఇది రైతుల సమస్య, కరంటు బిల్లులు కట్టలేకపోతే తదుపరిచర్య గురించి చెప్పవలసి ఉంది అంతేకానీ దీనిపై ముఖ్యమంత్రిగారు ఎలా పరిష్కారం చేస్తారు, లేకపోతే రాజశేఖర రెడ్డిగారు ఏవిధంగా పరిష్కారం చేస్తారు అని వద్దు అని మనవిచేస్తున్నాను . దీనిమీద చర్చించి, సీనియర్ అధికారులు, రాజకీయ నాయకులు వారి ఇబ్బందులను గురించి చర్చించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ జె సి దివాకర రెడ్డిగారు కొన్ని సూచనలు చేశారు . గౌరవసభ్యులకు చెప్పేహక్కు ఎప్పుడూ ఉంటుంది . కాదని అనడంలేదు . ప్రభుత్వం రిప్లయి ఇచ్చేప్పుడు మెంబర్లు రాసి ఇచ్చింది చదవాలనీ, లేకపోతే వారు చెప్పమన్నట్లుగా చెప్పాలని లేదు . మీరు అడిగిన వాటికి సరైన సమాధానం చెప్పలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అది ప్రభుత్వ బాధ్యత . దానిని నూటికి నూరు శాతం ఇంప్లిమెంట్ చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంఎల్‌ఏ గారి విషయం గురించి గౌరవనీయులు రాజశేఖర రెడ్డిగారు, మిగిలిన సభ్యులు అంతా కోరడం జరిగింది . మహబూబ్‌నగర్ జిల్లా విషయం ఒకసారి సభదృష్టికి తేదలచుకున్నాను . అక్కడ ప్రారంభం అయింది కనుక ఎక్కడ ఏ విధంగా జరుగుతుంది అనే విషయం మీద సింపుల్‌గా ఒకటి రెండు పాయింట్లు క్లారిఫై చేస్తాను . ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు, ఈ ఆర్థిక సంవత్సరంలోని ఇప్పటివరకు గడిచిన 9 మాసాల కాలంలో రు .

367 కోట్లు ఖర్చుచేయడం జరిగింది . అంతే కాకుండా మరొక రు 50 కోట్లు విలువచేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడం జరిగింది . అంటే ఈ సంవత్సరం లో ఇప్పటివరకు రు 415 కోట్లు ఖర్చుచేశామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఇంత ఖర్చు చేసి ఆ జిల్లాలో సబ్‌స్టేషన్లు, దీనిలో రు 107 కోట్లు వసూలు కాగా సుమారు రు . 300 కోట్లు వెచ్చించిన విషయం గౌరవసభ్యులు తెలుసుకోవాలని కోరుతున్నాను . ఇది వాస్తవం . మీరు వెరిఫై చేసుకున్నా కరక్టుగా ఉంటాయి . ఇక కొల్లాపూర్ ఎంఎల్‌ఏ గారి విషయానికి వస్తున్నాను . ఆ అసంబ్లీ సిగ్మెంట్‌కు సంబంధించి ఒక విషయం స్పష్టంగా తెలియజేయాలి . కొల్లాపూర్ అసెంబ్లీ సిగ్మెంట్‌లో రు 24 కోట్లు పవర్ సప్లయికి, దీనితోపాటు అక్కడున్న సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్స్ ఇంప్రూవ్‌మెంట్‌కు గాను మరొక రు 5 కోట్లు వెచ్చించిన విషయం కూడా మనవిచేస్తున్నాను . ఈ ఆర్థిక సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఖర్చుచేసిన మొత్తం రు 29 కోట్లకు గాను వచ్చిన రెవిన్యూ రు 2 కోట్లు అనే విషయం కూడా మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . బలవంతంగా వసూలు చేస్తే రు 29 కోట్లకు గాను రు 2 కోట్లు ఏ విధంగా వస్తుందనే విషయం గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి . ఈ విషయంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో, చిత్తశుద్ధితో ఉంది . దేశవ్యాప్తంగా కరవు వచ్చింది . కరవు రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్న విషయం గౌరవసభ్యులు తెలుసుకోవాలి . ఇటువంటి పరిస్థితిలో ఆంధ్రరాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కరవుపీడిత ప్రాంతాలలో రైతులకు, ప్రజలకు ఏ విధంగామైన ఇబ్బంది లేకుండా, అన్నివిధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వపరంగా చేస్తున్న చర్యల విషయం గౌరవసభ్యులకు చెప్పనవసరం లేదు . అక్కడ పవర్ సెక్టారు ఏ విధంగా ఉందనేది ఆలోచన చేయాలి . అంతేగాని చిన్నచిన్న సాకులతో ప్రభుత్వం మీద విమర్శలు చేయడం , చిన చిన్న లకూనాలు పట్టుకుని బురద చల్లాలనుకోవడం సరైనది కాదు . గత 40 సంవత్సరాలలో మీరు చేయలేని కార్యక్రమాలు గత 4, 5 సంవత్సరాలలో మేము చేశామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

మ.1.20

అదే విధంగా శాసన సభ్యుని విషయంలో కూడా ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని మనవి చేయదలచాను. శాసన సభ్యుని విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి భేదాభిప్రాయం కాని, స్టెప్ మదర్ ప్రేమ కాని ఎక్కడా లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులందరి దృష్టికీ, సభ దృష్టికీ తీసుకువస్తున్నాను.

మొట్టమొదటగా 7-2-2003 నాడు శాసన సభ్యులు మా సూపరింటెండింగ్ ఇంజనీర్ గారితో ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. రైతాంగానికి సంబంధించిన కొన్ని స్టార్టర్లను మీ డిపార్ట్‌మెంట్ వారు తీసుకెళ్ళిపోయారు, వాటిని రైతాంగానికి ఇప్పించాలని ఆయన ఫోన్‌లో 7వ తారీఖు సాయంత్రం సూపరింటెండింగ్ ఇంజనీర్ గారితో మాట్లాడడం జరిగింది. మా సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు దానికి పాజిటివ్‌గా స్పందించి తప్పనిసరిగా రేపటి మధ్యాహ్నం లోపల అటువంటివి ఏమైనా వుంటే, వాటిని రైతాంగానికి హాండోవర్ చేస్తామని తెలియజేసారు.

అటువంటి పరిస్థితులలో, కనీసం సమయం కూడా ఇవ్వకుండా, కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో, ఆయనకు నియోజక వర్గంలో అంతంత మాత్రంగా అనుకూల పరిస్థితులు వున్నాయనే ఆలోచనతో, లోకల్‌గా తనకు ఎటువంటి సపోర్ట్ లేదనే ఉద్దేశ్యంతో, ఏదో ఒక రాజకీయ కార్యక్రమం చేసి, రైతాంగాన్ని మభ్య పెట్టి, తాను రాజకీయంగా ముందుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో, 7వ తారీఖు సాయంత్రం ఎస్.ఇ. గారు ఫోన్‌లో చెప్పిన విషయాలను ప్రక్కన పెట్టి, 8వ తారీఖు ఉదయాన్నే ఎ.ఇ. గారి ఇంటికి వెళ్లి, భార్యాబిడ్డలతో ఎ.ఇ. గారు వుండగా, ఆయనను కారులో తీసుకుని రావడం జరిగింది.

ఆ సందర్భంలో వారు ఏ విధంగా దౌర్జన్యంగా ప్రవర్తించారో అందరూ పేపర్లలో చూసే వుంటారు. ఎ.ఇ. నెత్తి మీద స్టార్టర్లను పెట్టి ఊరంతా త్రిప్పిన విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. సి.ఎల్.పి. నాయకులు రాజశేఖర

రెడ్డిగారు కాని, ఇతర ప్రతిపక్ష నాయకులు కాని, మిగిలిన సభ్యులు కాని, ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని నేను కోరుతున్నాను. విధి నిర్వహణలో వుండే ఒక ఉద్యోగిని, తెల్లారకుండానే ఇంట్లోంచి చాలా దౌర్జన్యంగా తీసుకువచ్చారు. ఆ సందర్భంగా వారు ఆడిన దుర్భాషలను తిరిగి పలకడానికి నాకు నోరు కూడా రావడం లేదని మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విధంగా హింస పెట్టి ఎ.ఇ.ని ఇబ్బంది పెట్టిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అదే రోజున మా ఎ.ఇ. గారు పోలీసు స్టేషన్‌కు వెళ్లి 504, 506,354 సెక్షన్ల క్రింద ఆయన అంతట ఆయనే కేసులు పెట్టడం జరిగింది.

ఈ రోజు ఉదయం ఎంతో ఆందోళన చెందుతూ, ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చి, చాలా వీరావేశాలతో మాట్లాడిన విషయానికి సంబంధించీ, జిల్లాలో కాని, పలు ప్రాంతాలలో కాని అనేక విధాలైన కార్యక్రమాలను నిర్వహించిన విషయానికి సంబంధించి నేను ఒకటే వారిని అడుగుతున్నాను. శాసన సభ్యునికి ఒక న్యాయం, ప్రభుత్వోద్యోగికి ఒక న్యాయమా అని అడుగుతున్నాను. ఎవరికైనా ఒకటే న్యాయముండాలి. ఒక శాసన సభ్యుడు, హుందాగా వుండవలసింది పోయి, అత్యంత హీనంగా, దారుణంగా, దౌర్జన్యంగా ప్రవర్తించడం ఎంతవరకూ సమంజసమని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

కొల్లాపూర్ నియోజక వర్గంలో, ఆ శాసన సభ్యులు చేస్తున్న కార్యక్రమాలకు, వారు చేస్తున్న విన్యాసాలకు భయపడి మా అధికారి ఎక్కడ వున్నాడో తెలియని పరిస్థితి వుంది. ఎక్కడ తనకు ఏ విధంగా హాని చేస్తారోననే భయంతో, ఆందోళనతో ఆయన ఎక్కడ వున్నారో తెలియని పరిస్థితులు ఈనాడు వున్నాయని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. తప్పు చేస్తే, ఎవరినైనా శిక్షించవలసిందే కాని, శాసన సభ్యునికి ఒక న్యాయం, ప్రభుత్వోద్యోగికి ఒక న్యాయమా అని అడుగుతున్నాను.

కొల్లాపూరులో స్టార్టర్లను తీసుకువెళ్లారని చెప్పిన రైతులలో 90 శాతం మంది బాగా స్థితిపరులే అన్న విషయం కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను. వారు బాగా ఆస్థిపరులు. అదే విధంగా అక్కడున్న 21 మందిలో 8 మంది అనాధరైజ్డ్ కనెక్షన్స్ కలిగి వున్న విషయం కూడా తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఆ 8 మందిలో ఒకతను టీచర్ ఉద్యోగం చేస్తూ కూడా అనాధరైజ్డ్‌గా కనెక్షన్ కలిగి వున్న విషయం మీ ద్వారా తెలియజేస్తున్నాను. అటువంటి స్థితిపరుల గురించి మీరు ఇంత పోరాటం చేస్తున్నారంటే, ఈ విధంగా దొడ్డి దారిన వారు ఎన్‌జాయ్ చేస్తే, ఆ భారమంతా రైతాంగం మీద పడితే మీరు ఆనందపడతారా అని అడుగుతున్నాను. అందువల్ల, ప్రభుత్వం ఏ విధమైన దాపరికం, దురుద్దేశ్యం లేకుండా మేము ఇచ్చిన హామీని ............

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా సెలవిచ్చారు. శాసన సభ్యునికి ప్రత్యేకమైన చట్టం, సాధారణ మానవుడికి ఒక చట్టం వుండ కూడదు అని చెప్పారు. ఇంతకు ముందు మా జీవన్‌రెడ్డిగారు చెప్పింది కూడా అదే. ముఖ్యమంత్రి గారికి ఒక చట్టమూ, మిగిలిన వారికి ఒక చట్టమూ కాదు కదా. ఎవరైనా చట్టానికి లోబడి పనిచేయాలనే ఆయన అన్నారు కదా. అయితే ఈ ఒక్క విషయాన్నీ క్లారిఫై చేయమనండి. మేము శాసన సభ్యుడికి ఒక ప్రత్యేకమైన చట్టం కావాలని అడగడం లేదు. మేము అడిగేదల్లా, మంత్రిగారికి నూటికి 90 మంది స్థితిమంతులుగా కనపడుతున్నారా ?

ఆ విధంగా నూటికి 90 మంది స్థితిమంతులుగా వుంటే, ఈ రాష్ట్రంలో అసలు ఇబ్బందే లేదు. నూటికి 90 మంది రైతులు మీ మంత్రులకు, ప్రభుత్వానికీ స్థితిమంతులుగా కనపడుతున్నారంటే, మీరు ఎంతవరకూ కళ్లు వుండి చూడగలుగుతున్నారా లేదా అనేది ప్రపంచానికి అర్థమవుతుంది. ఈవాళ రైతాంగం ఎప్పుడూ లేని విధంగా భయంకరమైన పరిస్థితులలో కూరుకొనిపోయి వుంటే, వారు ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే, నూటికి 90 మంది రైతులు చాలా బాగా వున్నారని సుబ్బారాయుడు గారు చెబుతున్నారు, ఇది మీకు న్యాయమా అని అడుగుతున్నాను.

మీరు ఆ ఎ.ఇ. గారి గురించి చెబుతున్నారు. స్టార్టర్లను తీసుకువెళ్లింది ఫిబ్రవరి నెల మొదటి వారంలో. అది ఎంతవరకూ న్యాయమని అడుగుతున్నాను. స్టార్టర్లను తీసుకువెళ్లడం కూడా కాదు, ఎ.ఇ. చెబితే, లైన్‌మెన్ వెళ్లి స్టార్టర్లను తీసుకెళ్లి బావిలో పడేసారు. ఇది ఎంతవరకూ న్యాయం ? ఒక టీచర్‌కు సంబంధించిన ఇల్లీగల్ కనెక్షన్ వుందని అన్నారు.
మ.1.30

ఇల్లీగల్ విద్యుత్ కనెక్షన్స్, దొంగ కనెక్షన్స్ ఉన్న వారిపై యాక్షన్ తీసుకోవద్దని మేము చెప్పడం లేదు. సమస్యల్లా, ప్రజాసమస్యలపై పోరాడుతున్న ఎమ్.ఎల్.ఏ.ని, ముఖ్యమంత్రి గారు నిలదీయండి అని చెప్పిన మేరకు అధికారిని నిలదీసినప్పుడు ఆయన్ని అరెస్ట్ చేశారు. MLA is supposed to be the Chairman of the Sub Station Committee. మోటర్లు, వైర్లు, స్టార్టర్లను సీజ్ చేసి ఆ సబ్ స్టేషన్‌లో పెట్టరు. స్టార్టర్లను తీసుకురమ్మని ఈ ఏ.ఇ.కి ఎవరు అధికారం ఇచ్చారు. ఏ చట్ట ప్రకారంగా తీసుకువచ్చారని అడుగుతున్నాను. At the moment ఏదైనా తప్పు ఉంటే, సర్వీస్ డిస్ కనెక్ట్ చేయడానికే ఆయనకు అధికారం ఉంది. స్టార్టర్స్‌కి సంబంధించిన ఓనర్ రైతు. రైతులకి సంబంధించిన స్టార్టర్స్‌ని తీసుకువెళ్లడానికి ఏ.ఇ.కి అధికారం ఎవరు ఇచ్చారు. ఇది ఏ.ఇ. అధికారం దుర్వినియోగం చేయడం కాదా. ఆ విధంగా దుర్వినియోగం చేసిన అధికారిని, ముఖ్యమంత్రి గారు చెప్పిన మేరకే నిలదీశారు. శాసనసభ్యునికి ఒకచట్టం, సాధారణ పౌరునికి ఒక చట్టం ఉండకూడదని మంత్రి గారు అంటున్నారు. దానితో మేము నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాము. శాసనసభ్యులం కాబట్టి We are not above law. ముఖ్యమంత్రి గారూ, మంత్రులు ఎవరమూ above the law కాదు. మేము చట్ట ప్రకారం చేస్తే మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అడుగుతున్నాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, నేను జిల్లాకి సంబంధించిన మంత్రిని. మొన్న డి.డి.ఆర్.సి.లో ఈ విషయమై కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముగ్గురు శాసనసభ్యులతో చర్చించడం జరిగింది. 7వ తేదీన స్టార్టర్స్‌ని తీసుకువెళ్లారని ఎం.ఎల్.ఏ. గారు ఎస్.సి. గార్కి ఫోన్ చేశారు. మరుసటి రోజు మధ్యాహ్నం వరకు వాటిని ఇప్పిస్తామని ఆయన చెప్పారు. చెప్పిన తరువాత, ఉదయం గం. 6.30ని. లకే ఎ.ఇ. ఇంటికి ఎం.ఎల్.ఏ. వెళ్లాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. అక్కడ నుండి తీసుకు వచ్చి కొల్లాపూర్ చౌరస్తాలో ఆయన్ని హుమిలియేట్ చేసుకొంటూ, వీపనగండ్లకి వెళ్లి అక్కడ స్టోర్‌కి తాళం వేసి ఉంటే దాన్ని విరగకొట్టి, స్టార్టర్లను లైన్‌మెన్ నెత్తిన పెట్టించి గ్రామంలో పరేడ్ చేయిస్తూ, వెంకటరెడ్డి బావి దగ్గరకు తీసుకువెళ్లారు. ఈ వెంకటరెడ్డి ఒక టీచరు. ఆయనకు అనాథరైజ్డ్ కనెక్షన్ ఉంది. దీంట్లో స్టార్టర్లు వేశారనే అభియోగం మోపారు. స్టార్టర్లు స్టోర్‌లో ఉన్నాయని వారే చెపుతున్నారు. స్టోర్ నుండి స్టార్టర్స్ మోయించుకొని వెళ్లారని చెప్పారు. మరి మళ్లీ అవి బావిలోకి ఎక్కడ నుండి వచ్చాయి. ఏ.ఇ.ని ఇన్‌సల్ట్ చేసినందుకు వ్యక్తిగతంగా ఆయన కేసు పెట్టారు. పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. విద్యుత్ శాఖ వారు జె.ఎ.సి.గా ఫారమ్మై ఆజిటేషన్ చేయడానికి ఒక ప్రొసెషన్‌గా కలక్టర్ దగ్గరకు వెళ్లి 12వ తేదీలోపు ఎమ్.ఎల్.ఏ.ని అరెస్టు చేయకపోతే నాన్ కోఆపరేషన్ చేస్తామని చెప్పారు. వీరు నాన్ కోఆపరేషన్ చేస్తే జిల్లాలో రైతాంగం ఇబ్బంది పడుతుందని మేము ఆందోళన చెందాము. 1993-94వ సంవత్సరంలో కరెంటు అరగంట పోతే రైతులు చేలను ఎండబెట్టుకొన్న రోజులు మాకు గుర్తుకు వచ్చాయి.

అక్కడ ఉన్న ఎస్.ఐ. ఎమ్.ఎల్.ఏ. గారితో కేవలం బాండ్‌పై సంతకం చేసినట్లైతే అరెస్ట్ చూపించి, పోలీసు స్టేషన్‌లోనే వెంటనే బెయిల్ ఇస్తామని చెప్పారు. పర్సనల్ బాండ్‌పై సంతకం పెట్టడానికి 8 గంటలకు వస్తామని ఆయన చెప్పారు. మధ్యాహ్నం వస్తామని మళ్లి చెప్పారు. ఎమ్.ఎస్.ఆర్. గారు వచ్చారు సాయంత్రం 8 గంటలకు రమ్మని చెప్పారు. పోలీసులు వెళ్లాక నన్ను అరెస్ట్ చేయండని ఆయన అన్నారు. విద్యుత్ సమస్య ఇంకా జటిలమౌతోందని అక్యూజ్డ్ దొరికినప్పుడు అరెస్ట్ చేయడం జరిగింది. అప్పటికి, బెయిల్ తీసుకోవాల్సిందిగా ఆయన్ని రెక్వెస్ట్ చేశారు. అక్కడ మెజిస్ట్రేట్ లేకపోతే, నాగర్ కర్నూలు

దగ్గరకు తీసుకువెళ్లారు. పర్సనల్ బాండ్‌పై బెయిల్ ఇస్తాము మీరు వెళ్లిపోండని అయన అన్నారు. కాదు, నన్ను జైలుకి తీసుకువెళ్లండని ఈయన అన్నారు. జైలు లోపలకి ఎంట్రీ అయ్యే సమయంలో అరగంటకు పైగా ఎంతో హంగామా చేశారు. ''ముఖ్యమంత్రి డౌన్ డౌన్'' ''నాగం డౌన్ డౌన్'' అని నినాదాలు చేశారు. మేము ఏమి చేశాము. ఒక ఎ.ఇ. కేసు పెట్టారు, దానికి మమ్మల్ని డౌన్ డౌన్ అంటే ఎట్లా. నేను ఆ ప్రాంతంలో ఉన్న పొలాలను వీడియో ద్వారా చిత్రీకరించాను. ఒక్క చేనూ ఎండిపోలేదు. ఆ పరిస్థితుల్లో ఉదయం ఆరున్నర గంటలకే ఆయన ఎ.ఇ.ని తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏమి వచ్చిందని అడుగుతున్నాను. దానికి, స్టార్టర్స్ విషయమై గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డి గారు, ఇతర సభ్యులు సమాధానం చెప్పాలి. ఇల్లీగల్‌గా ఉన్న విద్యుత్ కనెక్షన్స్‌ని తీయవద్దా. ఇల్లీగల్‌గా, దొంగ కనెక్షన్స్ తీసుకొన్నా సరే రైతులన్న ఉద్ధేశ్యంతో ఈ ప్రభుత్వం దయతలచి వారి జోలికి వెళ్లడం లేదు. జూరాల ప్రాజక్టు కెనాల్ క్రింద రైతులు నేరుగా కరెంటు పెట్టుకొని పంటలు పండించుకొంటున్నారు. మేము ఊరుకొనే ఉన్నాము. ఎవరికోసమైతే ఈ ఎమ్.ఎల్.ఏ. వెళ్లారో ఆయన ఒక టీచరు. ఆయనకు పది, పదిహేను వేల జీతం ఉంటుంది. ప్రతి సంవత్సరం పంట పండించుకొంటున్నారు. మొన్న ఖరీఫ్‌లో కుడా పంట పండించుకొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి రెండు పంటలూ వారి పొలాల్లో పండాయో లేదో కావాలంటే రాజశేఖరరెడ్డి గారు వెళ్లి తెలుసుకోండి. ఈ 21 కనెక్షన్స్ కొన్ని కుటుంబాలకు సంబంధించినవి. వీరు 40,50 ఎకరాల భూములు ఉన్న వారే. రెండు పంటలు పండించుకొంటున్నారు. పంట పండిన వారు, పండని వారు కూడా బకాయిలు కట్టమంటే ఏ విధంగా విద్యుత్ శాఖను నడపించాలో చెప్పండి.

గౌరవ కాంగ్రెస్ సభ్యులు జిల్లా సమావేశంలో ఈ విషయాన్ని రైజ్ చేశారు. గౌరవ సభ్యులం మనందరం కలిసి కావాలంటే జైలుకి వెళ్లి అడుగుదాము, బాండ్ పై సంతకం పెట్టి బయటకు తీసుకువద్దామని అనుకొన్నాము. లేదు, జె.ఏ.సి. తో మాట్లాడదామని అన్నారు. లంచ్ తరువాత మాట్లాడదామని కాంగ్రెస్ వారు ప్రతిపాదించారు. మేము పెట్టిన కేసుని విత్‌డ్రా చేసుకొంటాము, అలాగే ఎలక్ట్రిసిటి వారు పెట్టిన కేసు విత్‌డ్రా చేసుకోవాలని అన్నారు. వారిదే ఆ ప్రపోజల్. దానికి జె.ఏ.సి. వారిని అడిగితే ఎమ్.ఎల్.ఏ. 'సారీ' చెప్పాలని అన్నారు. దానికి మేము అక్కడ ఎం.ఎల్.ఏ. రెండు రోజుల నుండి ఉన్నారు, మీకు ఏమి చెపుతారు ఒప్పుకోండని రెక్వెస్ట్ చేశాము. వార్ని రెక్వెస్ట్ చేసిన తరువాత, కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.లు ముగ్గురు పార్టీ ప్రెసిడెంట్ వచ్చారని వెళ్లారు. మేము మీటింగ్‌కి వెళ్లాము. ఏ ఫోన్స్ వచ్చాయో ఏమో గానీ మీటింగ్‌లో మా ప్రతిపక్ష నాయకుడి ఫోన్ వచ్చిందని అన్నారు. ఏ మైండో ఏమో అర్ధం కాలేదు. వీరు అక్కడకు రాలేదు. అసలు దీని వెనుక ఏమి ఉందో కూడా అర్ధం కావడంలేదు. గౌరవ సభ్యులు జైల్లో కూర్చోవాలని ఎందుకు ఆలోచిస్తున్నారో అర్ధం కావడం లేదు. ఆయన హైదరాబాద్‌కి ఎందుకు రాలేకపోతున్నాడో ఏమో. జిల్లా మంత్రిగా నాకు కొన్ని విషయాలు తెలుస్తున్నాయి. ఇక్కడ ఆయనకు ఏవో కష్టాలు ఉన్నాయి. ఆయన హైదరాబాద్‌కి రాత్రిపూట వస్తున్నారు, తెల్లవారుజాముననే వెళుతున్నాడు అంటున్నారు. అందుకనే ఈ జైలే బాగుందని అనుకొంటున్నారో ఏమో నాకైతే అర్ధం కావడం లేదు. రైతుల కోసం మాత్రం కృష్ణారావు గారు జైలుకి వెళ్లలేదు. రైతుల కోసం మేము ఉన్నామే కానీ మీరు కాదని సవినయంగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎన్. దివాకరరావు :- ఆయన పర్సనల్ విషయాలు ఎందుకు మాట్లాడుతున్నారు. మీరు దోచుకొంటున్నారు.

శ్రీ ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు 304 నిబంధన క్రింద ఇచ్చిన అంశాన్ని చూడండి. Harassment of farmers in collection of arrears. ఇంకోవిషయం ఏమంటే, ఎవరైనా బాకీలు ఉంటే ఆ బాకీలను వసూలు చేయాలని అనుకోవడం ఆ అధికారి ధర్మం. కాదని అనడం లేదు. బాకీలు వసూలు చేయడానికి హక్కు ఉంది. శాసనసభలో 15.11.02న ప్రయివేటు రిజొల్యూషన్‌పై సభ్యులు మాట్లాడుతూ బలవంతంగా విద్యుచ్ఛక్తి బాకీలను, బ్యాంకు ఋణాలను

అధికారులు వసూలు చేస్తున్నారని చెప్పినప్పుడు, మంత్రి గారు సమాధానం చెపుతూ, తప్పకుండా నేను డిపార్ట్‌మెంట్ వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తానని, మా ప్రభుత్వం బలవంతంగా బకాయిలు వసూలు చేయదని చెప్పారు.
మ. 1.40

మాట మీద నమ్మకం లేదు. హామీ ఇస్తారు వెడతారు అన్నారు. అలా అన్నపుడు మీరు నాకు ఒక రిప్లై పంపించారు. డిపార్ట్‌మెంట్‌కు బలవంతంగా వసూలు చేయవద్దని ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ , వీడియో కాన్ఫరెన్స్‌లో పెట్టిన లెటర్ . ఇది స్వయంగా మంత్రి గారు పంపించారు. దానిని మీకు పంపిస్తున్నాను. ( గౌ. ఉప సభాపతి గారికి పంపించారు. ) ఇప్పుడు సమాధానం చెబుతూ , in view of the severe drought conditions prevailing in the State, Government have taken a policy decision not to resort to forcible collections from drought affected farmers. Instructions have been issued to this effect అన్నారు. మరి ఇప్పుడు వారు సమాధానం చెబుతూ మళ్లీ ఏమన్నారంటే, 7 వ తేదీ, ఫిబ్రవరి ఎస్.ఇ గారి వద్దకు వెళ్లి , ' రైతాంగం యొక్క స్టాటర్స్ తీసుకువచ్చారు, వదలి వేయమని ' అడిగారు. అర్థ రోజు కూడా సమయం ఇవ్వకుండా శాసన సభ్యులు 8 వ తేదీన ఉదయాన్నే పోయి ఎ.ఇ గారిని ఒత్తిడి చేశారు అన్నారు. ఎందుకు చెబుతున్నానంటే మీరు ట్రాన్స్‌ఫార్మర్స్‌కు సంబంధించి మీరు బలవంతంగా వసూలు చేయవద్దని అధికారులకు చెబుతామని అన్నారు. ఆ విధంగా మీరు అష్యూరెన్స్ ఇవ్వకపోతే ఎమ్ఎల్ఏ ఆ విధంగా ఒత్తి డి చేసి వుంటే తప్పే. మీరు హామీ ఇచ్చారు. అందువల్ల వారు వెళ్లి అడిగారు. మీరు చెప్పారు. ఆ విధంగా బలవంతంగా వసూలు చేయకూడదని మీరన్నారు కనుక అది తెలిసిన వారు గనుక ఎమ్ఎల్ఏ గారు ఒత్తిడి తెచ్చి వసూలు చేస్తున్న అధికారిని నిలదీయడం జరిగింది. మీరు హామీ ఇవ్వడం జరిగింది. అయినా వారు వసూలు చేయడం జరుగుతోంది. మంత్రి గారు శాసన సభలో ఈ ప్రభుత్వం తరఫున మేము బలవంతంగా వసూలు చేయమని చెప్పడం జరిగింది. హామీ ఇచ్చారు. బలవంతంగా వసూలు చేయవద్దని అన్నప్పటికీ విద్యుత్ అధికారులు వెళ్లి బలవంతంగా స్టాటర్స్ పీకి వేయడం, మోటార్స్ పీకి వేయడం జరుగుతున్నాయి. వారే చెప్పారు. 20 మంది వద్ద స్టాటర్స్‌ను ఎ.ఇ తీసుకుపోయారని మంత్రి గారే చెప్పారు. ఎస్.ఇ.కి అలా చేయవద్దని చెప్పామని అన్నారు. హామీ ఇచ్చిన తర్వాత ఈ విధంగా చేయడం అధికారుల యొక్క తప్పు కాదా?ఎమ్ఎల్ఏ అడగడం మాత్రమే తప్పు అవుతుందా? మరి మీరు ఇక్కడ హామీ ఇచ్చారు. కానీ అక్కడ అధికారులు బలవంతంగా రైతుల నుండి స్టాటర్స్ అవీ తీసుకు పోతున్నారు. మీ బాధ్యతారాహిత్యం, మీరు చెప్పిన మాటపై మీరు నిలబడకపోవడం, మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోవడం వల్ల తప్పు జరిగింది . దానికి మీరే బాధ్యత వహించాలి. మంత్రి హామీ ఇచ్చినట్లుగా ఒప్పుకున్నారు. అంటే తప్పు మీరు ఒప్పుకున్నట్లే కదా? కాబట్టి ఖచ్చితంగా మీరు బాధ్యత వహించాలి.

శ్రీ జి. రామ కృష్ణా రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న సమస్యలలో ప్రధానమైన సమస్య విద్యుత్ సమస్య . దీనికి సంబంధించి పలు రకాలుగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ వారు ఉచిత కరెంట్ ఇస్తున్నామని ఒక ప్రచారం చేస్తున్నారు.మీరు చెప్పే దానిని అర్థం చేసుకోకపోవడంతో కొంత రైతాంగం పొరపాటు పడే అవకాశం వుంది. అందువల్ల రైతాంగం ఉచితంగా కరెంటు ఇస్తున్నారని అనుకుంటోంది. అందువల్ల బిల్లులను కట్టమని వారు చెబుతున్నారు. మీ ప్రభుత్వం బలవంతంగా వసూలు చేయవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు దానిని అమలు పరచకుండా బలవంతంగా వసూలు చేయడమే కాకుండా, స్టాటర్స్‌ని పీకి వేయడం జరుగుతోంది. ఈ విధంగా చేయడం వల్ల ఒక ట్రాన్స్‌ఫారం పై 30 లేక 40 మోటార్స్ వుండటం మూలంగా, బిల్లులు కట్టిన వారికి కూడా ట్రాన్స్‌ఫారం తీసి వేయడంతో, 11 కె.వి. లైన్ బంద్ చేయడం వల్ల పరిస్థితులు ఇబ్బంది కరంగా ఉన్నాయి. బలవంతంగా వసూలు చేయవద్దని ముఖ్య మంత్రి పదే పదే చెప్పినప్పటికీ ,కరెంటు అధికారులు పట్టించుకోవడం లేదు. తాము చేయవలసింది చేస్తూనే ఉన్నారు. అందువల్ల సమస్య తీవ్రతరం అవుతోంది. కాబట్టి రాజకీయంగా పట్టింపులకు పోకుండా రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా , రైతుల నుండి బలవంతంగా బిల్లులు వసూలు చేయకుండా చర్యలు చేపటవలసిందిగా కోరుతున్నాను.

మీ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నది. మా నియోజక వర్గంలో ఒక చిన్న స్టోన్ క్రషర్‌ను పెట్టుకోవడం జరిగింది. వారు బిల్లును ఆల్‌రెడీ 29వ తేదీన కట్టడం జరిగింది. ఐనప్పటికీ వారు బిల్ కట్టలేదంటూ కరెంట్ డిస్కనెక్ట్ చేశారు. వారు నాలుగు రోజులు నడిపించుకున్నారు. ఆ నాలుగు రోజులకు ఎన్ని యూనిట్స్ అయినాయో చూసి వాటికి బిల్ పే చేయడం జరిగింది. అయినా కట్ చేయడం జరిగింది. ఐన దానికి నాలుగు రెట్లు ఎక్కువ ఫైన్ కట్టారు. ఐనా విజిలెన్స్ వారు వెళ్లి వారిపై కేసు పెట్టి రూ. 3.50 లక్షలు అదనంగా పే చేయాల్సి వుందన్నారు. వెంటనే నేను ఈ విషయమై స్వయంగా మంత్రి తో ఫోన్‌లో మాట్లాడాను. ఆ క్రషర్ పై ఆధారపడి 100 వడ్డెర కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ విధంగా విద్యుత్ అధికారులు ప్రభుత్వం ఆదేశాలను ఖాతరు చేయకపోతే, చిన్న పరిశ్రమల వారూ, రైతాంగం చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక మంత్రితో నా మనవి ఏమంటే బలవంతంగా వసూలు చేయవద్దన్న ఆదేశాలను అధికారులచే అమలు చేయించాలనీ, అనాగరికంగా, నైజాము సర్కారును మరపించే పద్ధతికి స్వస్తి పలకాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో నిర్బంధ వసూళ్లు లేవని క్యాటగారికల్‌గా చెప్పారు. ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తెచ్చాము. ప్రజానీకానికి టార్గెట్ అనే ఉరి వేశారా? అలా వేయడమే కాదు ముఖ్య మంత్రి ప్రతి పది రోజులకూ ఒక సారి వీడియో కాన్ఫరెన్స్‌లు చేసి ఖచ్చితంగా మీ బకాయిల సంగతి ఏమిటని అంటున్నారా లేదా? వసూళ్లు ఖచ్చితంగా ఉండాలి. లేకపోతే మీ మీద చర్యలు తీసుకుంటామని వ్రాత పూర్వకంగా ఎస్.ఇ లకు ఆదేశాలు వచ్చాయి. అది నిజం అవునా కాదా? ఒకసారి చెప్పండి. ఎందుకంటే నిండు సభలో ఇంత పక్షపాతంగా మాట్లాడితే భవిష్యత్తులో పుట్టగతులుండవు. దయచేసి మీరు ఇందులో భేషజానికి పోవద్దు.

( అంతరాయం )

ప్రత్యేకించి రెవెన్యూ రికవరీ ద్వారా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

( అంతరాయం )

మీ ఆత్మను మీరు అడగండి. ఆ విషయం మీకు తెలుస్తుంది. ఎందుకీ అల్లరి ? మీ ద్వారా నేను అడిగేది మీరు ఒక వైపు టార్గెట్ ఫిక్స్ చేస్తున్నారు. రెండో వైపు కాన్ఫరెన్స్‌లు చేస్తున్నారు. మూడో వైపు వసూళ్లు చేయవద్దని చెప్పామని కాగితాలమీద ఉంది. ఇది ఎలా వుందంటే, ' నేను కొట్టినట్లు కొడతాను, నీవు ఏడ్చినట్లు ఏడ్వు ' అన్నట్లు తప్ప మరొకటి కాదు. కొట్టినట్లు ,కొడుతున్నట్లు , ఏడ్పిస్తున్నట్లు ఏడ్చినట్లు వాళ్లు వీళ్లు ఇద్దరు నటిస్తున్నారు. జనం నాశనం అవుతున్నారు. మీరు అర్థం చేసుకుని అసలు ఏ విధంగా చేస్తే బాగుంటుందో చెప్పండి.

ముఖ్య మంత్రి సభలో ఉన్నారు. అయ్యా, గత సంవత్సరం ఈ కాలంలో ఎపి ట్రాన్స్‌కోకు సంబంధించిన లెక్కల ప్రకారం రూ. 525 కోట్లు మాత్రమే ఉంది. మరి ఈ సంవత్సరం కరవు కరాళ నృత్యం చేస్తోంది. గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నారు. 60 నుంచి 70 కుటుంబాల వారు వలసపోయే పరిస్థితులు ఉన్నాయి. మన ఎ.పి. ట్రాన్స్‌కో కు సంబంధించి ఈ సంవత్సరం ఇప్పుడు నివేదిక చూపిన పరిస్థితి రూ. 612 కోట్లు. ట్రాన్స్‌కో సరఫరా చేస్తున్న విద్యుత్తుకు సంబంధించి పరిశీలించ వలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. గత సంవత్సరం ఈ కాలంలో తమరు సరఫరా చేసిన విద్యుత్ 2,256.398 మిలియన్ యూనిట్స్ ఉంది.
మ.1.50

ప్రభుత్వానికి వచ్చిన రెవెన్యూ 521 కోట్ల రూపాయలు. ఒకసారి మొత్తం విషయాలు తెలుసుకుంటే 2158.678 సుమారుగా ఇంకా 158 మిలియన్ యూనిట్స్ ఇప్పుడు తక్కువ చేస్తున్నారు. తక్కువ చేస్తూ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం 612 కోట్ల రూపాయ్లు. గతం కంటే 100 కోట్ల రూపాయలు పెరిగింది. గ్రిడ్డుకు సంబంధించిన ఈ ఫ్రీక్వెన్సీ విషయంలో తేడాలు వస్తే చెల్లించాల్సివస్తుంది. చెల్లించవలసివస్తుందని చెప్పి ఆ డబ్బు ఎక్కడ పడుతుంది ? మన మీద పడుతుంది , రైతు కుటుంబాల నుంచి వచ్చాము కాబట్టి నేను చెబుతున్నాను. రైతులను మాత్రం అన్యాయంగా ఎండబెడుతున్నారు. ప్రభుత్వానికి ఒక ప్రణాళిక లేదు. రైతు భూమిని దున్నేటప్పుడు 9 గంటలు కరెంటు ఇస్తున్నారు, అప్పుడు నీరు పట్టేది తక్కువ, ప్రభుత్వం కరెంటు ఇస్తుంది కదా అని ఇంకా కాస్తా ఎక్కువ దున్నుతున్నాడు, ఆఖరకు వచ్చేసరికి 7 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి 3 గంటలు ఇస్తున్నారు. పొలం నీరు ఎక్కువగా త్రాగుతుంది . రైతులకు నీటి ఇబ్బంది ఇంకా ఎక్కువ లోపలకు పోతుంది, కనీసం ఆ పద్ధతి కూడా ప్రభుత్వానికి తెలియకపోయే, వ్యవసాయానికి సప్లయి చేయడానికి కూడా ప్రణాళిక లేదు. ఆ విధంగా నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉన్నది. అన్నీ విషయాలు ఆలోచించమని కోరుతున్నాను. క్యాటగారికల్‌గా చెప్పదల్చుకున్నాను, తిప్పర్తి మండలంలో గోదవారిగూడెం యాకలపు రామస్వామి నాలుగు వేల రూపాయల కరెంటు బిల్లు వచ్చింది. నేనే ఎస్.ఇ.తో మాట్లాడి ఆయ్యా ఇబ్బంది పెట్టకు నాలుగువేల రూపాయలు చెల్లిస్తాడు, చీకటిలో ఉన్నానని ఏడుస్తున్నాడని చెప్పాను. చాందిమియా అనే అటువంటి వాడికి నెలకు 124 రూపాయలు కడుతున్నాడు 4,099 రూపాయాలు పెనాల్టీ పేరుతో బిల్లు వచ్చింది. జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు పాల్గొనడానికి వచ్చినప్పుడు వారు సభ పెట్టిన ప్రక్క న తుంగకుర్తి గ్రామం వున్నది, ఈ విధంగా బిల్లు కట్టే వారిని తీసుకొని వచ్చి ముఖ్యమంత్రిగారిని ఎందుకు అల్లరిపాలు చేయాలని తీసుకొని రాలేదు. ప్రతి ఇంటికి 214 రూపాయలు బిల్లు వచ్చే దానికి రెండు వేల రూపాయలు బిల్లు వస్తుంది, 300 రూపాయలు కట్టేదానికి 3 వేల రూపాయలు బిల్లు వస్తుంది, నెల, నెల బిల్లు కడుతున్నారు. ముఖ్యమంత్రిగారు బిల్లులు కలెక్టు చేయవద్దు అని చెబితే ఈ రకంగా చేస్తే మంచిది కాదు. ఇస్మాయల్‌పల్లె గ్రామంలో కట్టంగోరు మండలంలో మూడు సంవత్సరాల నుంచి కరెంటు లేదు. ఎందుకంటే వైరు దొంగతను చేశారు . ఆ గ్రామంలో అందరూ ఎస్.సిలు అందరికి 600, 700,1000 రూపాయలు బిల్లులు ఇస్తున్నారు. వారు అందరు దేశాలు పట్టుకొని పోయారు, ప్రభుత్వం వసూలు చేయవద్దు అంటున్నారు, ఈ పరిస్థిది వుంది. వీడియో కాన్సరెన్సు అప్పుడు మేము చూస్తున్నాము, అధికారులు తప్పుచేసినప్పుడు ఆగ్రహించినప్పుడు ప్రభుత్వం వైపు నుంచి పిచ్చి, పిచ్చిగా మాట్లాడుతున్నావు అంటారు, ఈ పదాలు లీగలైజ్ అయినాయా? మేము మాట్లాడితే తప్పు వచ్చిందా? ప్రభుత్వానికి, మాకు, ఎవరికైనా రూలు ఒకటే ఉండాలి. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అధికారులు పాటించడం లేదు. అక్కడ జనం తిరగబడతారు కదా? జనం తిరగబడినప్పుడు ఒక ప్రజాప్రతినిధిగా మన బాధ్యత ఏమి? చేతులు ముడ్చుకొని కూర్చోవాలా? అందుకని ప్రభుత్వం ద్వంద్వ నీతిని పాటించ వద్దు. కరెంటుకు సంబంధించినంతవరకు మంత్రిగారు మాట్లాడుతూ కరెంటు ఉత్పత్తి అయిపోతావుంది అని ఆయన గంభీరంగా అన్నారు, వూర్లో కరెంటు లేదు, పొలాలు ఎండిపోతున్నాయి, నేను 17వ తారీఖున ఊరికి పోయాను అద్వాన్నంగా వుంది, తోట మొత్తం నిలువన ఎండి పోతుంది, దిక్కుతోచని పరిస్థితి వుంది. 4 గంటలకు కరెంటు వస్తే 4 గంటలు డ్రాపౌట్ అక్కడ, ఇక్కడ తెల్లవార్లు కరెంటు ఇచ్చిన అది పనికి రాకుండా వుంది. అది ఎట్లా ఫేస్ చేద్దామా అని ఒక ఆలోచనకు వద్దాము, ఒక ఆలోచనకు వచ్చి తయారు చేద్దాము. అది వదిలి పెట్టి ఆగం, ఆగం, అల్లరి చేస్తే అది ఎట్లా సభ్యత అవుతుంది. విద్యుత్ అధికారులు రైతు అన్నామో రామచంద్రా అన్నా ఇబ్బంది పెడుతున్నారు. అది ఆలోచించండి, డి.డి.ఆర్.సి . మీటింగ్‌లో మేము ప్రవేశపెట్టకముందే మా మంత్రిగారు విద్యాధరరావుగారు ఒపెన్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేయించారు. ఇంతకుముందు మంత్రిగారు మాట్లాడిన తీరుచూస్తే బెల్లం లేకుండానే మొత్తం నోరు అంతా తీపిచేసేటటువంటి పెద్ద మనిషిగా తయారు అయినారు. మీరు ప్రతిపక్షం వైపు పోతారా? చక్కదనం బాగాలేదని చెబుతున్నాము. ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అంటున్నాము, రైతులు నాశనం అయిపోతున్నారు అని అంటున్నాము మీరు ఆలోచన చేయమని మీ ద్వారా తెలియచేస్తూ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నోట్లో చాలా స్పష్టంగా చెప్పాము, డ్రౌట్ ఎఫెక్టు దగ్గర కలక్షన్సు ఆపమని నవంబరులో చాలా స్పష్టంగా ఈ హౌస్‌లో చెప్పాను. అంతేకాకుండా రైతాంగానికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో సర్‌చార్జీ సుమారుగా 74 కోట్ల రూపాయలు రైట్ ఆఫ్ చేశాము. పాత బకాయిలు వుంటే సర్‌చార్జీ లేకుండా మిగిలింది నాలుగు వాయిదాలలో కలెక్టు చేయమన్నాము. రైతులను కోరేది పంటలకు పండించుకొంటే డబ్బులు కట్టండి, పంటలు పండించుకోని వారు డబ్బులు కట్టకపోయినా రిషెడ్యూలు చేస్తాము, సర్వీసెస్ సరెండర్ చేస్తే సర్వీస్ చార్జీస్ లేకుండా ఎప్పుడు కావాలంటే అప్పుడు రికనక్షన్ ఇస్తాము, మూడు క్యాటగిరిస్ క్రింద ఇచ్చి వాళ్లను చేయమన్నాము. ఆ విధంగా ఈ రోజు చూస్తే సుమారు 35,347 మంది వాళ్ల సర్వీస్‌స్‌ను సరెండర్ చేశారు. వారికి ఈ సంవత్సరం కరెంటు చార్జీలు వుండవు. ఆ విధంగా ఎప్పుడు కావాలంటే అప్పుడు వాళ్లకి కనక్షన్సు ఇస్తాము అన్నాము. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము. పోయిన సంవత్సరం డిసెంబరులో 61 కోట్ల 40 లక్షల రూపాయలు కలెక్టు అయితే ఈ సంవత్సరం 14కోట్ల 16 లక్షల రూపాయలు మాత్రమే కలెక్టు అయినది. జనవరిలో పోయిన సంవత్సరం 37 కోట్ల 58 లక్షల రూపాయలు కలెక్టు అయితే ఈ సంవత్సరం 12 కోట్ల 66లక్షల రూపాయలు మాత్రమే కలెక్టు అయినది. దీనిని బట్టి అర్ధం అయ్యేది ఫోర్సుబుల్ కలక్షన్సు లేవు అని చాలా స్పష్టంగా ఇక్కడ చెప్పడం జరిగింది. ఆ విధంగా ఇంప్లిమెంటు చేస్తున్నాము. కాని పంటలు పండిచుకున్న వారు కరెంటు వాడుకొన్న రైతులు కనీసం డబ్బులు కట్టిన తప్పులేదని నా అభిప్రాయం . దానిని సపోర్టు చేయడం కరెక్టు కాదని నా అబిప్రాయం . ఈరోజు హౌస్‌లో జరిగిన చర్చలో అందరూ కూడా వీపనగండ్లలో ఒక విలేజిని ఆధారం చేసుకొని, ఒక ఎంఎల్ఏను అరెస్టు చేశాము కాబట్టి దీనికి సమాధానం చెప్పమని అడుగుతున్నారు. ఈ కేసులో రాష్ట్ర ప్రజానీకం అందరూ ఆలోచించాలి, ఇక్కడ వుండే ఎంఎల్ఏలు అందరు ఆలోచించాలి. మనం ఈ చట్ట సభలో ఎలాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నాము, ఎలాంటి మనుష్యులను సహకరిస్తున్నామో ప్రజలకు తెలియవలసిన అవసరం వున్నది. ఇదే హౌస్‌లో మనం ఒకసారో రెండు సార్లో చూశాము, అన్‌ఆథరైజ్ కనక్షన్సు పెట్టుకొని కరెంటు వాడుకుంటూవుంటే పోర్సుబుల్‌గా వసూలు చేస్తున్నారని ఇదే హౌస్‌లోకావాలని అడ్డుపడ్డ పరిస్థితులు మనం చూశాము. హైద్రాబాదు నగరంలో 50 శాతం దొంగ కరెంటు వాడుతూవుంటే డబ్బులు కట్టకుంటే దానిని టైటన్ చేస్తే ఇదే హౌస్‌లో మీరు కలెక్టు చేయడానికి లేదని అధికారులు కావాలని దౌర్జన్యం చేస్తున్నారని చెప్పి వారు దానిని సపోర్టు చేశారు. అంటే వారి ఉద్దేశ్యం దొంగ కరెంటు వాడుతున్న వాళ్లను కూడా టైటన్ చేయకపోతే నిజమైన కన్‌జూమర్ పైన అదనంగా భారం పడతావుంటే న్యాయంగా ఉన్న వాళ్ల పైన ఎక్కువ పనిష్ కావాలని ఎప్పుడు సఫర్ కావాలని అవినీతి పరులను సపోర్టు చేసే పరిస్థితి వస్తే చాలా దారుణం, బాధాకరం, అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.2.00

ఈరోజు ఎమ్.ఎల్.ఎ.లు అందరూ ఆలోచించండి. మీ విధానం ఇదే అయితే నేను ఒప్పుకుంటాను. ప్రజలవద్దకు వెళదాము, ప్రజలే నిర్ణయిస్తారు. నేను పేర్లు చదువుతాను. 13 మంది ఒక ప్రక్క, 8 మంది ఒక ప్రక్క, మొత్తం 21 మంది ఉన్నారు. ఈ 21 మంది రెండు కుటుంబాలవారు మాత్రమే. ఈ రెండు కుటుంబాలవారే ఇవన్నీ పెట్టుకున్నారు. ఇందులో వి.శేషమ్మ అక్టోబర్ 1999నుండి డబ్బులు కట్టటంలేదు, వి. శేషిరెడ్డి నవంబర్ 1999 నుండి కట్టటంలేదు, వి. శేషిరెడ్డి డిసెంబర్, 1998 నుండి కట్టటంలేదు, పి. శేఖరరెడ్డి సెప్టెంబర్ 1998నుండి, అదేమాదిరిగా పి. బాలమ్మ అక్టోబర్ 1999 నుండి, పి. బాలమ్మ ఆగస్టునుండి కట్టడంలేదు. నేను రెండుసార్లు పేర్లు చదువుతున్నానంటే వారికి రెండు సర్వీస్ కనెక్షన్స్ ఉన్నాయని అర్థం. అదేవిధంగా గల్లన్న రూ.5,000 కట్టలేదు. గంగిరెడ్డి డిసెంబర్ 1999నుండి, జి. రామచంద్రారెడ్డి అక్టోబర్ 1998 నుండి, రత్నారెడ్డి ఫిబ్రవరి 2000 నుండి, వెంకటరెడ్డి జనవరి 1999నుండి కట్టటంలేదు. ఈవిధంగా 13 సర్వీస్ కనెక్షన్స్‌వారు గత 4, 5 సంవత్సరాలుగా డబ్బు కట్టటంలేదు. మిగిలినవారు అనాథరైజ్డ్ కనెక్షన్స్ కలిగినవారు. వి. వెంకటరెడ్డి, వి. రామిరెడ్డి, పి. జగదీశ్వరరెడ్డి, పి. వెంకటరెడ్డి, పి. రామిరెడ్డి, పి. సత్తిరెడ్డి, పి. శేఖరరెడ్డి, పి. భీమిరెడ్డి , వీరందరూ ఒక్కొక్కరూ రెండు, మూడు సర్వీస్‌లు తీసుకున్నారు. వీరంతా ఒకే కుటుంబం. వీరిని సపోర్ట్ చేస్తున్నారు. వి. వెంకటరెడ్డి అనే అతను ఒక టీచర్. ప్రభుత్వంలో రూ.10,000 జీతం తీసుకుంటున్న ఆ వ్యక్తి రెండు సర్వీస్ కనెక్షన్స్ , ఒకటి ఆథరైజ్డ్‌గా మరొకటి అనాథరైజ్డ్‌గా

పెట్టుకున్నాడు. డిస్‌కనెక్ట్ చేసిన తరువాత కూడా వారు కరెంట్ తీసుకుని పంట పండించుకుంటున్నారు. పేదవారికి కరెంట్ ఇవ్వాలని మనం ఆలోచిస్తున్నాము. నరసింహయ్యగారు మాట్లాడుతూ బిల్స్ కలెక్ట్ చేస్తున్నామని అంటున్నారు. బిల్స్ కలెక్ట్ చేయకపోతే వారు కరెంట్ ఇవ్వరు. ఈనాడు ట్రాన్స్‌కు 5.6% డిమాండ్ మనకు అగ్రికల్చర్‌నుండి వస్తోంది. ఈ సంవత్సరం ఎక్కువ కలెక్షన్స్ చేశామని నరసింహయ్యగారు చెప్పారు. ఈనాడు ఇండస్ట్రియల్, కమర్షియల్ కలెక్షన్స్ చేశాము. అగ్రికల్చరల్ కలెక్షన్స్ తగ్గాయని నేను చెప్పాను. రైతులు ఇబ్బందులలో ఉన్నారు, ఫోర్స్ చేయకూడదనే ఉద్దేశ్యంతో మనం ముందుకుపోతున్నాము. ఈరోజుకు రూ.508 కోట్లు షార్ట్‌ఫాల్ ఉన్నది. మన మొత్తం ఎక్స్‌పెండిచర్ రూ. 8,286 కోట్లు. మన కలెక్షన్స్ మాత్రం రూ.7,778 వస్తాయని అనుకుంటున్నాము (అప్‌టు జనవరి). ఏప్రెల్ టు జనవరి రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ రూ.8,286. గవర్నమెంట్ ఇచ్చిన సబ్సిడి, కలెక్షన్స్ మొత్తం కలుపుకుంటే రూ.7,778 వచ్చింది. అనగా రూ.508 ఈరోజుకు షార్ట్‌ఫాల్ ఉన్నది. ఇది మరొక రూ.300 కోట్లు పెరిగే అవకాశం ఉన్నది. రూ.1500 కోట్లు వరకు సబ్సిడి కూడా ఇచ్చాము. అదంతా అగ్రికల్చర్‌కే పోతోంది. ఈ రూ.1500 కోట్లు కాకుండా అదనంగా మరొక రూ.500 కోట్లు అవుతుంది.

ఈ సంవత్సరం హైడల్ పవర్ పూర్తిగా పోయింది, థర్మల్ మీద ఆధారపడుతున్నాము. హైపవర్‌ను మనం హైకాస్ట్‌తో కొంటున్నాము. అగ్రికల్చరల్ డిమాండ్ పెరిగింది. ఈ వేరియేషన్స్ అన్నీ చూసుకుని ఏమాత్రం అనుమానం లేకుండా చాలా స్పష్టంగా అప్పీలు చేశాను. ఈ సంవత్సరం ఇబ్బందులు ఉన్నాయి, నాగార్జునసాగర్‌లో నీరు లేవు, శ్రీశైలంలో నీరు లేవు, హైడల్ పవర్ పూర్తిగాపోయింది కాబట్టి ప్రజలు అర్థంచేసుకుని మెట్టపైర్లు వేసుకోమని చెప్పాము. ప్రజలు కూడా సహకరించారు. దానివలన కొంతవరకు నయమైనది. రూ.2,300 కోట్లు ఈ సంవత్సరం ప్రభుత్వం సబ్సిడి ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఒక్క అగ్రికల్చర్ కోసం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.2,300 కోట్లు కేటాయిస్తున్నాము.

ఈనాడు ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నామో చెప్పమని అడుగుతున్నారు. కర్ణాటక చాలా స్పష్టంగా చెప్పింది. ఆరు గంటలపైన ఒక్క నిమిషం కూడా ఎక్కువ ఇవ్వలేమని కర్ణాటక ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. మహారాష్ట్రలో 4 గంటలు కూడా సరిగా ఇవ్వటంలేదు. ఆవిధంగా కాకుండా ఈనాడు వేసిన పంటలు కాపాడటం కోసం, కొంతమంది వరిపంట పెట్టినా సరే వాటిని కాపాడటం కోసం ప్రయత్నిస్తున్నాము. ఇంతకుముందు కొంతమంది మాట్లాడారు. అందరు ఎమ్.ఎల్.ఎ.లు ఇక్కడ ఉన్నారు. పోయిన సంవత్సరంకంటే మెరుగైన క్వాలిటి పవర్‌ను ఈ సంవత్సరం అందించాము. ఇది వాస్తవమని మీకు తెలియచేస్తున్నాను. ఈనాడు ఎలాంటి విషయాల్లో మన ఎమ్.ఎల్.ఎ.లు ఇన్‌వాల్వ్ అవుతున్నారో గమనించాలి. ఈ హౌస్‌లో నేను అవన్నీ చెబితే బాగుండదు. ఇంకొక మాట చెప్పారు, సమర్థవంతంగా రన్ చేయటంలేదని మీరు మాట్లాడుతున్నారు. క్రిస్టల్ రేటింగ్‌లో మీరు చూస్తే భారతదేశంలో ఏదైనా మంచి ఎలక్ట్రిసిటి యుటిలిటి ఉందంటే, ఇప్పటికి కూడా హయ్యస్ట్ మార్క్స్ , మనం సరిగా రన్ చేయలేకపోయినా, ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని మనవిచేస్తున్నాను. ఒకప్రక్క వ్యవసాయాన్ని ఆదుకుంటూ సబ్సిడీ ఇస్తూనే ఇంకొక ప్రక్క ఎక్కడెక్కడ కలెక్ట్ చేయాలో అక్కడ చేస్తున్నాము. దానివల్లే మనం మొదటి స్థానంలో ఉన్నాము. ఇవన్నీ వదలిపెట్టి ముఖ్యమంత్రిగారు నిలదీయమన్నారు కాబట్టి నిలదీస్తున్నామని చెబుతున్నారు. మీరు ఎవరిని నిలదీస్తున్నారు? ఎవరైతే పర్మిషన్ లేకుండా అనాథరైజ్డ్‌గా కరెంట్ వాడుతున్నారో వారికి సహకరిస్తున్నారు. టీచర్‌గా పనిచేసే వ్యక్తి దొంగ కరెంట్ వాడుకుంటుంటే అతని పిలుపు మేరకు మీరు వెళ్లి ఎ.ఇ.పై దౌర్జన్యం చేయటం చాలా బాధాకరం. స్టార్టర్స్ అన్నీ అతని నెత్తిమీద పెట్టి ఊరంతా నడిపించుకుంటూ వెళ్లారు. నేను ముఖ్యమంత్రిగా చాలాసార్లు గట్టిగా అడగమని చెప్పానేగాని అనాథరైజ్డ్‌గా దొంగ కరెంట్ వాడేవారికి సహకరించమని నేనెప్పుడూ చెప్పలేదు. మనయొక్క చర్యలన్నీ ప్రజలు వాచ్ చేస్తున్నారు, వారే నిర్ణయిస్తారు. దయచేసి అలాంటి కార్యక్రమాలకు సపోర్ట్ చేయవద్దని మరొక్కసారి మిమ్మల్నందరినీ కోరుతున్నాను. పిలిపరేజ్ చేయమని, కరెంట్ ఛార్జీలు కట్టవద్దని చెప్పటం చాలా సులువు. అగ్రికల్చర్‌క్రింద చాలా తక్కువ కలెక్ట్ చేస్తున్నామని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇండస్ట్రియల్, కమర్షియల్ సెక్టార్‌లలో కష్టపడి డబ్బు వసూలు చేస్తున్నారు. వసూలు చేయకపోతే, బిల్స్ కట్టకపోతే కరెంట్ రాదు,

ఉన్న కరెంట్ పోతుంది. ఈ వాస్తవాలు మీరు అర్థంచేసుకోవాలి. ఈనాడు ట్రాన్స్‌కో ఎమ్.డి. పనిచేస్తున్నారంటే ఆ యూనిట్ బాగుపడాలని, ఆ డిపార్ట్‌మెంట్ బాగుపడాలని చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదని మీకు తెలియచేస్తున్నాను.

ఈ హౌస్‌లో మాట్లాడేప్పుడు మనం పాజిటివ్‌గా మాట్లాడాలి, వాస్తవాలు మాట్లాడాలి. రైతులకు అందరికీ అన్యాయం జరిగిందని ఒక ఊరిని దృష్టిలోకి తీసుకుని మాట్లాడటం కరెక్ట్ కాదు. ప్లానింగ్ బోర్డ్‌లో చాలా విషయాలు మాట్లాడారు. నేను కూడా మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్.ఎల్.ఎ.లతో చెప్పాను. ప్లానింగ్‌బోర్డ్‌లో జనార్ధనరెడ్డిగారు కూడా చెప్పారు. వాళ్లువాళ్లు అక్కడ ఎడ్జస్ట్ కావాలని అనుకున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్.ఎల్.ఎ.పైన కంప్లైంట్ ఇచ్చింది. నాన్‌కోఆపరేషన్‌తో స్ట్రైక్‌కు పోతామని అన్నారు. ప్లానింగ్‌బోర్డ్‌లో డిస్కస్ చేశారు. పరిష్కారం చేసుకోవాలని ఇద్దరూ కూర్చుని మాట్లాడుకున్నారు. ఎప్పుడైతే ఇది జరిగిందో ఎమ్.ఎల్.ఎ.గారు కొంతమందిని ప్రేరేపించి ఎస్.సి. కేసు పెట్టించారు. ఇది మనకు తగుతుందా? అందులో ఎస్.సి. బెనిఫిషరీ లేరు. నేను పేర్లు చదివిన రెండు కుటుంబాలే ఉన్నాయి. ఆ రెండు కుటుంబాలే ఉండగా ఎస్.సి. హరిజన క్రింద కేసు పెట్టించారు. ఏవిధంగా మనం పోతున్నామో ఆలోచించుకోవాలి. లా మేకర్స్ లాను ఏవిధంగా బ్రేక్ చేస్తున్నారో తెలుసుకోవటానికి ఇది బెస్ట్ ఎగ్జాంపుల్. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం తగదు.

నేను చెప్పక్కర్లేదు, మీ ఎమ్.ఎల్.ఎ.లనే అడగండి. సగంమంది ఇది వద్దని చెప్పారు, కొంతమంది కావాలని వచ్చారు. ప్లానింగ్‌బోర్డ్‌లో మీ ఎమ్.ఎల్.ఎ.లే ఆరోజు మేము తప్పు చేశామని బాధపడ్డారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యను మీరు రాజకీయం చేస్తున్నారు తప్ప మేము రాజకీయం చేయటంలేదు. మీరు రాజకీయ లబ్ధికోసం ప్రయత్నిస్తున్నారు. మేము క్రమశిక్షణతో ముందుకుపోతున్నాము. ఇలాంటి చర్యలు మీరు ప్రోత్సహిస్తే మీయొక్క కారెక్టర్‌గురించి, మీగురించి ప్రజలు ఆలోచించుకుంటారు. నేను ప్రజలకే వదిలేస్తున్నా. దయచేసి మీరు పూర్తిగా మారి ఇటువంటి ఇష్యూస్ జోలికిపోకుండా గవర్నమెంట్ చేసే మంచి పనులకు సహకారం అందిస్తారని మరొక్కసారి కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.
మ.2.10

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇదేదో కేవలం వీపనగండ్ల అనే ఒక గ్రామానికి చెందిన సమస్య అనీ, అదీ అందులోని రెండు కుటుంబాలకు సంబంధించిన సమస్య అని సెలవిచ్చారు. ఆ రెండు కుటుంబాలకు సంబంధించిన వారు గడచిన నాలుగైదు సంవత్సరాలుగా బ్రహ్మాండంగా పంటలు పండించుకుంటున్నారు కాని బిల్లులు కట్టడం లేదని చెప్పారు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని ఇప్పుడే రాష్ట్రంలో తమ ఇష్టమొచ్చిన అసెంబ్లీ సెగ్మెంట్‌కు వెళ్లమనండి. నవంబర్ 17వ తారీఖు తరువాత మీరు బలవంతపు వసూళ్లు చేయడం లేదని చెప్పమనండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. నేను జిల్లాలకు ఎక్కడకు టూరు వెళ్లినా చాలామంది అడగడం జరిగింది. పంటలు పండించుకున్న వారు తప్పకుండా కట్టాలి. పంటలు పండని వారికి రీషెడ్యూల్ చేస్తాము లేదా పోస్ట్‌పోన్ చేస్తాము. ఎవరిపైతే బావులు ఎండిపోయాయో వారు సరెండర్ చేస్తే ఏమాత్రం చార్జీలు వుండవని, కనెక్షన్‌చార్జీలు వుండవని చెప్పాను. దానిపై దగ్గర దగ్గర 36 వేలు సరెండర్ చేశారు. నేను చెప్పినమేరకు సరెండర్ చేసిన తరువాత కలెక్షన్‌ను కంపేర్ చేసి చూసినప్పుడు పోయిన సంవత్సరం డిసెంబర్‌లో 64 కోట్ల 40 లక్షలుంటే ఈ సారి 14 కోట్ల 16 లక్షలు వచ్చింది. పోయిన సంవత్సరం జనవరిలో 37 కోట్ల 58 లక్షలుంటే ఈ సంవత్సరం జనవరిలో 12 కోట్ల 66 లక్షలు వచ్చింది. ఎవరైతే బావుల దగ్గరున్నారో, ఖరీఫ్, రబీల్లో ఒకటి, రెండు ఎకరాల్లో పండించుకున్నారో వాళ్లు చెల్లించాలని, లేకపోతే చాలా సమస్యలు వస్తాయని చెప్పడు జరిగింది. చెల్లించడంలో ఇబ్బందులున్నాయని చెప్పడం వల్లనే సర్‌చార్జి 74 కోట్లు రైటాఫ్ చేస్తామని, నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో కట్టడానికి అవకాశం ఇస్తామని నేను పబ్లిక్ మీటింగుల్లో చెప్పడం జరిగింది. కరెంట్ కావాలంటే ఇవి కట్టక

తప్పదని లేకపోతే సమస్యలు వస్తాయని నేను ఎక్కడికి పోయినా ఈ విషయాలు చెబుతున్నాను. కాబట్టి ప్రతిపక్ష నాయకులు చెప్పింది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రాక్టికల్‌గా మాట్లాడడం లేదు.ఇంతకుముందు రైతు బావి కిందనో మోటారు కిందనో ఐదెకరాలు పండించుకునేవాడు. ఇప్పుడు వర్షాలు లేక బావులు, బోర్లు ఎండిపోవడమో, లేక నీరుపూర్తిగా తగ్గిపోవడమో జరగడం వల్ల ఐదెకరాలు సాగు చేసుకునే రైతు ఒక ఎకరమో, అర ఎకరమో పండించుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు సెలవిచ్చినట్లు వాళ్ల సర్వీసులను వెనక్కు తీసుకుంటే వాళ్లు ఏదో కొద్ది సెంట్లలో పండిస్తున్నఈ మాత్రం గడ్డి కూడా పశువులకు దొరకదు. వాళ్ల సర్వీసుల్ని డిస్‌కనెక్ట్ చేస్తే రైతులకు ఆ మాత్రం నీరు కూడా దొరకదు. ఇక్కడ ఏసీరూముల్లో కూర్చున్న వారికి రైతుల బాధలు ఏమి తెలుస్తాయి?

(అంతరాయం)

మీరు మంత్రులు ఇక్కడ ఏసీ రూముల్లో కూర్చొని ఎందుకండీ భుజాలు తడుముకుంటారు?ఏం, మీ మంత్రులు ఏసీ రూముల్లో ఉండడం లేదా?

(అంతరాయం)

మీకు రైతుల బాధలు తెలియవు. దురదృష్టం జనార్ధన్.... మీరు చెప్పిన ఆ వీపనగండ్లలోని రైతు తన సొంత పొలానికి గడచిన నాలుగైదేళ్లుగా కరెంట్ బిల్లులు కట్టడం లేదన్నారు. గడచిన మూడు, నాలుగు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం నూటికి 90 శాతం బ్రహ్మాండగా వున్నారు. మాంచి స్థితిమంతులుగా వున్నారనుకుంటున్నారా? వారికి ఏవిధమైన ఇబ్బందులు లేవు, వారికి ఎటువంటి కష్టాలు లేవనుకుంటున్నారా? గడచిన నాలుగైదు సంవత్సరాలుగా మీ మహబూబ్ నగర్ జిల్లాలో కరువు రావడం లేదా?

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః వచ్చింది.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మరి కరువు వచ్చిందంటున్నారు. పంటలు బాగా పండిస్తున్నారంటున్నారు. ఇంతకుముందు నాలుగైదు ఎకరాల్లో పంటలు పండించిన రైతులు ఈనాడు ఒక ఎకరంలోనో అర ఎకరంలోనో పండిస్తే అదిఎక్కువ పండించినట్టా? ఒక్క మహబూబ్ నగర్ జిల్లానే కాదు రాష్ట్రం మొత్తం అంతా ఇదే పరిస్థితి వుంది కదా?

అధ్యక్షా. నేను ఒకటే అడుగుతున్నాను ముఖ్యమంత్రి గారూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం మన రాష్ట్రంలోనే ప్రతి సంవత్సరం రెండు, మూడు వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాని వారి గురించి ఒక్కసారైనా వాళ్లెందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో ఆలోచించారా? కనీసం వాళ్ల ఆత్మహత్యల మీద ఒక కమిటీని వేసి రిపోర్టుఇవ్వమని అన్నారా?

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః మీరు నెలలో 30 దినాలూ ఇదే మాట్లాడుతారా?

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మంత్రి గారు మాట్లాడుతూ కొల్లాపురంలో రు. 25 కోట్ల కరెంట్ సరఫరా చేశాము కాని వారి దగ్గర నుండి వసూలు చేసింది కేవలం రెండు కోట్ల రూపాయలు మాత్రమే అంటున్నారు. ఈ రు.25 కోట్లు అన్నది ఎవరి లెక్కలండీ? మీరు జీ.వీకె. స్పెక్ట్రమ్ కంపెనీలకు ప్రతి సంవత్సరం అదనంగా చెల్లిస్తున్న రు.200 కోట్లు ఈ కొల్లాపూర్ రైతులు

కట్టాలా? చెప్పండి ముఖ్యమంత్రి గారూ? జీ..వీకె. స్పెక్ట్రమ్ కంపెనీలకు ప్రతి సంవత్సరం రు.200 కోట్లుఅదనంగా చెల్లిస్తున్నట్లు కాగ్ అక్షింతలు వేస్తే కనీసం దానిని తగ్గించడానికి మీరు ఏమాత్రం ప్రయత్నించలేదు. ఇంతా చేసి రైతుల దగ్గర నుండి వచ్చే డిమాండ్ కేవలం ఆరు శాతం మాత్రమే అంటున్నారు. మరి ఆ ఆరు శాతం వసూలు చేయకపోతే ఏమైనా ఇబ్బందా మీకు? దానిని కూడా ఫ్రీగా ఇచ్చివేయండి. చెప్పండి ముఖ్యమంత్రి గారూ? ఈ రాష్ట్రంలో మొత్తం అన్ని రకాలైన ప్రచారాలకు ఎంత ఖర్చు పెడుతున్నారు? ఈ అసెంబ్లీ నుండి మీ ఇంటి దగ్గరికి వెళితే దారిలో మీ ఫోటోలున్న హోర్డింగులు కనీసం 40 అయినా లేకపోతే ఎటువంటి ఛాలెంజ్కైనా రెడీ. మీ అన్ని రకాలైన ప్రచారాలకు, మీరు జన్మభూమి మీటింగులకు వెళ్లేటప్పుడు అక్కడికి జనాలను లారీల్లో, బస్సుల్లో తీసుకురావడానికి ఇవన్నీ గవర్నమెంటు ఖర్చులే కదా? మీ జన్మభూమిప్రచారం ఖర్చులుఇవన్నీ కలిపి కనీసం మూడు, నాలుగు వందల కోట్లకు తక్కువుండదు.ఈ రోజున రైతాంగం నుండి వసూలు చేస్తున్న ఈ డబ్బు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ అంత కంటే ఎక్కువ వుండదు. కాబట్టి ఈ మూడు, నాలుగు వందల కోట్ల రూపాయల ప్రచార ఆర్భాటాలను మానేసి దానికి బదులుగా రైతాంగానికి ఇస్తే ఇబ్బంది ఏమిటి?

(అంతరాయం)

కొల్లాపురం శాసనసభ్యుడు అర్ధరాత్రి ఇక్కడికి వస్తున్నాడట.మళ్లీ ఉదయమే వెళ్లిపోతున్నాడట. ఆయన ఎన్నో బాధల్లో ఉన్నాడట. ఆ బాధల కంటే జైల్లోనే వుంటే బాగుంటుందని అనుకున్నాడట. అధ్యక్షా, ఒక సహచర శాసనసభ్యుని గురించి ఈ విధంగా మాట్లాడడం ఎంత అన్యాయం? అధ్యక్షా, వారిచ్చిన స్టేట్మెంట్లోనే ట్రాన్స్కో స్టార్టర్లను తీసుకువెళ్లడం నిజమే. –నాగం. ప్రభాతవార్త. ట్రాన్స్కో వాళ్లు స్టార్టర్లను తీసికెళ్లింది 21వుండగా అందులో 13 ఆథరైజ్డ్ కాగా మిగతా 8 అనాథరైజ్డ్అని రాష్ట్ర పంచాయతిరాజ్ శాఖ మంత్రి నాగం జనార్ధన రెడ్డి అంగీకరించారు. వాటిని ట్రాన్స్కో వారు డిసెంబర్లో ఎత్తుకెళితే వాటిని ఇప్పుడు ప్రభుత్వం చేసిన తాజా నిర్ణయం పరిధిలోకి తీసుకురావడం సరికాదన్నారు. అధ్యక్షా, ఈ నిర్ణయం నవంబర్ 15వ తేదీన తీసుకున్నారు.

మ.2.20

అధ్యక్షా, దయచేసి గమనించండి. వాటిని ట్రాన్స్కో వాళ్లు డిసెంబరులో ఎత్తుకెళితే , దాన్ని ఇప్పుడు తాజాగా ప్రభుత్వం చేసిన నిర్ణయం పరిధిలోకి తీసుకరావడం సరికాదన్నారు. ఈ నిర్ణయం జరిగింది నవంబర్ నెల 15వ తారీఖు. నవంబరు నెలలో ఈ నిర్ణయం జరిగిందనే విషయం తెలియక డిసెంబరని అన్నారు. నిజానికి ఈ స్టార్టర్లు తీసుకెళ్లింది డిసెంబరులో కూడా కాదు, ఫిబ్రవరిలో తీసుకెళ్లారు. అయినా, నవంబర్ 15 తర్వాత ఎప్పుడు తీసుకెళ్లినా తప్పే . అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెబుతూ, ఇవన్నీ మూడు, నాలుగు సంవత్సరాల నుంచి అరియర్స్గా వున్నాయన్నారు. మహబూబ్నగర్ జిల్లాతో సహా చాలా జిల్లాల్లో ఆ మూడు నాలుగు సంవత్సరాల నుంచి పంటలు సరిగా పండలేదండీ. మీరంటున్నారూ, పంటలు పండిన వారు డబ్బులు కడితే ఏం? అని. అయ్యా, ఈ రాష్ట్ర రైతాంగానికి పుష్టిగా డబ్బు వుంటే, గత ఐదారు సంవత్సరాల కంటె ఈరోజు మెరుగైన పరిస్థిలో వారుంటే, వాళ్ల పరిస్థితి ఆర్థికంగా బాగా వుంటే, వాళ్లు ఆత్మహత్యలు చేసుకోవలసిన అవసరం లేకుండింటే, దేహీ అని అడుక్కోవలసిన పరిస్థితి ఏ రైతుకూ రాదండీ. మీలాంటి ప్రభుత్వాల దగ్గర దేహీ అని బిచ్చం ఎత్తుకోవలసిన అవసరం వాళ్లలో ఏ ఒక్క రైతుకూ రాదు. రైతుకు ఆత్మాభిమానం వుంటుంది. కాని వాడికి వల్లకాక, వేరే మార్గం లేక బ్రతకడానికి నానా కష్టాలు పడుతున్నాడు. వాళ్ల ఇబ్బందులు కొంచెం కూడా గమనించకుండానే మీ ప్రభుత్వ ఉత్తర్వుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. సమస్యను మళ్లీ మనవి చేస్తున్నాను, ఒక్క వీపనగండ్లే కాదు, రాష్ట్రం మొత్తం మీదా ఇదే పరిస్థితి వుంది. మీ ఇష్టం వచ్చిన అసెంబ్లీ సెగ్మెంటు పేరు చెప్పండి, పోదాం . ఆ అసెంబ్లీ సెగ్మెంటులో ఎన్నో సార్లు ట్రాన్స్ఫార్మర్స్ పొరపాటున కాలిపోతే, వాటిని రీప్లేస్ చేయమని అడిగితే, మీ ఏరియాలో మీ ట్రాన్స్ఫార్మర్స్ క్రింద లక్ష రూపాయల బకాయిలున్నాయి,

అందులో యాభైవేల రూపాయలు కట్టకుంటే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వమన్నారు. ఈ మాట ఏ ఒక్క శాసనసభ్యుడు వినలేదో చెప్పమనండి. మీ పార్టీ సభ్యులనే అడగండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజశేఖర్‌రెడ్డిగారూ, డిమాండ్స్ చాలా వున్నాయి. మీరే గంటలకొద్దీ మాట్లాడితే ఎలా? దయచేసి ముగించండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఇంతకంటె ప్రధానమైన మరొక డిమాండు వుండదు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దాన్ని రీప్లేస్ చేయమని అడిగితే, మీ బకాయిలు ఎప్పటి నుంచో వున్నాయి, వాటిని ఈరోజు కట్టండని అడుగుతున్నారంటే ఇది అవాస్తవమా? అని అడుగుతున్నాను. అంతెందుకు, మీ శాసనసభ్యులనే అడగండి. అటువంటి పరిస్థితుల్లో, కృష్ణారావు గారు నాటకీయంగా చేస్తున్నారు, రాజకీయం చేస్తున్నారని అనడం తప్పు , పాపం అది. కృష్ణారావు ఎటువంటి మనిషో మాకే కాదు, మీలో చాలామందికి తెలుసు . ఆయన నోటి నుంచి పల్లెత్తు మాట ఏ ఒక్కరోజూ వచ్చిన పరిస్థితి లేదు. ఆయన ఏ ఒక్కరోజు కూడా పల్లెత్తు మాట్లాడినట్లుగా కనీసం నేను వినలేదు. అటువంటి పెద్ద మనిషిని, సహచర ఎంఎల్ఏ ను ఇంత అన్యాయంగా మాట్లాడుతున్నారంటే, జనార్ధన్‌రెడ్డిగారూ, ఇది మీ గౌరవాన్ని ఇనుమడింప జేస్తుందేమో నాకు తెలియదు గాని ఈ సభ గౌరవం మాత్రం పెరగదు. ఇది చాలా తప్పు. ఈవిధమైన కార్యక్రమాలు చేయకూడదు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈరోజు బేషజాలకు పోవద్దు, రాష్ట్ర రైతాంగం విపరీతమైన సంక్షోభంలో వుంది. 35వేల మంది కనెక్షన్స్‌ను తీసుకొచ్చి ఇచ్చారని మీరన్నారే, వాళ్లు ఎందుకిచ్చారంటే , బోరులో గాని బావిలో గాని ఒక్క చుక్క నీరు కూడా లేని పరిస్థితుల్లో ఇచ్చారు. అటువంటి వాళ్లే సర్వీసులను సరెండర్ చేశారు. కాని ఐదెకరాలు పారే రైతుకు ఎకరో, అర్థ ఎకరో, పావెకరకో ఐదు నిముషాలే, ఇరవై నిముషాలో, అర గంటో నీళ్లు వచ్చే పరిస్థితి వుండి, లేకపోతే పశువులకు నీటి ఆధారం అదే అయినపుడు, లేదా ఇరభై సెంట్లలో, ముప్పై సెంట్లలో పశువులకు గడ్డి వేసుకునే వాళ్లకు సర్వీసు డిస్‌కనెక్ట్ చేయడానికి అవకాశమే వుండదు. మీరు కొంచెం ప్రాక్టికల్‌గా ఆలోచన చేయండి. రైతాంగంపై మీకు ఇంత తీవ్రమైన కక్ష వుండకూడదని మనవి చేస్తున్నాను. ఇటువంటి దుర్భిక్ష పరిస్థితుల్లో రైతాంగం గురించి ఆలోచించకుంటే ఇక మనమెప్పుడూ కూడా ఆలోచన చేయలేమని మనవి చేస్తున్నాను. ఒక్క వీపనగండ్లలో మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం మీద ఇదే పరిస్థితి వుంది. తప్పని సరిగా నవంబర్ 15 నుంచి ఏ ఒక్క చోట డిస్‌కనెక్ట్ చేయము, ఎక్కడ కూడా బలవంతపు వసూలు చేయమని మీరంటున్నారు, అయితే అంతకుముందు మూడు, నాలుగు సంవత్సరాల నుంచి పైర్లు పండిన వాళ్ల దగ్గర నుంచి వసూలు చేయకుండా ఎలా వుంటామని అంటున్నారు. ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను. ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్న రైతాంగం గురించి ఆలోచించేది పోయి ఈవిధంగా వ్యవహరించడం సబబు కాదు. అన్నిటి కంటె ముఖ్యంగా ఈరోజ ఒక్క రూపాయి కూడా బిల్లు కట్టలే పరిస్థితి వుంది కాబట్టి మరొకసారి అడుగుతున్నాను. కృష్ణారావుగారి విషయంలో ప్రభుత్వం క్షమాపణ చెప్పి, ఆయనను విడుదల చేయవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్ర రైతాంగం మొత్తానికి మీరు క్షమాపణ చెప్పవలసిన అవసరం వుంది. కారణమేమంటే, తొమ్మిదిగంటల పాటు నిరంతరంగా కరెంటు ఇస్తామన్న మిమ్ములు నమ్ముకుని పంటలు వేసుకుంటే, కేవలం అయిదారు గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదు. మార్చి ఆఖరు తర్వాత అసలే కరెంటు ఇవ్వమని అంటున్నారు. దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు. మిమ్ములను నమ్ముకుని పైర్లు వేసుకున్నారు, మిమ్ములను నమ్ముకుని పండ్ల తోటలు పెట్టుకున్నారు, వాళ్ల పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. పండ్ల తోటల వారికి కరెంటు ఇవ్వరా? మార్చి ఆఖరు తర్వాత అసలే ఇవ్వరా? మీరు చెబుతున్న తొమ్మిది గంటలు ఈక్వలెంటు టు ఇరవై నాలుగు గంటలు అనుకుందాం . ఆ తొమ్మిది గంటలైనా సరిగా ఇవ్వడానికి మిగిలిన రంగాలకు అవసరమైన మేరకు తగ్గించండి. ఇంతకు ముందు ఖర్చు అవుతున్న దానికంటె ఇపుడు తక్కువ ఖర్చు అవుతోంది. ఈరోజు మరింత అన్యాయమైన విషయమేమంటే, ఆర్‌టిపిపి ఎంతైతే కరెంటును ప్రొడ్యూస్ చేస్తోందో, దాన్ని తగ్గించమంటున్నారు. ఎన్‌టిపిసి నుంచి ప్రతి రోజూ వచ్చే పన్నెండు మిలియన్ల యూనిట్లను మాకవసరం లేదని చెప్పి వాళ్ల దగ్గర నుంచి తీసుకోవడం లేదు. విశాఖపట్నం స్టీలు ప్లాంటు నుంచి వారికున్న కెపాసిటీలో కనీసం ముప్పై మెగావాట్లను ఎలక్ట్రిసిటీ

బోర్డుకు ఇస్తామంటే మాకొద్దు, అవసరం లేదన్నారు. ఇదంతా కరెంటు లేక కాదు, కరెంటు వుండి కూడా ఇవ్వడం లేదు. రైతులకు ఇస్తే ఎలాగైనా వారికి స్లాబు రేటే కదా! ఎలాగైనా వసూళ్లు మామూలే కదా! ఎక్కడైనా కరెంటు కట్ చేయవలసి వస్తే, ముందుగా రైతులకు ఇచ్చే కరెంటునే కట్ చేస్తున్నట్లు కనబడుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్. టైము చాలా అవుతోంది. గంటల కొద్దీ మాట్లాడితే ఎలా?

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, మీరు కూడా రైతులే. రైతుల సమస్యలు మీకు అర్థం కావా? ఈ రాష్ట్రంలోని 70 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన వారే. అలాంటపుడు వ్యవసాయం గురించి మాట్లాడకపోతే ఎందుకండీ ఈ సభ? ఇంతకంటె ముఖ్యమైన డిమాండు ఏమి వుంటుంది? ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం బకాయిల గురించి మాట్లాడవద్దు. బకాయిలను పూర్తిగా waive చేయండి. ఇప్పటి నుంచైనా సరే ఖచ్చితంగా పూర్తిగా తొమ్మిది గంటలు రైతులకు కరెంటు ఇచ్చే కార్యక్రమాన్ని చేయమని మరొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్, గౌరవ ప్రతిపక్షనాయకులు ఒక బాధ్యత గల వ్యక్తి. సమాచారం తెలియకుండా ఏదైనా మాట్లాడితే అదొకటి. కాని వారి దగ్గర సమాచారం లేదని నేను నమ్మడం లేదు. సమాచారం వుండి కూడా కొన్ని ఫ్యాక్ట్స్‌ను వారు మరొక రకంగా చెబుతుంటారు. చాలాసార్లు నేను ఈ హౌస్‌లో చూశాను. ఈరోజు కృష్ణారావు గారి విషయంలో ప్రభుత్వం క్షమాపణ చెప్పి, వారి మీద వున్న కేసును ఇమ్మీడియేట్‌గా విత్‌డ్రా చేసుకోమంటూ వారు మాట్లాడారు. అధ్యక్షా, ఈరోజు మీరు కూడా ఆలోచన చేయండి. అనేక సందర్భాలలో ఎన్నో విషయాలలో మనస్పర్థలు వస్తుంటాయి. మన జిల్లాలో కూడా ఎంతోమంది అధికారులు మనం అనుకున్న విధంగా పని చేయకపోతే మనం అప్పుడపుడు కేకలు వేస్తుంటాం, మందలిస్తుంటాం . ఈ విధంగా పని చేయమని చెబుతాం . అప్పటికి కూడా కాకాపోతే ఆ పై అధికారి దృష్టికి ఆ విషయాన్ని తీసుకొచ్చి పని చేయని వారిని ట్రాన్స్‌ఫర్ చేయించడం, పొరపాటు చేస్తే యాక్షన్ తీసుకోవడ ం జరుగుతుంది. ఆవిధంగా ఒక సిస్టం వుంటుంది. ప్రతిపక్షంలో వున్న సభ్యులు కూడా పని చేయని అధికారుల గురించి ప్రభుత్వానికి రాస్తుంటారు. కాని ఇక్కడ ఒక ఆఫీసరు స్టార్టర్స్ తీసుకెళ్లడం తప్పని ఎంఎల్‌ఏ భావించి వున్నట్లయితే, చర్యలు తీసుకోవడానికి ఒక పద్ధతి వుంటుంది, పై ఆఫీసర్‌కు చెప్పాలి, లేదా ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలి. అధికారి తప్పు చేస్తే కేసైనా పెట్టుకోవాలి. That is a system.
మ.2.30

కాని ఇతను ఎర్లీ మార్నింగ్ ఆరున్నరకే ఎ.ఇ. ఇంటికి పోయి, అతను తన భార్యా పిల్లలతో ఉంటే, అక్కడ నుండి ఈడ్చుకొంటూ కార్లో కూర్చోబెట్టుకొని పోయి, కార్లో కూడ అతన్ని తిడుతూ..... ఇవన్నీ మీకు ఎలా తెలుసు అని అడగవచ్చు.....కాని ఈ సంఘటనను చూసిన వాళ్లు, అక్కడ ఉన్న వాళ్లు చెప్పిన దాని ప్రకారం...... అతన్ని లాక్కొంటూ వెళ్లి రూమ్ లాక్ వేసి ఉంటే, లాక్ పగులగొట్టించి, ఆ రూమ్‌లో ఉన్న స్టార్టర్లను తీసుకొని పోయి, అతన్ని ఊరంతా ఊరేగించుకొంటూ, అటు లాగి, ఇటు లాక్కొంటూ వెళ్లుతుంటే, వర్కర్స్ వద్దని చెప్పినా వాళ్లను రెచ్చగొడుతూ చౌరస్తాలో మీటింగ్ పెట్టి ప్రజల ముందు దుర్భాషలాడాడు. ఏ.ఇ. పొరపాటు చేశాడో లేదో దటీజ్ ఎ డిఫరెంట్ ఇష్యూ . ఎంతో మంది పొరపాట్లు చేస్తున్నారు. అయితే దానికి ఒక పద్ధతి ఉంది. తమ ఎ.ఇ.కి అన్యాయం జరిగిందని వాళ్లు అంతా యూనియన్ మీటింగ్ పెట్టుకొని పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. He is also a citizen. అతని హోదాను ప్రక్కన పెట్టండి. యాజ్ ఏ సిటిజన్, అతనికి రైట్ ఉందా లేదా చెప్పండి. ఒక ఎం .ఎల్.ఏ. ఈ విధంగా తమ ఎ.ఇ.ని కొట్టుకొంటూ తీసుకొని వెళ్లడంతో పోలీసు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు బేయిలబుల్ అఫెన్స్ కింద కేసు పెట్టారు. ఇదంతా బహిరంగా జరిగింది. దాపరికంగా జరగలేదు. ప్రజలందరూ చూశారు. పత్రికలు వ్రాశాయి, ఫోటోలు వచ్చాయి. పోలీసులు కేసు పెట్టినప్పటికీ, తరువాత పర్సనల్ బాండ్ తీసుకొని వెళ్లండి, మీరు రెస్పాన్సిబుల్ పర్సన్, కాబట్టి మిమ్మల్ని జైలులో పెట్టవలసిన అవసరం లేదు, మీరు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు కాబట్టి, పర్సనల్ బాండ్

తీసుకొని వెళ్లండి అని పోలీసులు చెప్పినప్పటికీ కృష్ణారావు ఒప్పుకోలేదు. అయితే చట్టం ఉంది కాబట్టి, దాని ప్రకారం అతన్ని మేజిస్ట్రేట్ ముందు పెడితే, మేజిస్ట్రేట్‌గారు కూడ చెప్పారు, మీరు పర్సనల్ బాండ్ తీసుకొని వెళ్లండని. అయినా ఆయన వినలేదు. ఈ రోజుకీ కూడ పర్సనల్ బాండ్ మీద వెళ్లడానికి అభ్యంతరం లేదు. ఆ అవకాశం ఇప్పటికీ ఉంది. అయితే ఇక్కడ చూసిన తరువాత ఈ రోజును ఈ ఇష్యూని పొలిటిసైజ్ చేయడం కోసమే, కృష్ణారావును వెనకేసుకోని మాట్లాడటం, అతను ఇంకా జైలులోనే ఉండాలని కోరుకోవడం , దానికి మీరు సపోర్టు చేస్తూ మాట్లాడుతున్నారు. వ్యక్తిగత పూచీకత్తుతో బయటకు రావడానికి అవకాశం ఉన్నప్పటికీ, ఆ విధంగా చేయకుండా, ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ఏ విధంగా మాట్లాడుతారండీ మీరు? గతంలో కూడ అనేక సందర్భాల్లో ఇటువంటి పరిస్థితులు వచ్చినపుడు చెప్పాను. మీ దగ్గర సమాచారం ఉండి చెపుతారో లేక చెపుతారో తెలియదు. మీరు మాత్రం కొన్ని విషయాల్లో అనవసరమైన పట్టుదలకు పోయి, మిమ్మల్ని నమ్ముకొన్న వాళ్లు , మీ ఫాలోయిర్స్ విషయానికి వచ్చేసరికి వారు ఎన్ని తప్పులు చేసినా వెనకేసుకొని వచ్చే పద్ధతి అలవాటు మీకు ఉంది. అది మంచిది కాదని రాజశేఖర్‌రెడ్డిగారికి చెపుతున్నాను. యూ ఆర్ రెస్పాన్సిబుల్ పర్సన్. బేయిల్‌బుల్ అఫెన్స్ కింద వెళ్లడానికి అవకాశం ఉండి కూడ, ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని, భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిందిగామిమ్మల్ని కోరుతున్నాను.

(కాంగ్రెస్‌సభ్యులనుండిఅంతరాయం)

## గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదన

MR. DEPUTY SPEAKER : The discussion on 304 has been closed. Now, I would like to ask Sri G. Butchaiah Chowdary to move the Motion on Address by the Governor.

SRI G. BUTCHAIAH CHOWDARY : Sir, with your permission, I beg to move :

" That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Tenth Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 17-2-2003."

MR. DEPUTY SPEAKER : Motion moved.

SRI E.PEDDI REDDY: Sir, I am seconding the motion

## ప్రకటన

## గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదనకు సవరణలను ప్రతిపాదించుట గురించి

Mr. DEPUTY SPEAKER: I am to announce to the House that amendments to the motion will be received by Secretary Legislature till the evening of 19-2-03.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

(కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎంతవరకు చెప్పించాలండీ? నాకు అర్థం కావడం లేదు. ఒకే సబ్జక్టు మీద మూడు గంటలయింది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారా? This is not the way that the business should go on in this House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నేను ఇంతకు మునుపే చెప్పాను. పంటలు పండించుకున్న రైతులు మాత్రం తప్పనిసరిగా బకాయిలు చెల్లించవలసిన అవసరం ఉంది. లేకపోతే కరెంట్ రాదు. ఇంతకు మునుపే గౌ.సభ్యులు చెప్పారు. పక్కన ఉన్న కర్ణాటకతోబాటు, దేశంలో 14 రాష్ట్రాల్లో కరవు ఉంది. ఆ 14 రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. అక్కడ ఏమి చేస్తున్నారో ఒకసారి కనుక్కొంటే మీకు అవగాహన వస్తుంది. ఈనాడు రాష్ట్రంలో మీరు అడుగుతున్నారు. నాకేమి అభ్యంతరం లేదు, మీ ఎం .ఎల్.ఏ.లంతా బస్సు వేసుకొని, మీరు పరిపాలిస్తున్నటువంటి కర్ణాటక, మహారాష్ట్రాలకు వెళ్లి తెలుసుకొని రండి. మాకంటె మెరుగైన కరెంట్ ఇస్తుంటే, , మా కంటే తక్కువ ఖర్చుతో ఇస్తుంటే అప్పుడు అడగండి తప్పనిసరిగా సమాధానం చెపుతాను. అది లేకుండా, రాజశేఖర్‌రెడ్డి ఎప్పుడు మాట్లాడినా ఆయనకు అనుకూలంగా మాట్లాడుకుంటాడు తప్ప ఇంకొక విషయం మాట్లాడడు. నేను ఎన్నో సందర్భాల్లో చెప్పాను. మహబూబ్‌నగర్ జిల్లా ప్రక్కనే కర్ణాటక రాష్ట్రం ఉంది. మీరు వెళ్లండి మీ పార్టీ ముఖ్యమంత్రిగారే అక్కడ ఉన్నారు. మన రాష్ట్రం కంటే మెరుగైన కరెంట్ ఇస్తున్నాడా లేదా, ఎన్ని గంటలు ఇస్తున్నాడు, అక్కడ ఛార్జీలు కలెక్టు చేస్తున్నారా లేదా కనుక్కోండని. కర్ణాటకలో ఆత్మహత్యలు జరిగితే, అక్కడి అపోజిషన్ వారు కాంపన్‌సేషన్ పే చేయమంటే, కర్ణాటక ముఖ్యమంత్రి చాల స్పష్టంగా చెప్పాడు-- దీని వల్ల నష్టం వస్తుంది తప్ప లాభం రాదని. మొన్న మీ నాయకురాలు కర్ణాటకకు పోయి బహిరంగ మీటింగ్‌లో మాట్లాడుతూ తప్పనిసరిగా దొంగ కరెంట్‌ను అరికట్టవలసిందే, విద్యుత్ ఛార్జీలను మీరు వసూలు చేసి తీరాలని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే ఆంధ్ర రాష్ట్రానికి వస్తే మాత్రం రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తున్నారు. అందుకనే మీ పార్టీకి క్రెడిబిలిటీ లేదు. అందుకే మిమ్మల్ని ప్రజలు విశ్వసించడం లేదు. మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. నేను ఇందాక చెప్పినట్లుగా ఇక్కడ చూస్తే పేద రైతులు ఎవరూ లేరు, ఒకరికి 34 ఎకరాలు, మరొకరికి 44 ఎకరాలు, ఇద్దరు అన్నదమ్ములకు కలిపి 61 ఎకరాలు చొప్పున ఉన్నవారు ఉన్నారు. ఈ విధంగా ఇక్కడ చిన్న ఫార్మర్స్ గాని, వీకర్ సెక్షన్స్ గాని లేరని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. ఇదే కాకుండా అధ్యక్షా, నేను చాల స్పష్టంగా ఆదేశాలిచ్చాను. ఎవరయితే పంటలు పండించుకొన్నారో వారు విద్యుత్ బకాయిలు చెల్లించవలసిందే. పంటలు పండించుకోలేకపోయిన వారి విషయంలో రీ-షెడ్యూల్ చేస్తాం. అవసరమయితే కలెక్టరు ఆధ్వర్యంలో ఇద్దరు, ముగ్గురుతో ఒక కమిటీని చేసి, వాటన్నింటిని ఎనలైజ్ చేసి పంటలు పండించుకోలేకపోయిన వారి విషయంలో ఏ విధంగా రీ-షెడ్యూల్ చేయాలో చేయవలసిందిగా చెప్పడం జరుగుతుంది. ఎవరయితే సరెండర్ చేస్తారో వారు కట్టవలసిన అవసరం లేదు. వారికి పూర్తిగా మాఫీ చేస్తాం . కనెక్షన్ ఛార్జీస్ ఉండవు.

ఇందాక హోమ్ మినిస్టర్‌గారు చెప్పినట్లుగా రాజశేఖర్‌రెడ్డిగారు, తనను ఎవరైతే ఎంత గట్టిగా నమ్ముకొంటారో వారి మంచి చెడ్డలు ఎప్పుడూ చూడరు, వారిని సపోర్టు చేయడం తప్ప. ఇది మంచి, ఇది చెడ్డ అని చెప్పే అలవాటు వారికి ఎప్పుడూ లేదు. కాని మేము అట్లా కాదు. మా దగ్గర ఎవరు తప్పు చేసినా, బంధువులు చేసినా, మిత్రులు చేసినా ఖండించే మనస్తత్వం మాది . అందుకే ఒక క్రమశిక్షణ ప్రకారం పోతున్నాం . అది మీకు ఎప్పుడూ లేదు. మిమ్మల్ని నమ్ముకున్న వారు ఎటువంటి తప్పులు చేసినా సరే వారిని సపోర్టు చేసే మనస్తత్వం మీది. ఆ విధంగానే ఈనాడు మీరు సపోర్టు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదని మీకు

తెలియచేసుకొంటున్నాను. నేను పేర్లు చెప్పడం లేదు కాని ఈ హౌస్‌లో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరెవరు సపోర్టు చేస్తూ మాట్లాడారో , వారు వారి యొక్క తరువాతి పరిణామాలు ఎట్లా వచ్చాయో తెలుసుకొంటే సరిపోతుంది. వారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను. ఈ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉంది. వాళ్ల బాధలను అర్థం చేసుకున్నాం . వారికి కరెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది. మళ్లీ మళ్లీ సప్లయ్ చేయవలసిన అవసరం ఉంది. ఒకవైపు ట్రాన్స్‌కోను కాపాడుకొంటూ, మరో వైపు రైతుల్ని కాపాడుకొంటూ ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. దాంట్లో ఏ మాత్రం రాజీలేదని మరొక్కసారి తెలియచేసుకొంటూ మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

మ.2.40

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి : – ఇంతకు ముందు చెప్పాను . మళ్లీ ఇప్పుడు చెప్పాల్సి వస్తుంది . మిగతా రాష్ట్రాల పరిస్థితి వేరు . ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి వేరు అని . అధ్యక్షా, మనం వుంది ఆంధ్ర రాష్ట్రంలో –– 1999వ సంవత్సరంలో అసెంబ్లి ఎన్నికలు ఆంధ్ర రాష్ట్రంలో, కర్నాటక రాష్ట్రంలో ఒకే సారి జరిగాయి . కాంగ్రెసు పార్టీ అక్కడ పోటీ చేసింది . ఇక్కడా పోటీ చేసింది . ఎన్నికల మానిఫెస్టో అక్కడ విడుదల చేసింది . ఇక్కడ కూడా విడుదల చేసింది . అంధ్రప్రదేశ్ ఎన్నికల మానిఫెస్టోలో రైతులకు ఫ్రి పవర్ ఇస్తామని అంటె, కర్నాటకలో ఆ మాట అనలేదు . కారణం ఏమిటంటె, ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు మోటార్లు మీద ఆధారపడిన రైతాంగం చాలా ఎక్కువగా వుంది . సుమారు 22 లక్షల మంది మన దగ్గర కరెంటు మోటార్ల మీ ద ఆధారపడి వున్నారు . 12 లక్షలు తెలంగాణాలో, 4 లక్షలు పైగా రాయలసీమలో, దాదాపు 5 లక్షలు కోస్తా ఆంధ్రలో వున్నారుస . ఇంత పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల ఉత్పత్తి కోసం మోటార్లపై ఆధారపడిన రాష్ట్రం మరొకటి లేదు అని మనవిచేస్తున్నాను . మహరాష్ట్రంలో ఇంచుమించుగా వున్నా కూడా అక్కడ ఎక్కువగా తోటలు వున్నాయి . ఈ విషయాలు అన్ని చూడకుండా.... వెస్టు బెంగాల్‌లో లక్షా, 10 వేల మందికి మాత్రమే పంపుసెట్లు వున్నాయి . అక్కడ వర్షానికి వరిపండుతుంది . అక్కడ ఫ్రి పవర్ ఇవ్వడం లేదని ఇక్కడ ఫ్రి పవర్ అవసరం లేదు అనుకుంటె ఎట్లా? ఏ రాష్ట్రనికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రయోజనాలున్నాయి . ఏ రాష్ట్రనికి సంబంధించిన ఇబ్బంధులు ఆ రాష్ట్రానికి వుంటాయి . ఏ రాష్ట్రానికి సంబంధించిన అవసరాలు ఆ రాష్ట్రానికి వుంటాయి . అందుకు కోరుతున్నాను . ఈ రాష్ట్రానికివున్న ప్రత్యేకమైన ఇబ్బంధులను దృష్టిలో పెట్టుకుని చేయాలి . ఈ రాష్ట్రంలో రైతులు ప్రతి సంవత్సరం 200 – 300 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలా ఎక్కడా ఆత్మహత్యలు లేవు . ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ఎందుకు చేసుకుంటున్నారు? They are not able to meet their both ends. ప్రతి సంవత్సరం – 7 సంవత్సరాల నుంచి – రోజురోజుకు ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతోంది . 30 – 50 ఎకరాలు వున్నవారు కూడా అప్పుల్లో వున్నారు .

దయచేసి, గమనించాలని కోరుతున్నాను . 30– 40 ఎకరాలుంటె పెద్ద రైతులు అనుకోవడానికి వీలు లేదు . వారు అంతా కూడా ఎక్కువ అప్పుల్లో కూరుకుని వున్నారు . కాబట్టి, ఇటువంటి పరిస్థితుల్లో ఎప్పుడు కూడా ఇంత అన్యాయమైన పరిస్థితులు రాలేదు . వరుసగా నాలుగు, అయిదు సంవత్సరాల నుంచి కరువు వస్తున్నది . అయినా ఎట్టి పరిస్థితుల్లో రైతుల గురించి పట్టించుకోవడం లేదు . ఎప్పుడు పట్టించుకుంటారు? ఈ రాష్ట్ర ంలో వుండె ప్రత్యేకమైన పరిస్థితుల దృష్ట్యా ఫ్రీ పవర్ ఇవాలని కోరుతున్నాను . 1999లో రెండు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఈ రాష్ట్రానికి ప్రత్యేకంగా మానిఫెస్టో ఇచగ్చాము . ఇప్పటికీ అదే వాగ్దానాన్ని మాట్లాడుతున్నాను . నమ్మకం విషయంలో నేను నన్ను నమ్ముకున్న వ్యక్తులను సపోర్టు చేస్తాను . వీలున్నంతవరకు ఆ కార్యక్రమం తప్పకుండా చేస్తాను . అందులో పెద్ద బాధా లేదు . ముఖ్యమంత్రిగారు, 1988వ సంవత్సరం జనవరి 9వ తారీఖువరకు ప్రతి విషయంలోనూ ముఖ్యమంతిగారిని బాగానే సపోర్టు చేశారు . ఆయన కాంగ్రెసు పార్టీ వదిలిపెట్టి పోయేవరకు సపోర్టు చేశారు . ఆయనకు వ్యతిరేకంగా నిన్ను సపోర్టు చేశాను . లేదా చెప్పు ....

నన్ను నమ్ముకున్న వారిని ఎప్పుడూ సపోర్టు చేస్తాను .

(అంతరాయం )

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రైతాంగం మరియు కాంగ్రెసు పార్టీ ఇవాళ చాలా ఆశతో చూస్తున్నది . మేము వారి తరఫున పోరాటం చేస్తున్నాము . ఇంత తీవ్రమైన కరువులో ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగం , ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ఇప్పుడు పూర్తిగా ఆశతో , ఆలోచనతో వుంది . వారి ఆలోచనను వమ్ము చేయము . పూర్తిగా నమ్మకం వారిపై మాకు వుంది . మా పై వారికి వుంది . తప్పనిసరిగా చేస్తాము . ఇందులో తేడా లేదు . ఇప్పటికైనా మీరు కొంత పెద్ద హృదయంతో ఆదుకోండి. ఇవాళిటికైనా కూడా నమ్ముకున్నవారిని మోసం ఎవరు చేశారనేది నేను చెప్పాల్సిన అవసరం లేదు . నమ్ముకున్న వారిని దూరం చేసే అలవాటు మాకు లేదు . వాటి గురించి నేను పోను . గాని, ఇవాళ రాష్ట్రంలో అన్ని పక్కన పెడదాము . మీ యొక్క ఘనత పక్కన పెట్టండి, రైతాంగం గురించి ఆలోచించాలి . రైతాంగాన్ని కాపాడవలసిన బధ్యత మీ మీద వుంది . పరిపాలనలో మీరు వున్నారు కాబట్టి మీ పై వుంది . మీరు కాపాడండి? కాపాడే పరిస్థితుల్లో మీరు వున్నారు . రాష్ట్రంలో పుర్తిగా ఉచితంగా రైతాంగానికి కరెంటు ఇవ్వాలి . వారికి వున్న కరెంటు బకాయిలను పూర్తిగా తీసివేయండి. కృష్ణారావుపై పెట్టిన తప్పుడు కేసులు మూసేయండి అని మరొక్కసారి మనవిచేస్తూ సెలవు తీసుకున్నాను .

శ్రీ కె . దయాకరరెడ్డిః– మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఆ జిల్లాకు సంబంధించిన ఎంఎల్ఏలు . ఇక్కడ నుండి వెళ్లిపోయారు . అన్ని విషయాలు తెలుసు . కాబట్టి నేను మాట్లాడుతున్నాను . ఈరోజు కరెంటు గురించి బాధ పడుతున్నాము . దీనిని కనుక .......

(ఈ సందర్భంలో కాంగ్రెసు శాసనసభ్యులు –సర్వశ్రీ ఇంద్రకరణ్‌రెడ్డి, దివాకరరావు, కిష్టారెడ్డి, తిప్పేస్వామి, వరదరాజులు రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరికొందరు పోడియం వద్దకు వెళ్లారు. )

మిస్టర్ డెప్యూటీ స్పీకరు ః– మీరు ఎంతసేపు మాట్లాడినా అధికారపక్షంవారు కామ్‌గా వున్నారు కదా? ....

(అంతరాయం )

శ్రీ కె . దయాకరరెడ్డిః– అధ్యక్షా ......వారికి వున్న ఘనత చెప్పాలంటె చాలా వుంది .......చాలా స్పష్టంగా పేపర్లో వ్రాశారు .

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకరు ః– అభ్యంతరం ఏమి వుంది . విత్‌డ్రా చేసుకోవడానికి ......
మ. 2.50

అక్కడ గల ఎ.ఇని, లైన్‌మెన్‌ను బెదిరిస్తే, ట్రాన్స్‌ఫర్ చేసుకుని వెళ్లిపోయారు. కాబట్టి చట్టం ఉంది. చట్టప్రకారం ఆలోచించాలి. ఆ ఎం.ఎల్.ఎ పరిస్థితికి జాలిపడుతున్నాను. హైదరాబాదులో ఆయనకు గల మూడంతస్థుల భవనం పర్మిషన్ లేకుండా కట్టారు. దానికి కేసులు బుక్ చేసే పరిస్థితిలో ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించి, ఆ ఫైల్‌ను తొక్కి పెట్టిన ఘనత వారికుంది. అటువంటి వారిని రాజశేఖర రెడ్డిగారు వెనకేసుకుని వస్తున్నారు. విజిలెన్స్ రిపోర్ట్ పెడితే తెలుస్తుంది. అటువంటి వ్య క్తిన వెనకేసుకుని వస్తున్నారు. రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తి మహబూబ్‌నగర్ జిల్లా వ్యక్తి. ఇంత మంది అధికారులను క్షోభ పెడుతున్నారు. అటువంటి వ్యక్తిని వెనకేసుకుని మాట్లాడడం మంచిది కాదు. ఆ అధికారం వారికెవరిచ్చారు? ఒక శాసన సభ్యుడిగా డి.డి.ఆర్.సిలు నిర్వహించాము. వారూ

ఒప్పుకున్నారు. అంతా సహకరించాము. అనవసరంగా రాజకీయం చెయ్యడం క్షమించరాని విషయం. ఇక్కడితో ముగించండి. అటువంటి వారిని సపోర్ట్ చెయ్యడం మంచిది కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నోటీస్ లేకుండా ఏ రకంగా రెయిజ్ చేస్తారు ఈ విషయం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కూర్చోండి.

( పోడియం వద్ద గల కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాలకు వెళ్లారు.)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: దయాకర రెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎం.ఎల్.ఏ లేరు అన్నారు. అతనికి తెలుసు. 20 వేల మంది పాద యాత్రతో హైదరాబాదుకు వచ్చారు.

( అధికార పక్షం నుండి అంతరాయం)

అక్కడ వారిని ఎడ్రస్ చెయ్యడానికి వెళ్లారు. అన్ని వేల మంది మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు వస్తే, కనీసం మంత్రిగారు చూడడానికి వెళ్లలేదు. ముఖ్యమంత్రిగారికి, స్పీకర్‌గారికి రిప్రజంటేషన్ ఇచ్చారు. అది తెలియకుండా మాట్లాడడం మంచిది కాదు. మరొకటి. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏకు ఈ ఇబ్బంది వచ్చింది. ఈ విషయంలో అధికార పార్టీ సభ్యులు ఎన్‌జాయ్ చేస్తున్నారు కానీ ఇది ప్రజాస్వామ్యానికి మంచిదా? కృష్ణారావుగారు స్వంత విషయాలలో జైలులో ఉన్నారా? రైతాంగానికి సంబంధించిన విషయాలలో జైలులో ఉన్నారు. హోం మంత్రిగారు న్నారు. ముఖ్యమంత్రిగారున్నారు. వ్యక్తిగతమైన తగాదాలతో ఉన్నారని చెప్పమనండి. మాకు అభ్యంతరం లేదు. స్టార్టర్స్ ఉన్నాయని ఒప్పుకున్నారు. వాటిని తీసుకుపోయే అధికారం ఎ.ఇకి ఎవరిచ్చారు?

(ఇంటరప్షన్స్)

ఇల్లీగల్ అని పోరాటం చేశారు. ఇటువంటి విషయం ఉంటే, ఒక శాసన సభ్యుడిని అవమానపరిచే విధంగా ఇక్కడ మాట్లాడడం సరైనది కాదు. సభా గౌరవాన్నే తగ్గించినట్లు అవుతుంది. మీరు మా రెస్క్యూకి రావాలి. గవర్నమెంట్‌కు మీరు డైరెక్ట్ చెయ్యండి. గవర్నమెంట్ ప్రెస్టీజ్‌కు పోవద్దు. భేషజాలకు పోవద్దు. ఎటువంటి ఇండికేషన్స్ పోతాయి ఇక్కడ నుండి? ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్న ఒక శాసన సభ్యుడినే ముద్దాయి అంటే ఎట్లా? అధికార యంత్రాంగం ఎవరు తప్పు చేసినా, ఏ శాసన సభ్యుడూ నోరు తెరవకుండా సిగ్నల్స్ పంపుతున్నారు. ఇది చాలా తప్పు. డెమాక్రసీకే గొడ్డలిపెట్టు. గవర్నమెంట్ బ్రాడ్ మైండ్‌తో ముందుకు రావాలి. ఎటువంటి కండిషన్స్ లేకుండా అతనిని వదిలేయాలి. పశ్చాత్తాపం వ్యక్తం చేసే అవసరం ఉంది. మీరయినా రూలింగ్ ఇవ్వాలి. డైరెక్షన్ ఇవ్వాలి. ఆ శాసన సభ్యుడు ఇక్కడకు వచ్చే వరకూ సభ నడపరాదు. అది గౌరవం కాదు. ఎందుకు నడవాలి? మనం ఇక్కడ ప్రజల కోసం ఉన్నాము. ఆ ప్రజల కోసం అతను జైలులో ఉంటే సభ నడపడం గౌరవమా? ఇది కరెక్టా? కాదు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడయినా ఆలోచించాలి. దయచేసి వెంటనే అతనిని వదలాలి. ఈ రోజే వదలుతామని చెప్పమనండి. రేపు ఉదయంకల్లా శాసన సభలో ఉండాలి. చెప్పమనండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: గౌరవ సభ్యులు చెబుతున్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

20 వేల మంది వచ్చారు. మంత్రిగారికి పట్టలేదంటున్నారు.  అది వాస్తవం కాదు. మా జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి మేము మాట్లాడుతున్నాము. ఖచ్చితంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాము. ప్రజలను ఆదుకుంటాము.  కృష్ణారావుగారి గురించి చెబుతున్నారు. పాద యాత్ర ప్రారంభించారు. నిజంగానే ప్రాజెక్టుల మీద ఇంట్రెస్ట్ ఉంటే , స్వయం పూచీకత్తు మీద సంతకం పెట్టి బయటకు వచ్చి పాద యాత్రలో పాల్గొన కుండా, జైలులో వెళ్లి కూర్చున్నారు. దీనిని బట్టే వారికి పెండింగ్ ప్రాజెక్టుల మీద ఎంత ఆసక్తి ఉందో తెలుస్తోంది. కృష్ణారావుగారు కాంగ్రెస్‌కు కొత్తగా వచ్చారు. వీరి నాటకాలు వారికి అర్థం కాక, జైలులో కూర్చున్నారు. పరేషాన్ అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నాను. ఆయనను వారు రక్షించాలి.

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్)ః అధ్యక్షా, నేను ఒక ఇష్యూని సభ దృష్టికి తెస్తున్నాను. ఎక్కువ సమయం తీసుకోను. ఒక్క నిమిషంలో ముగిస్తాను. ఇష్యూ యొక్క డెప్త్‌కు పోయి డిస్కస్ చేశాము. మెరిట్స్, డీమెరిట్స్‌కు పోదలుచుకోలేదు. శాంక్టిటీ ఆఫ్ ది లెజిస్లేచర్.

( అధికార పక్షం నుండి అంతరాయం)

డోంట్ టాక్. దయచేసి వినండి. ముఖ్యమంత్రిగారు ఉన్నారు కనుక చెబుతున్నాను. లెజిస్లేటర్ ప్రజల యొక్క దృష్ట్యా, వారి ఇబ్బందుల దృష్ట్యా, వెళ్లారు. కార్యనిర్వహణలో మనకు కొన్ని అధికారాలు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారే పదే పదే చెబుతారు. పని చెయ్యని అధికారులను నిలదీయమని అంటారు.  అది అందరికీ వర్తిస్తుంది. దయచేసి వినండి. నేను కేవలం కృష్ణారావుగారి గురించే మాట్లాడడం లేదు. అందరికీ పనికొస్తుంది. అందరి సభ్యుల తరఫున చెబుతున్నాను.  దయాకర రెడ్డిగారు చెప్పారు. ఎవరి వెనుక ఏం చరిత్రలున్నాయో అందరికీ తెలుసు. అవన్నీ తీస్తే ఎక్కడకు పోతారో తెలియదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః పాయింట్ చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్ః చెబుతాను. ప్రజాస్వామ్యపరంగా అందరి ఇంట్రెస్ట్ కొద్దీ, హౌస్ గౌరవాన్ని కాపాడలేకపోతే, రాంగ్ సిగ్నల్స్ పంపినట్లు అవుతుంది. అధికారులు అవసరమైన దానికంటే ఎక్కువ చేస్తున్నారు. ఏ పార్టీ అయినా కావచ్చు. కృష్ణారావుగారు కావచ్చు. రేపు టి.డి.పి, బి.జె.పి మరొకరు కావచ్చు. ఎవరయినా సరే. ముఖ్యమంత్రిగారికి ప్రత్యే కంగా చెబుతున్నాను. ఇటువంటి సమస్యలలో మీ పార్టీ, మా పార్టీ అని పంతానికి పోవద్దు. ఒకరినొకరు అనుకోవడం కాదు. దయాకర రెడ్డిగారన్నారు. ఎవరి వెనుక ఏం చరిత్రలున్నాయో? డెమాక్రసీలో హౌస్ గౌరవాన్ని కాపాడడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీ సభ్యుడని కాదు. ఆయన ప్రజల కోసం అరెస్ట్ అయ్యారు. ఆయన తప్పు లేదు. స్వార్థంతో పోలేదు. మనకు తెలుసు. మన వారు చాలా విషయాలలో వెళ్లారు. దీనిని ఇష్యూ చెయ్యరాదు. ఏ పార్టీకి సంబంధించిన వారయినా కావచ్చు. తెలుగు దేశం పార్టీ వారు కావచ్చు. ఎవరయినా కావచ్చు.

మ.3.00

అందులో ఏమాత్రం పోయేది లేదు.  కనుక శాసన సభ్యుల గౌరవాన్ని పోనివ్వకుండా కాపాడవలసిందిగా నేను ముఖ్యమంత్రి గారికి అపీల్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, భారత దేశంలో మీరు ఒకసారి చూస్తే ఎలక్ట్రిసిటీ అన్నది చాలా క్రూషియల్ సెక్టార్‌గా తయారయింది.  ఓవరాల్ డెవలప్‌మెంట్  కోసం - వ్యవసాయం కాని, ఇండస్ట్రీస్ కాని, బిజినెస్ కాని, డొమెస్టిక్ కాని ఒకప్పుడు ఈ వ్యవస్థ మనం చూస్తే కరెంటు లగ్జరీగా కొంతమందికే పరిమితం అయింది.  ఈ రోజు ఎసెన్షియల్‌గా ప్రతి ఒక్కరికీ

అవసరం అయ్యే పరిస్థితి వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు భారత దేశం మొత్తం చూస్తే అన్నిటికంటే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ యుటిలిటీలో చాలా సమస్యలు ఉన్నాయి. ఇటీవలి కాలంలో మీరు చూస్తే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇంతకు ముందే మాట్లాడుతూ మిత్రులు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చూస్తే ఎలక్షన్‌లో కర్నాటకలో గెలుస్తాము అని హోప్ ఉండి వారు ఉచితంగా కరెంటు ఇస్తాము అని అనలేదు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఓడిపోతాము అని వాగ్ధానాలు చేశారు. ఇంతకు ముందు కోటా శ్రీనివాసరావు గారు ఒక పొడుపు కథ చాలా స్పష్టంగా చెప్పారు. ఆ ధోరణిలో ఆ రోజు కాంగ్రెస్ పార్టీ ఉచిత వాగ్ధానాలు భారత దేశంలో బడ్జెట్ ఎంత ఉన్నదో అన్ని వాగ్ధానాలు చేశారు. అయినా కూడా ఎవరూ నమ్మి వోటు వేయలేదు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో వారిని కూర్చో పెట్టారు. పంజాబు రాష్ట్రంలో అధికారం వస్తే చాలని వాగ్ధానాలు చేసి అధికారం వచ్చిన తరువాత ఏమైనా చేయవచ్చు అని వారు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి మేము ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు. ఎలక్షన్స్ అయిపోయిన తరువాత ఆ ముఖ్యమంత్రే చెప్పారు. నాకు ఇవన్నీ వాస్తవాలు తెలియవు. గవర్నమెంట్‌లో అప్పులు ఉన్నాయి. కరెంటు ఉచితంగా ఇవ్వలేము అన్నారు. రేట్లు రివైజ్ చేస్తే కాని కరెంటు ఇవ్వలేము అని ఉచితంగా కరెంటు ఇచ్చేది పోయి రేట్లు రివైజ్ చేసి కరెంటు ఛార్జీలు వసూలు చేసే పరిస్థితికి వచ్చారు.

పోయిన సంవత్సరం ఎన్నికలు వచ్చినప్పుడు నన్ను కొంతమంది అడిగారు. మీరు ఒక మాట చెప్పేయండి. ఎన్నికలు అయిన తరువాత కావాలంటే రివైజ్ చేసుకోండి, ఎవరూ బాధ పడరు అంటే నేను ఒక్కటే మాట చెప్పాను. తెలుగు దేశం పార్టీకి ఒక క్రెడిబిలిటీ ఉంది. ఏ మాట చెప్పినా ఆ మాటకు నిలబడతాము. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ హైదరాబాదులో ఒకటి చెబుతుంది.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

నీవు అక్కడే ఉంటావు. రేపు మళ్లీ నీ స్థానం ఎక్కడ ఉంటుందో నీవే చూసుకోబోతున్నావు. నీవు తొందర పడవద్దు అని చెబుతున్నాను. ప్రజలే చూస్తారు.

అధ్యక్షా, ఈ 7 సంవత్సరాలలో ఎన్నో వత్తిడులు వచ్చాయి. ఎంతో మంది తెచ్చారు. నేను ఒక్కటే ఆలోచించాను. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఏకైక ధ్యేయం. దానికి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నాము. ఈరోజు గవర్నమెంటు చూస్తే పవర్ విషయంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా యాడ్ చేయని విధంగా 3930 మెగావాట్లు 7 సంవత్సరాలలో యాడ్ చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కింది. 50 సంవత్సరాలుగా 6119 మెగా వాట్లు కరెంటు ఉంది. ఈ 7 సంవత్సరాలలో 3930 మెగావాట్లు యాడ్ చేశాము. రాబోయే 2004-2007 సంవత్సరాల నాటికి మొత్తం ఇంకా 4 వేల మెగావాట్లు యాడ్ చేయాలని నిర్ణయం పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం ఒక దూరదృష్టితో ఆలోచించి ఇవన్నీ చేస్తున్నాము. మొత్తం రు.17,185 కోట్ల సబ్సిడీ ఇచ్చాము. 1995-96 లో రు.1259 కోట్లు ఇచ్చాము. 1996-97 లో రు.850 కోట్లు ఇచ్చాము. 1997-98 లో రు.1255 కోట్లు ఇచ్చాము. 1998-99 లో రు.2074 కోట్లు ఇచ్చాము. 1999-2000 లో రు.3535 కోట్లు, 2000-2001 లో రు. 2927 కోట్లు 2001-2002 లో రు.2953 కోట్లు, 2002-2003 నాటికి రు.2329 కోట్లు మొత్తం ఈ 7 సంవత్సరాలలో రు.17,185 కోట్లు సబ్సిడీ ఇచ్చాము. వ్యవసాయదారులకు అదే మాదిరిగా వీకర్ సెక్షన్స్‌కు ఇచ్చాము. ఈ రోజు రాష్ట్రంలో ఎవరైతే వ్యవసాయం చేసుకుంటున్నారో వారందరికీ ఎవ్వరూ ఇవ్వని విధంగా సబ్సిడీ ఇచ్చి ముందుకు పోయాము. దీనికి ఇన్వెస్ట్‌మెంట్ కూడా కావాలి. పోరాడి కె.వి లైన్స్ కావాలి అన్నాము. డిస్ట్రిబ్యూటరీ లైన్స్, సబ్‌స్టేషన్స్ పెంచాము. ఇవన్నీ పెంచకపోతే ఎక్కడా కూడా కరెంటు వచ్చే పరిస్థితి లేదు. దీని కోసం రు.9200 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్ పెట్టాము. దీని కోసం రిఫారమ్స్ తెచ్చాము. ఈ రోజు మనం రిఫారమ్స్ తీసుకువచ్చిన తరువాత అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రిఫారమ్స్ తీసుకు వస్తున్నారు. ఈ రోజు గవర్నమెంటాఫ్ ఇండియా కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పెర్‌ఫార్మెన్స్ ఇన్సెంటివ్ క్రింద ఎవరు ముందుకు వస్తారో వారికి సహాయం చేసే స్థితికి వచ్చారు. అన్ని గవర్నమెంట్స్‌కు డైరెక్షన్స్ పోయే పరిస్థితికి వస్తున్నది. ఆ విధంగా

మనం పోయినప్పుడు ఈ రోజు పదే పదే ఏదో సాధించాలని ఉచిత కరెంటు గురించి మాట్లాడుతున్నారు.  కర్నాటకలో రైతుల పరిస్థితి వేరు,  మహారాష్ట్రలో రైతుల పరిస్థితి వేరు, ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం రైతుల పరిస్థితి వేరు అని రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతున్నారు.  కంటికి ఏ అద్దాలు పెట్టుకుంటే ఆ కలరే కనపడుతుంది.  మీ గవర్నమెంటు ఉంది కనుక మీరు మాట్లాడుతున్నారు.  ఇక్కడ కంటే అక్కడి పరిస్థితులు బాగాలేదు.  ఇక్కడి కంటే అధ్వాన్నమైన పరిస్థితులు మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో ఉన్నాయి.  ఇక్కడ కుడా పరిస్థితులు లేవని కాదు.  ఇక్కడా బాధలు ఉన్నాయి.  అయినా కూడా ఈ రోజు నేను ఒక్కటే ఆలోచిస్తున్నాను.  నేను కూడా మీ మాదిరిగా నిర్ణయాలు తీసుకోవచ్చు.  ఆ మాదిరిగా నిర్ణయాలు తీసుకుంటే రేపటి రోజు కరెంటు రాని పరిస్థితి వస్తుంది.  కరెంటు రాకపోతే మళ్లీ ప్రజలు బాధ పడే పరిస్థితి వస్తుంది.  వ్యవసాయం ఆగిపోయే పరిస్థితి వస్తుంది.  వారి ఉద్దేశ్యంలో కరెంటు రాకూడదు. కారు చీకటి కావాలి.  ఆ విధంగా మళ్లీ ధర్నాలు చేయాలి.  రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పి మాట్లాడేందుకు ఆలోచన చేస్తున్నారు.  ఎన్నో సార్లు చెప్పాను.  మీరు ఉచిత సలహాలు ఇస్తున్నారు. మంచి సలహాలు ఇస్తే తప్పకుండా మీరు ఇచ్చే సలహాలు పాటిస్తాను.  అమలు కాని  సలహాలు ఇస్తున్నారు.  మీరు సలహాలు ఇవ్వగలిగితే కర్నాటక గవర్నమెంట్, కేరళ గవర్నమెంట్, మహారాష్ట్ర గవర్నమెంట్ లో మీరు సలహాలు ఇచ్చి అక్కడ బ్రహ్మాండంగా చేయగలిగితే నాకు ఏ మాత్రం భేషజం లేదు. అవన్నీ చూసి నేను నేర్చుకుంటాను.  అనవసరమైన మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజలు మనకంటే తెలివి గలవారు.  మనం చెప్పే వాటిలో ఏమి అర్థాలు ఉన్నాయో వారే నిర్ణయించుకుంటారు. వారు బలహీనతలో ఉన్నారని, బాధలలో ఉన్నారని వారిని కావాలని మాత్రం చెప్పి మీరు రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే రాజకీయ లబ్ధి కాదు కదా పరాజయం రాబోయే రోజులలో మీరు చూస్తారని తెలియజేసుకుంటున్నాను.  ఒక పార్టీ కాని, వ్యక్తులు కాని ఒక పద్ధతి ఉండాలి.  ఆ పద్ధతి ప్రకారం ముందుకు పోవాలి కాని ఎక్కడ పడితే అక్కడ మాట్లాడడం కరక్ట్ కాదు.  డి. శ్రీనివాస్ గారు చెప్పారు.  ప్రజాస్వామ్యం అన్నారు.  ఎమ్.ఎల్.ఏల హుందాతనం మనం కాపాడవలసిన అవసరం ఉంది.  సిగ్నల్స్ అని మీరు మాట్లాడుతున్నారు.  వాస్తవమే.  కాని ఈరోజు ఎమ్ఎల్ఏలుగా ఉన్నాం కాబట్టి ఏమి చేసినా ఫర్వాలేదు అని సిగ్నల్స్ ఇస్తే అది డెమక్రసీకి మంచిది కాదు.  ఎమ్ఎల్ఏలకు మంచిది కాదు.  మన అందరిపైన ప్రజలలో దురభిప్రాయం వచ్చే అవకాశం ఉంది. అది కూడా మంచిది కాదు.  మనం మంచి చెడులను బేరీజు వేసుకోవాలి.  చెడును ఖండించాలి.  మంచిని ప్రోత్సహించాలి.  ఎవరు తప్పు చేసినా, అధికారులు తప్పు చేసినా, ఎమ్ఎల్ఏలు తప్పు చేసినా గట్టిగా ఖండించే పరిస్థితి ఉంటే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు.  ప్రజాస్వామ్య మనుగడ సాగుతుంది.  మనం ఎమ్ఎల్ఏలుగా ఉన్నామని కాబట్టి ఏమి చేసినా ఫర్వాలేదు మనం మాత్రం ఇక్కడ సపోర్టు చేసుకుంటాము కాబట్టి అధికారులు ఏమైనా ఫర్వాలేదు అన్నది మంచిది కాదు. ఈ కేసులో తెలుగుదేశం ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీకి సంబంధం లేదు.  మీరు ఏదైతే చేశారో దానిపైన అక్కడ మాట్లాడి కేసు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్స్ పెట్టారు.  ప్లానింగ్ బోర్డులో కూర్చుని నాలుగు గంటల సేపు చర్చించారు.  ఇద్దరినీ మాట్లాడి ఏ విధంగా పరిష్కారం చేయాలో ఆలోచించారు.  ఆయన ఒప్పుకున్నాడు.  మీ పార్టీ భేషజానికి పోయింది.  ఏ కారణాలో నాకు తెలియదు కాని, ఇక్కడ నుంచి ఫోను పోయిందో, లేకపోతే రాజకీయం చేయాలనుకునో కాని అక్కడ నుంచి ఏ అధికారాలో నాకు తెలియదు కాని మళ్లీ తిరుక్కుని నేను ఎట్టి పరిస్థితిలో రాజీ కాను, నేను జైలుకు పోతాను అన్నారు.  అక్కడ కూడా మేజిస్ట్రేట్ చాలా స్పష్టంగా చెప్పారు.  మీరు సంతకం పెట్టి వెళ్లండి.  వ్యక్తిగత పూచీ ఇవ్వండి మీరు వెళ్లండి ఏమీ కాదు అంటే కాదు నేను ఇక్కడే ఉంటాను, ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలి, క్షమాపణ చెప్పాలి, ముఖ్యమంత్రి డౌన్, డౌన్ అంటే ఇది ఎక్కడికి పోతోంది అని అడుగుతున్నాను.

మ.3.10

మాకు ఏమిటి సంబంధం అని అడుగుతున్నాను.  ఏ పని అయినా మీరు చేయవచ్చు.  అపోజిషన్ పార్టీలో వున్నారు కాబట్టి ఏమి చేసినా చెల్లుతుందని అనుకోవడం మంచిది కాదు శ్రీనివాస్ గారు.  మన హుందాతనాన్ని మనం కాపాడుకోవాలి.  మన హుందాతనాన్ని మనం కాపాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాము.  ప్రతిపక్షంలో వుంటూ అధికార పార్టీపై బురద చల్లే కార్యక్రమం మీరు చేస్తున్నారు.  ప్రజలు యిదంతా వాచ్ చేస్తున్నారు.  మీలాంటి వ్యక్తిత్వం వున్న వ్యక్తులు మంచిచెడులను గురించి

ఆలోచించండి. ప్రజలు అభినందిస్తారు. లేనట్లయితే ప్రజలు అపార్థం చేసుకునే అవకాశం వుంది. రాజకీయ నాయకులు క్రెడిబిలిటీని పోగొట్టుకుంటున్నారు. ప్రజల్లో మన మీద అభిమానం , నమ్మకం పోతున్నది. ఆ నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: 304 క్లోజ్ చేస్తున్నాను. రేపు ఉదయం 8. 30 గంటలకు సమావేశమగుటకు గాను సభను వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి మరునాడు అనగా 19.02. 03, బుధవారం ఉదయం గం. 8.30 ని.లకు సమావేశమౌటకు గాను మధ్యాహ్నం గం. 3.11 ని.లకు వాయిదాపడింది.)